# నూతన సృష్టి యొక్క స్వరూపం

## (క్రీస్తులో నీవు ఏమి అయ్యి ఉన్నావో అది తెలుసుకో!)

# గిల్ల్ మినిస్ట్రీస్

## పరిశుద్ధాత్మ వరాల ద్వారా అసాధారణంగా జీవించడం

డాక్టర్.ఎ.ఎల్. మరియు జాయిస్ గిల్

# గిల్ల్ మినిస్ట్రీస్

## పరిశుద్ధాత్మ వరాల ద్వారా అసాధారణంగా జీవించడం

ఈ యొక్క పుస్తకానికి కాపీ ఫ్రిత్ గిల్ల్స్ వారు ఈ పుస్తకాన్ని ఉచితముగా డౌన్లోడ్ చేసుకోవడానికి అనుమతి యిస్తున్నారు

***www.gillministries.com***

# రచయిత గూర్చి

డాక్టర్. ఎల్. మరియు జాయిస్ గిల్, వీరు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రచయితలు బైబిల్ బోధకులు మరియు ప్రసంగికులు డాక్టర్ ఎల్.అపోస్తొలిక్ ప్రయాణాలు వీరిని 90కి పైగా దేశాలకు వెళ్లి, అనేక వేలమందికి వాక్యపరిచర్య చేసి, అంతకన్న ఎక్కువగా టి.వి. మరియు డిజిటల్ మీడియా ద్వారా పరిచర్య చేశారు. వీరి పుస్తకాలు మరియు బోధనపరికరాలు సుమారు 20,00,000 కన్నా ఎక్కువగా అమ్ముడు అయినాయి. వీరి రచనలు అనేక భాషలలొ తర్జుమా అయి వివిధమైన తర్ఫీదు కేంద్రాలలో మరియు సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉపయోగపడుతున్నాయి. జీవితాలను మార్చు సత్యముతో కూడిన శక్తివంతమైన దేవుని వాక్యమే వారి అద్భుతమైన పరిచర్య.

ప్రసంగాల వల్ల,బోధనల వల్ల, రచనలు, ఆడియో మరియు వీడియో పరిచర్య ద్వారా అనేకమంది జీవితలను ప్రభావితము చేస్తున్నాయి. స్తుతి ఆరాధన సదస్సులో వెల్లడైయే అద్భుతమైన దేవుని సన్నిధిని అనుభవించి విశ్వాసులు దేవునికి నిజమైన మరియు బహు దగ్గరగా ఉంటూ ఏ విధంగా ఆరాధన చేయాలో తెలుసుకుంటున్నారు. అనేక మంది వీరి యొక్క విశ్వాసమునకు ఉన్న అధికారము అనే బోధ ద్వారా ధైర్యము తెచ్చుకొని విజయముతో కూడిన నూతన జీవితాన్ని తెలుసుకున్నారు. మీరు అనేక మంది విశ్వాసులకు తర్ఫీదునిచ్చి దేవుడు వారికి అనుగ్రహించిన అసాధారణమైన పరిచర్యలోకి అడుగుపెట్టి దేవుని స్వస్థత శక్తి తమ చేతుల ద్వారా ప్రవహించేటట్లుగా తర్ఫీదునిచ్చారు. అనేకమంది వారి అనుదిన జీవితంలో మరియు పరిచర్యలో పరిశుద్ధాత్మ 9 వరాలను ఉపయోగించుట ద్వారా అసాధారణముగా జీవించడం నేర్చుకున్నారు. డాక్టర్ ఎల్.గిల్ మరియు జాయిస్ గిల్ కూడా వేదాంత విద్యలో మాస్టర్ డిగ్రీ కలిగి ఉన్నారు. ఎల్.గిల్ వేదాంత విద్యలోని తత్వశాస్త్రములో డాక్టరేట్ పొందుకున్నారు. వీరి యొక్క పరిచర్య వాఖ్యమనే బలమైన పునాది పై కట్టబడి క్రీస్తు కేంద్రముగా బలమైన విశ్వాసముతో పరిశుద్ధాత్మ శక్తితో బోధించబడుతుంది. తండ్రి యొక్క ప్రేమ గల హృదయాన్ని ప్రదర్శించడమే వీరి యొక్క పరిచర్య. వీరి యొక్క బోధన మరియు ప్రసంగములో శక్తివంతమైన అభిషేకము, అద్భుతాసూచన మహత్కార్యాలు, స్వస్థత మరియు అద్భుతాలతో దేవుని యొక్క శక్తితరంగాలను అనుభవిస్తున్నారు. ఈ కూడికకు హాజరవుతున్నవారు దేవుని యొక్క గొప్ప శక్తిని మరియు మహిమ వెల్లడవ్వడము చూస్తున్నారు.

**డాక్టర్ ఎల్.మరియు జాయిస్ గిల్ యేసుక్రీస్తు పనిని చేయు విశ్వాసులను బలపరచడానికి అవసరమైన శక్తివంతమైన సాధనాలను చేయుటకు, సిద్ధపరచటుకు తమ జీవితాన్ని సమర్పించుకున్నారు. వివిధమైన క్రైస్తవ పరిపక్వత స్థానాలలో ఉన్న విశ్వాసులందరూ విజయవంతముగా అసాధారణమైన జీవితము జీవించాలన్నదే వీరి ఆశ.**

# విషయసూచిక


| క్రమ సంఖ్య | పాఠము పేరు | పేజీలు |
|---|---|---|
| 1. | అయిన స్వరూప మందు సృష్టించాడ్డావు | 7-25 |
| 2. | మన స్వరూపం తండ్రి అయిన దేవుని స్వరూపం | 26-48 |
| 3. | మన యొక్క స్వరూపం కుమారుడైన దేవుని స్వరూపం | 49-72 |
| 4. | మన యొక్క స్వరూపం పరిశుద్ధాత్మ దేవుని స్వరూపం | 73-90 |
| 5. | మన నూతన సృష్టి యొక్క స్వరూపం | 91-117 |
| 6. | మన పాత స్వరూపాన్ని బదిలీ చేసుకొనుట | 118-144 |
| 7. | క్రీస్తులో మనం నూతన స్వరూపం | 145-161 |
| 8. | నూతన స్వరూపం యొక్క ఆశీర్వదాలు | 162-181 |
| 9. | దైవిక స్వరూపంలో పాల భాగస్థులం | 182-209 |
| 10. | దేవుని వాక్యం మరియు నూతన స్వరూపం | 210-231 |

# విద్యార్థులకి మరియు ఉపాధ్యాయులకి ఒక మాట

స్వస్థత గూర్చిన ఈ శక్తివంతమైన బోధ ఒక స్థిరమైన వాక్యపు పునాదిని వేస్తుంది. తద్వారా విద్యార్థి తన యొక్క విశ్వాసాన్ని విడుదల చేయడం ద్వారా వారు తమ స్వంత స్వస్థతను పొందుకుని, ఆరోగ్యంగా నడుస్తూ మరియు ఇతరులకి కూడా స్వస్థతా పరిచర్యను చేస్తారు. ఈ ప్రత్యక్షతలు వారి ఆత్మలో సజీవముగా బయలుపరచబడినప్పుడు అనేకులు స్వస్థత పొందుతారు.

మార్కు సువార్తను బట్టి, యేసయ్య భూమిని విడిచిపెట్టె ముందు ఇచ్చిన చివరి ఆజ్ఞలలో ఒకటి "వారు రోగుల పైన చేతులుంచగా, వారు స్వస్థత నొందుదురు". రోగులకు స్వస్థతా పరిచర్యను ఏ విధంగా చేకూర్చాలో అనే ఆచరణాత్మక అభ్యాసాన్ని చేకూరుస్తుంది.

మీరు ఈ శిక్షణా మాళికను చదువక మునుపు, ఈ అంశము పై ఉన్న ఆడియో, వీడియో క్యాసెట్లను మరల మరల వినండి. స్వస్థతను గూర్చిన వాక్య సత్యముతో మీరు ఎంతగా నింపబడితే అంత ఎక్కువగా సత్యము మీ మెదడులో నుండి మీ ఆత్మకు వెళ్ళి అది పనిచేస్తుంది. ఈ శిక్షణా మాళికలో ఉన్న హెచ్చరికలు, మీరు ఈ సత్యాలను ఇతరులకు నేర్పడానికి తోడ్పడుతుంది.

వ్యక్తిగత జీవితంలో జరిగిన సంఘటనలు బోధించడం చాలా మంచి ప్రభావాన్ని చూపుతాయి.

ప్రభావితమైన బోధకు వ్యక్తిగతమైన జీవితములో జరిగిన ఉదాహరణలను బోధించడం అనేది చాలా మంచి రచయిత తన వ్యక్తిగతమైన అనుభవాలను ఈ యొక్క గ్రంథములో ప్రస్తావించలేదు. ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత జీవితంలో గానీ, లేదా ఈ యొక్క అధ్యాయానికి తోడ్పడే ఉదాహరణలను తమ యొక్క ఆత్మీయ అనుభవాల నుంచి ఇవ్వాలి అని రచయిత యొక్క ఆకాంక్ష.

మనకు అన్ని విషయాలు బోధించేది పరిశుద్ధాత్ముడే. దేవుడే అని మనము ఎప్పుడూ జ్ఞాపకం ఉంచుకోవాలి. ఈ యొక్క పుస్తక అధ్యయనములో గానీ లేదా బోధనలో గానీ, పరిశుద్ధాత్మతో నింపబడి నిత్యము ఆయన యొక్క నడిపింపుకై సిద్ధముగా ఉండాలి.

ఈ యొక్క పట్టణము వ్యక్తిగత లేదా గుంపులుగా సమావేశమైన సంఘుకూడికాల యందు, సండే స్కూల్ నందు మరియు గృహ కూడికల యందు కూడా బోధించుటకు ఉపయోగకరముగా ఉంటుంది.

ఉత్తమైన పుస్తకాలు (వ్రాయబడి, గీతాలతో గుర్తించబడిన (underline చేయబడి), ధ్యానించి అప్పుడు జీర్ణం చేసుకోవాలి. వ్యక్తిగత జీవితానికి అన్వయించుకోవాలి) మీ యొక్క నోట్స్ మరియు స్పందన కొరకు ఈ యొక్క పుస్తకములో కొంచెము స్థలము అనేది మీకు విడిగా ఇవ్వబడినది.

# పాఠము -1

# అయి న స్వరూపమందు సృష్టించబడ్డావు

## పరిచయం:-

నూతనసృష్టి యొక్క స్వరూపాన్ని అధ్యాయనం చేయటం ద్వారా మనకు క్రీస్తులో మనము ఏమైఉన్నామో మరియు నూతన స్వరూపంగా ఉండటం అంటేఏమిటి అని శక్తి వంతమైన మర్మలను తెలుసుకుంటాము. ఈసత్యము మనలను నేరా రోపణ, నింద, నిస్సహాయత స్థితి. స్వస్థత స్వభావం మనలను విడిపిస్తుంది.ఇది మనలకు క్రీస్తుయేసుతో ఒకటిగా ఉండే టట్లుగా, అందులో ఉండే జీవితాన్ని రూపాంతరపరిచే సత్యాన్ని మరియు ఆనందంలో మనలకు ధైర్యంగా విడుదల చేస్తాది.

దేవుడు తన విమోచన కార్యము ద్వారా మనకు ఆదేశించిన గొప్ప సంగతులను మనం కనుగొంటాము. మన మట్టుకు మనము ఈ ప్రత్యక్షతలను పొందుకుంటాము.

- ❖ తిరిగి జన్మించిన వరము
- ❖ పునఃనిర్మించబడిన ఆత్మ
- ❖ ఒక నూతన సృష్టి

అపోస్థులైన పౌలు ఈ మాటలను వ్రాశాడు.

- ➢ **IIకోరంధీయులు5:17 కాగా ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;**

విశ్వాసులైన మనము మానవజాతిలో ఒకక్రొత్తసంతతి వారము. తిరిగి జన్మించిన మనలో దేవుని యొక్కజీవాన్ని కలిగియున్న వారము. క్రీస్తు యేసునందు మనము నూతన సృష్టి ఈపాఠ్య పుస్తకాన్ని చదువుతుండగా అనేకమార్లు విశ్వాసులను "**నూతన సృష్టిగా**" సంభోదిస్తాము.

ఈ పాఠ్యపుస్తకము మనకు యేసుక్రీస్తు ఎవరో ఆయన యందు మనము ఏమైఉన్నమో అదే ప్రత్యక్షతను ఇస్తుంది.

ఈ యొక్క శక్తివంతమైన ప్రత్యక్షతతో విశ్వాసులమైన మనము మన అనుదిన జీవితంలో మరియు పరిచర్యలో నూతనమైన స్వతంత్ర కోణంలో, అధికారంలో, ధైర్యముగా శక్తితో నిండుకొని విజయవంతముగా నడువవచ్చు.

మన మట్టుకు మనము వీటిని ధైర్యంగా ప్రకటిస్తాము.

- యేసుక్రీస్తులో నేను ఏమైఉన్నానో నాకు తెలుసు!
- దేవుడు ఏమి చెప్పుతున్నాడో నేను అదే!
- దేవుడు నేను ఏమి చెయ్యగలనో అని చెప్పడో నేను దానిని చేయగలను!
- దేవుడు నేను దేనిని కలిగి ఉండవచ్చు అని చెప్పడో నేను దానిని కలిగియూంటాను!

## మానవజాతి దేవుని స్వరూపమందు సృష్టించబడినది:-

మనము నూతన సృష్టిగా ఏమై ఉన్నమో అనే దానిని అర్థము చేసుకోవటానికి ముందుగా స్త్రీ, పురుషులు ఏ విధంగా సృష్టించ బడ్డారో తెలుసుకోవాలి. దేవుడు స్త్రీ పురుషులను తన స్వరూప

మందు కలుగజేసి వారికి భూమి పైన సర్వాధికారం ఇచ్చిన ఉద్దేశ్యాన్ని మనం అర్థం చేసుకోవాలి.

- **ఆదికాండము1:26-28 దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము;వారు సముద్రపు చేపలను ఆకాశపక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతిజంతువును ఏలుదురు గాకనియు పలికెను. దేవుడు తన స్వరూప మందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను.**

❖ **<u>స్వరూపం</u>:-**

మనం దేవుని స్వరూపం మందు సృజించబడం, ఒక నూతన స్వరూపంగా మనము యేసుక్రీస్తుని స్వరూపంలో ఉంచ బడ్డాము. స్వరూపం అంటే వ్యక్తి యొక్క వాస్తవ రూపము. వెబ్ స్టార్ అనే బ్రిడ్జ్ నిఘంటవు ప్రకారం స్వరూపం అనే పదానికి;

- ఒక వ్యక్తిని అనుకరించటం లేదా తెలియజేయటం
- అద్దంలోకనబడేప్రతిరూపాన్ని దృష్ట్యరూపంలో చూడటం
- ఒకవ్యక్తి అచ్చుగుద్దినట్లు మరొక వ్యక్తిలగా లేదా పోలికలో మరియు పనులలో మరొక వ్యక్తిలాగ ఉండటం
- ప్రకాశవంతమైన రూపం

దేవుడు ఆదామును తన పోలిక యందు సృష్టించెను, అతనిని దేవుని వలె భౌతిక శరీరంలో దేవుని వలె, దేవుని వంటి ప్రాణం మరియు దేవుని వంటి ఆత్మతో, ఆయన యొక్క జీవాత్మ ద్వారా అతనిని బ్రతికించెను.

దేవుడు మానవుని ఈ భూమి మీద ఆయన స్వరూపము మరియు మహిమా కలిగియుండటానికి పుట్టించాడు.

- **Iకోరంథీయులు11:7 పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునైయున్నాడు గనుక తలమీద ముసుకు వేసికొనకూడదు గాని స్త్రీ పురుషుని మహిమయై యున్నది.**

## ❖ <u>మూడు విషయాల కలయికా</u>:-

దేవుడు"మనమునరులనిమనస్వరూపమందు చేయుదుము" అని చెప్పెను. ఆయన "మన" అని ఎందుకు అన్నాడు అంటే, ఆయన ఒక్క దేవునిగా ఉన్నప్పటికీ మూడు వ్యత్యాసమైన వ్యక్తులలో తన్ను తాను కనపరుచుకున్నాడు.

- ❖ తండ్రి అయిన దేవుడు
- ❖ కుమారుడైన దేవుడు
- ❖ పరిశుద్ధాత్మ దేవుడు

స్త్రీ,పురుషులు కూడా దేవుని స్వరూపమందు సృష్టించ బడ్డారు. వారు మూడు విభిన్నమైన వాటి యొక్క కలయిక.

- **<u>మనము ఒక ఆత్మ</u>:-**

మన ఆత్మ, దేవుని సృహ, గ్రహింపులో ఒక భాగము.అది ఆత్మ మండలంతో సంబంధం కలిగియుండి, ఆభాగము దేవునితో సంబంధము మరియు సహవాసము కలిగి యుంటుంది.

- **<u>మనకోక ప్రాణం ఉంది</u>:-**

మనం కలిగియున్న ప్రాణము మానసికమండలంతో సంబంధం కలిగియున్నది. ఇందులో మన జ్ఞానము, భావోద్రేకాలు, మరియు చిత్తము ఉంటాది. ఈభాగముతోనే మనము కారణాలు మరియు ఆలోచన చేస్తాం.

- **<u>మనము ఒక శరీరంలో జీవిస్తాం</u>:-**

మన శరీరం భౌతికమైన భావము.ఆ ఇంటిలోనే మన ప్రాణము మరియు ఆత్మ నివసిస్తుంది.

దైవత్వంలో ముగ్గురు వ్యక్తులు వ్యత్యాసముగా మరియు వేరుగా ఉన్నప్పటికీ ఏ విధంగా ఒక్క దేవుడై ఉన్నాడో మనం ఆత్మ, ప్రాణము, శరీరము మూడు ఏకమై దేవుడు సృజించిన నిజమైన మనుష్యునిగా అవుతాము.

అపోస్తులైన పౌలు తన పత్రికలో ఈ మూడు విషయాల కలయికయే మానవుని సంబోధించాడు.

- **Iథెస్సలొనీకయులు5:23 సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక. మీ ఆత్మయు,జీవమును శరీరమును మనప్రభువైన యేసు**

**క్రీస్తురాకడయందు నిందారహితముగాను, సంపూర్ణము గాను ఉండునట్లు కాపాడబడును గాక.**

మనము నూతనంగా సృష్టించబడిన ఆత్మ యొక్క ప్రత్యక్షతను కలిగియుండాలి. ఆ ప్రత్యక్షత జ్ఞానము ద్వారా దేవుడు మన ప్రాణం మరియు శరీరాలని మరియొకసారి తను సృజించిన విధానంలో ఉంచుతారు. ఇలా చేయుట ద్వారా మనము “నింద రహితముగా” మరియు యేసుక్రీస్తు రాకడ వరకు “సంపూర్ణం గాను” ఉండగలము.

❖ **<u>దేవుని యొక్క జీవముతో</u>:-**

తన స్వహస్తలతో ఆదామును తన స్వరూపమందు మరియు పోలిక యందు సృజించి అతనిలో జీవాత్మ అనేది దేవుడు మనకు తెలుసు.

- **ఆదికాండము2:7 దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించివాని నాసికారంధ్రములలో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.**

దేవుని జీవము మనము సజీవంగా ఉండే స్థితి కంటే ఉన్నత మైనది. ఇది మన ప్రాణానికి మూలము.

❖ **<u>జోయే (Joe) జీవము</u>:-**

“జీవానికి” ఉపయోగించబడిన రెండు ముఖ్యమైన గ్రీకు పదాలు క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడినవి. “సంచి” (Pajucha) అంటే సామాన్యమైన లేదా మానవుని జీవము. జోయే అంటే దేవుని జీవము లేదా ఆయన స్వభావము ఈ జోయే జీవము, దేవుని

యొక్క ప్రాణము మరియు స్వభావము నూతనంగా జన్మించ బడిన ప్రతి విశ్వాసిలోనికి అపదించబడినది.

ఎంత సంతోషకరమైన మాట ఇది మనము దేవుని యొక్క జీవముతో మరియు స్వభావముతో బ్రతికియున్నాము. గానీ ఎప్పుడైతే ఆదాము హవ్వ పాపము చేశారో వారు దేవుని యొక్క జోయే జీవాన్ని కోల్పోయారు. మనం మరలా తిరిగి జన్మించినప్పుడు మన ఆత్మ దేవుని యొక్క జీవముతో తిరిగి పునర్జీతము పొందింది.

దేవుని యొక్క జీవానికి మాత్రమే సృజించే శక్తి ఉన్నది. మానవుని సృజించేటప్పుడు, దేవుని యొక్క ప్రాణము ఊద బడింది. కాబట్టి మట్టి కూడా సజీవమైనది.

- **యోహాను1:3-4 కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను.**

## ❖ <u>దేవుని యొక్క వెలుగు</u>:-

దేవుని యొక్క జీవము వెలుగు.ఆ వెలుగు ప్రకాశించు మహిమ ఆదాము అవ్వ పాపము చేయకముందు, వారికి వెలుగుగా ఉంది.

- **Iయోహాను1:5 మేమాయనవలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా దేవుడు వెలుగైయున్నాడు; ఆయన యందు చీకటి ఎంతమాత్రమును లేదు.**

ఆదాము అవ్వ పాపములో పతనం కాకముందు వారు దేవుని వెలుగుతో ప్రకాశించు మహిమతో కప్పబడ్డారు.

## దేవుని యొక్క సంపూర్ణమైన స్థితి:-

ఆదాము మరియు అవ్వ యొక్క జీవము దేవుని జీవంలో భాగమై ఉంది. కానీ వాళ్ళ శరీరాలు సంపూర్ణమైన ఆరోగ్యము, శక్తి బలాన్ని కలిగియున్నాయి.

దేవుని యొక్క జీవాత్మ వారి రక్తము ద్వారా ప్రతికణంలోనికి ప్రవేశించి వారికి పరిపూర్ణ ఆరోగ్యము. మరియు నిత్యజీవాన్ని అనుగ్రహించింది. ఆదాము హవ్వ నిత్యము జీవించుటకు సృజించబడ్డారు. వారిలో దేవుని జీవం ఉన్నంతకాలం వారు చని పోలేదు.

ఆదాము మరియు అవ్వ ప్రాణాలు (మనస్సు, భావోద్రేకం, మరియు చిత్తం) ఇవి అన్ని దేవుని స్వభావంలో ఉన్నాయి. వాళ్ళ ప్రాణాలు దేవుని జీవాన్ని కలిగి ఉన్నాయి. మరియు వారి మనస్సు చిత్తము మరియు భావోద్రేకలు దేవునితో ఏకం అయి ఉన్నాయి.

# వారి ఆత్మలు సంపూర్ణముగా దేవునితోఏకం అయ్యి ఉన్నాయి:-

- **అధికారం ఇవ్వబడినది:-**

ఆదాము హవ్వను దేవుడు సృజించిన తరువాత "**యేలుబడి చెయ్యమని చెప్పెను**".

- **ఆదికాండము1:26** దేవుడు మనస్వరూపమందు మన **పోలికె చొప్పున నరులనుచేయుదము;వారు సముద్రపు చేపలను ఆకాశపక్షులను పశువులను సమస్త భూమిని**

**భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాక నియు పలికెను.**

దేవుడు ఆదాము మరియు హవ్వకి ఈ భూమి మీద పరిపూర్ణ అధికారము మరియు యేలుబడి నిచ్చెను. భూమి మీద తప్ప ఈవిశ్వం అంతటి పై సర్వాధికారము కలిగియున్నాడు. ఇక్కడ, తను సృజించిన, తన స్వరూపంలో ఉన్న నూతన సృష్టికి అధికారాన్ని ఇచ్చాడు.

❖ **<u>సృజించుటకు కావలసిన శక్తి</u>:-**

దేవుడు ఈ విశ్వాన్ని ఏ రీతిగా సృజించారో అదే రీతిలో ఆదాము మరియు హవ్వను ఊహించటానికి విశ్వసించటానికి మరియు సృజించటానికి శక్తిని యిచ్చారు.

వారి చిత్తము దేవునితో ఏకీభవిస్తుంది. కాబట్టి, వారిలో ఉన్న దేవుని సృజనాత్మక జీవము చెడు ఉద్దేశ్యాలకి తప్పుగా ఉపయోగించబడే ప్రమాదం లేదు. దేవుడు ఈ భూమి మీద సృజించిన సృష్టిఅంతయు పరిపూర్ణంగా మరియు సంపూర్ణంగా ఉన్నది. మానవుడు పరిపూర్ణంగా చేయబడిన ఈ సృష్టిని కేవలము విస్తరించమని ఆజ్ఞాపించబడ్డాడు.

➢ **ఆదికాండము1:28 దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశపక్షులను భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను.**

- **దేవునితో సహవాసం కలిగియుండుట:-**

దేవుడు ఆదాము మరియు హవ్వను సృజించినప్పుడు వారు ఆయనతో సరైన సంబంధం కలిగియున్నారు. వారు దేవుని యొద్దకు ధైర్యంగా వెళ్ళి ముఖాముఖిగా మాట్లాడారు. వారిలో ఎటువంటి నేరారోపణ మరియు నిందించే, న్యూనత భావము లేదు. వారు దేవునితో సరియైన సంబంధం కలిగియున్నారు. దేవుడు జంతువులను ఆదాము ముందుకు తీసుకొని వ్రాయటం ద్వారా ఆయన ఆదాము మీదఉన్న నమ్మకత్వాన్ని చూపించాడు.

- **ఆదికాండము2:19 దేవుడైన యెహోవా ప్రతి భూ జంతువును ప్రతి ఆకాశపక్షిని నేలనుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి కలిగెను.**

- **స్వేచ్ఛగా ఉల్లంగించటం:-**

దేవుడు ఆదాము మరియు హవ్వకి స్వచిత్తాన్ని, స్వేచ్ఛను మరియు స్వేచ్ఛగా ఉల్లంగించే స్థితిని యిచ్చాడు. దేవుని చిత్తానికి వ్యతిరేకించలేని మర మనిషిగా దేవుడు వాళ్ళను పుట్టించలేదు, వారికి లోబడటం లేదా తిరగబడటానికి కావాల్సిన వ్యత్యాసను దేవుడు అనుగ్రహించాడు.

దేవుడు నియమించిన ఈ వ్యవస్థలో, ఈస్వచిత్తం అంత ఏదేను వనంలో ఒక ప్రత్యేకమైన వృక్షం పైన, మంచిచెడ్డలను తెలియ జేయు వృక్షంపైన, కేంద్రీకృతం అయినది వారు ఈ చెట్టు

ఫలములను తింటే నిశ్చయముగా చనిపోతుందని దేవుడు చెప్పాడు.

- **ఆదికాండము2:16-17** మరియు దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్షఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచిచెడ్డల తెలివి నిచ్చు వృక్షఫలములను తినకూడదు; నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.

❖ **<u>పాపము ప్రవేశించటం- మానవజాతి పతనం</u>:-**

ఆదాము హవ్వ దేవునికి ఏ విధంగా అవిధేయత చూపించి (అవిధేయత చూపించాలని ఎన్నుకొని లేదా ఆలోచించారు) అని లేఖనాలు సెలవిస్తుంది. అదే పాపము.

- **ఆదికాండము3:6** స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచి దియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమై నదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడు కూడ తినెను;

పాపం ద్వారా మానవజాతి చాలా నష్టాన్ని పొందుకున్నారు. సహవాసాన్ని కోల్పోయారు దేవుడు తన యొక్క పరిపూర్ణ నీతిలో మరియు న్యాయంతో ఆదాముతో ఇక మీదట సహవాసం చేయలేకపోయారు వారి పాపము దేవునికి మరియు మనిషికి అడ్డుగోడగా ఉంది. వారి యొక్క నింద

మరియు అపరాధ భావము వారిని దేవుని యొద్ద నుండి దాక్కొనేలా చేసింది.

- **ఆదికాండము3:8 చల్లపూటను ఆదామును అతని భార్యయుతోటలో సంచరించుచున్న దేవుడైన యెహోవా స్వరమును విని, దేవుడైన యెహోవా ఎదుటికి రాకుండ తోటచెట్ల మధ్యను దాగు కొనగా;**

వారు ఎంతో ప్రసాస్తమైన మరియు అమూల్యమైన దానిని కోల్పోయారు అదే దేవునితో సరైన సంబంధము.

## ❖ దేవుని యొక్క జీవాన్ని కోల్పోయారు:-

ఆదాము మరియు హవ్వ తినోదన్న చెట్టు ఫలాన్ని తిన్నప్పుడు వారు ఆత్మీయంగా చనిపోయారు. వారిలో ఉన్న దేవుని జీవాన్ని కోల్పోయారు.

- **రోమా5:12 ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్త మాయెను.**

ఆ ఆత్మలు ఆత్మీయంగా చనిపోయాయి. దేవుడు ఆదాము లోనికి ఊదిన జీవాత్మ, దేవుని ఆత్మ ఇక మీదట వారిలో లేదు.

## ❖ దేవుని మహిమను కోల్పోయారు:-

ఆదాము మరియు హవ్వను దేవుని మహిమ వారిని అకస్మాత్తుగా విడిచిపోయింది.

- **రోమా3:23 ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవు చున్నారు.**

అకస్మాత్తుగా వారు నగ్నంగా ఉన్నరని గ్రహించారు.

- **ఆదికాండము3:7 అప్పుడు వారిద్దరి కన్నులు తెరవ బడెను;వారు తాము దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసి కొనిరి.**

## ❖ <u>ఆత్మీయ గ్రహింపును కోల్పోయారు</u>:-

ఆదాము మరియు హవ్వ ఆత్మీయంగా చనిపోయినప్పుడు వారి ప్రాణాలు దేవుని జీవాన్ని కోల్పోయారు. వారు ఆలోచన ఇకమీదట దేవుని ఆలోచనవలె లేవు. వారిఆత్మలో ఆలోచించ వలసిన ఆలోచన విధానం ఇప్పుడు చనిపోయి వారు భౌతిక సంబంధమైన శరీర ఆలోచన మండలంలోనికి ఇంద్రియాల మూలముగా ఆలోచించి ప్రకృతి సంబంధమైన స్థితికి దిగజారి పోయారు.

వారు కలిగియున్న పంచేద్రియాలతో ప్రకృతి మండలంగా ఆలోచించి మొదలుపెట్టారు. వారు చూసేది, వినేది వాసన, రుచి, మరియు స్పర్శ అవి మాత్రమే వాస్తవము నిజము.

## ❖ <u>పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని కోల్పోయారు</u>:-

ఆదాము మరియు హవ్వ యొక్క నరాలలో దేవుని యొక్క జీవము ఇక ప్రవహించుట లేదు. ఇప్పుడు వారి శరీరాలు రోగానికి, వ్యాధులకి మరియు క్షీణించుటకులోనైయ్యాయి. వారు

పాపం చేసిన క్షణం నుంచి భౌతికంగా వయస్సు మీద పడటం మరియు మరణించుట ప్రారంభం అయ్యింది.

❖ **<u>అధికారాన్ని కోల్పోయారు</u>:-**

ఆదాము మరియు హవ్వ భూమి మీద దేవుడు యిచ్చిన అధికారాన్ని కోల్పోయారు. వారు సాతానుకి లోబడిపోయారు. వారు ఇప్పుడు సాతాను రాజ్యంలో జీవిస్తూ దొంగతనం నాశనం మరియు హత్య చేయు వానికి లోబడిపోయారు.

❖ **<u>పునర్జీవం లేని స్థితిలో వెళ్ళిపోయారు</u>:-**

పునఃర్జీవం లేని మనస్సు దేవుని వాక్యముతో తిరిగి నూతన జన్మ పొందుకోలేని మనస్సు చెడు తలంపులను మరియు వాటి ఊహలతో నింపబడి ఉంటుంది.

- **సామెతలు6:16-18 యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు ఏడును ఆయనకు హేయములు; అవేవనగా, అహంకారదృష్టియుకల్లలాడునాలుకయునిరపరాధులను చంపుచేతులును; దుర్యోచనలు చించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును** వారు ద్వేషించే విషయాలతో నింపబడి ఉన్నారు.

i. అహంకారదృష్టి
ii. కల్లావాడు నాలుక
iii. నిరపరాదులను చంపు చేతులు
iv. దురాలోచన చేయు హృదయం
v. కీడు చేయుటకు త్వరపడి పరిగెత్తు పాదములు
vi. లేనివాటిని పలుకు అబద్ద సాక్ష్యము

vii. అన్నదమ్ముల్లో జగడం పుట్టించు మనుష్యులు

అపోస్తులు, పౌలు కూడా అవినీతిమంతులైన దేవుని నమ్మని వారిని గురించి వివరించాడు.

- **రోమా1:18-21** దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనతమీదను, దర్నీతి మీదను దేవుని కోపము పరలోకమునుండి బయలు పరచబడుచున్నది. ఎందుకనగా దేవుని గూర్చి తెలియ శక్యమైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది; దేవుడు అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్య లక్షణములు, అనగాఆయననిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు. మరియు వారుదేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచ లేదు, కృతజ్ఞతా స్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాద ములయందు వ్యర్థులైరి.

## విమోచకుని గూర్చిన వాగ్ధానాలు:-

❖ <u>మొదటి వాగ్ధానం</u>:-

ఆదాము మరియు హవ్వ ఏదేను తనములో ఈ రీతిగా నిలువబడ్డారు.

- ❖ దేవుని యొక్క సహవాసాన్ని సంబంధాన్ని కోల్పోయి నిరాశతో నింపబడ్డారు.
- ❖ అధికారాన్ని కోల్పోయారు.

- ❖ పరిపూర్ణమైన జ్ఞానాన్ని మరియు ఆరోగ్యాన్ని కోల్పోయారు.

అయినప్పటికీ దేవుడు సాతానుతో మాట్లాడుతున్నప్పుడు అయిన స్త్రీ సంతానం నుండి వచ్చు విమోచకుడు యొక్క పని ద్వారా జరిగే మానవజాతి సమకూర్పుని వాగ్దానం చేశారు.

- ➢ **ఆదికాండము3:15మరియు నీకును స్త్రీకిని నీ సంతాన మునకును ఆమె సంతానమునకును వైరము కలుగ జేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను.**

## ❖ <u>అబ్రహాము యొక్క సంతానం</u>:-

దేవుడు నీ సంతానం ద్వారా సమస్త జనులను ఆశీర్వదిస్తానని వాగ్దానం చేసినప్పుడు అయిన విమోచకుని గూర్చి చేసిన వాగ్దానాన్ని మరలా నూతన పరిచారు.

- ➢ **ఆదికాండము18:18 అబ్రాహాము నిశ్చయముగా బలము గల గొప్ప జనమగును.అతనిమూలముగా భూమిలోని సమస్త జనములును ఆశీర్వదింపబడును.**

దేవుడు అదే వాగ్ధానాన్ని ఇస్సాకు, యాకోబుతో కూడా వాగ్ధానం చేశారు. వారి యొక్క సంతానం ద్వారా భూమి మీదనున్న సమస్త ప్రజలు ఆశీర్వదింపబడుతారన్ని వాగ్ధానం చేశారు. రాబోయే విమోచకుడు ఉన్నాడు!

## ❖ దావీదు సంతానం ద్వారా:-

దేవుడు దావీదు సంతానం కొరకు నిబంధనతో కూడిన వాగ్దానం చేశాడు. ఇది రాబోయే విమోచకుడు యేసుక్రీస్తుని గూర్చి ఉద్దేశించి చెప్పబడినది.

- **కీర్తనలు89:34-36** నా నిబంధనను నేను రద్దుపరచను నా పెదవుల గుండ బయలువెళ్లిన మాటను మార్చను. అతని సంతానము శాశ్వతముగా ఉండుననియు అతని సింహాసనము సూర్యుడున్నంతకాలము నా సన్నిధిని ఉండుననియు; చంద్రుడున్నంతకాలము అది నిలుచు ననియుమింటనుండు సాక్షి నమ్మకముగా ఉన్నట్లు అది స్థిరపరబడుననియు;

## ❖ యెషయా ద్వారా ప్రవచింపబడుట:-

యెషయా రాబోయే విమోచకుని గూర్చి ముందుగానే ప్రవచించాడు.

- **యెషయా9:6-7** ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును. ఇది మొదలుకొని మితిలేకుండ దానికి వృద్ధియు క్షేమమును కలుగునట్లు సర్వకాలము దావీదు సింహాసనమునురాజ్యమునునియమించునున్యాయము వలనను నీతివలనను రాజ్యమును స్థిరపరచుటకు

**అతడు సింహాసనాసీనుడై రాజ్యపరిపాలన చేయును. సైన్యములకధిపతియగు యెహోవా ఆసక్తికలిగి దీనిని నెర వేర్చును.**

❖ **<u>ప్రత్యామ్నాయంగా</u>:-**

ఆదాము మరియు హవ్వ తిరుగుబాటు చేసినప్పుడు దాని ఫలితంగా మరియు మరణము సంభవించింది. అది ఈ యొక్క శిక్ష విధి నుంచి మనల్ని విడిపించుటకు మనకు ప్రత్యామ్నాయంగా వచ్చే కడపటి ఆదాము ద్వారే సాధ్యము. యెషయ 53వ అధ్యాయములో రాబోయే విమోకుణ్ణి చక్కగా వర్ణించారు.

- **యెషయా53:4-5 నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింప బడిన వానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి. మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయ పరచబడెను మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది.**

రాబోయే మెస్సయ యొక్క ప్రత్యమ్నాయా విమోచన కార్యము ద్వారా ఆదాము మరియు హవ్వ కోల్పోయుంచటయే తిరిగి సమకూర్చబడును. మరియొకసారి మానవజాతి దేవుడు ఉద్దేశించిన ప్రకారముగా మారుతుంది. నూతన సృష్టి తిరిగి సమకూర్చబడుతుంది.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు:-

1. ఆదాము మరియు హవ్వ సృజింపబడినప్పుడు ఎందుకని అనేకమైన దేవుని లక్షణములను కలిగియున్నారా?

2. ఆదాము మరియు హవ్వ సృజింపబడిన మిగిలిన జంతులన్నీ వ్యత్యాసముగా ఉండుటకు లోపల ఏమి కలిగి ఉన్నారు?

3. నూతన సృష్టిలో మానవజాతి కోల్పోయిన విషయాల ఏమేమి తిరిగి సమకూర్చబడుతాయో, వాటిని వివరించండి?

***

# పాఠము-2

# మన స్వరూపం తండ్రి అయిన దేవుని స్వరూపం

## పరిచయం:-

మన నూతన స్వరూపం ఏమిటో అర్థం అవ్వాలి అంటే, తండ్రి అయిన దేవుడు ఏమైఉన్నాడో అనే ప్రత్యక్షత మనకు తెలియాలి, మనము దేవుని స్వరూపంలో సృజించబడ్డాము. కాబట్టి, తండ్రి అయిన దేవుని స్వభావం ఏమిటో మనకు పూర్తిగా అర్థం అయ్యే అంత వరకు మనము ఏ రీతిగా ఉండుటకు సృజించబడ్డామో ఇప్పటికీ తెలియదు.

అపోస్తులు పౌలు రాస్తూ, మనం ప్రభు యొక్క మహిమను కలిగి యుండగా మనము ప్రభువు యొక్క ఆత్మచేత ఆ పోలికలోనికి మార్చబడతాము. ప్రత్యక్షత జ్ఞానము మనలో రూపాంతర అనుభావాన్ని తీసుకొని వస్తుంది.

- **II కోరంథీయులు3:18మన మందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్కమహిమను అద్దము వలె ప్రతి ఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలిక గానే మార్చబడు చున్నాము.**

ఈ యొక్క పాఠంలో, మన తండ్రి యొక్క మహిమను సంపాదించు కోబోతున్నాము. మనము తండ్రి అయిన దేవుని స్వరూపం గానీ, ప్రతి తప్పుడు స్వరూపాన్ని తృణీకరించబోతున్నాము. (తండ్రి స్వరూపం గూర్చి మనకున్న తప్పుడు ఆలోచనలను తీసివేయ బోతున్నాము) దేవుని వాఖ్య ప్రత్యక్ష్యత ద్వారా మన పరిశుద్దాత్మ

దేవుని తండ్రి అయిన దేవుని యొక్క వాస్తవమైన మరియు ప్రేమించే పరలోకపు తండ్రి యొక్క నిజమైన స్వరూపాన్ని తెలుసు కోబోతున్నాం.

## పరిశుద్ధాత్మ దేవుని మూడు కార్యాలు:-

---

❖ **యేసయ్యతో ఉన్న ప్రజలు:-**

యేసయ్యతో ఉన్న ప్రజల యొక్క ఉద్యమంలో అనేకమంది యేసుక్రీస్తు అను వ్యక్తిని గూర్చి నూతనమైన మరియు తేజ ప్రత్యక్షతను పొందుకున్నారు.

❖ **కారిష్ మాటిక్ ఉద్యమం:-**

అనేకమంది పరిశుద్దాత్మ అనే వ్యక్తితో లోతైన సంబంధము మరియు సహవాసము కలిగియుంటున్నారు.

ప్రజలు పరిశుద్దాత్మలో నడిపించబడే కొలది వారు పాత పుస్తకాలలో నుండి పాతపాటలను విడిచిపెట్టి వాక్యాను సారంగా యేసు క్రీస్తును స్తుత్తించటంలో ఆనందాన్ని పొందు కుంటున్నారు. దావీదు దీనినే మనకు తెలియజేస్తాడు.

- **కీర్తనలు100:4 కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించుడి కీర్తనలు పాడుచు ఆయన ఆవరణములలో ప్రవేశించుడి ఆయనను స్తుతించుడి ఆయన నామమును ఘనపరచుడి.**

❖ **<u>తండ్రి అయిన దేవునిని తెలుసుకోవటం</u>:-**

ప్రస్తుత కాలంలో కుమారుడైన దేవుడు వాక్యమందు మనము తండ్రి అయిన దేవునితో బహుదగ్గర అయిన మరియు లోతైన సమాధానము కలిగియుండబోతున్నాం. మనము తండ్రి అయిన దేవునికి నిజమైన ఆరాధికులముకాబోతున్నాం.

మనం పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ, చేతులు పైకి ఎట్టి గంతులు వేస్తూ ఆవరణంలో దేవుని యెదుట నాట్య మాడుతూ ఉన్నాం. కానీ ఇప్పుడు ఆ తెరలోనికి వెళ్ళి అతి పరిశుద్ధ స్థలంలో ఉన్న తండ్రి అయిన దేవుని సన్నిధిలో ప్రవేశించాలని తీవ్రమైన కోరిక రాబోతుంది.

మనము ఇక ఆవరణంలో ఉండటానికి తృప్తిపడము కానీ, తండ్రి అయిన దేవునిని ముఖాముఖిగా చూసి ఆయన ప్రేమ గల కౌగిలిలో బంధించబడి ఆరాధనలో తండ్రి అయిన దేవునితో బహు లోతైన సంబంధము కలిగియుండాలని ఆశపడతాము.

- **యోహాను4:23 అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారుఅట్టివారే కావలెనని తండ్రికోరు చ;**

తండ్రి అయిన దేవుడు, ఆయనతో సమయము గడిపి, అతి పరిశుద్దాత్మ స్థితిలోనికి ప్రవేశించి అయినను ఆత్మతో మరియు సత్యముతో ఆరాధించేవారి కొరకు వెదకుచున్నారు.

## ❖ <u>మన భూసంబంధమైన తండ్రి</u>:-

మన పరలోకపు తండ్రి యొక్క స్వరూపము భూసంబంధమైన తండ్రి యొక్క గుణలక్షణాలను బట్టి స్థిరపరచబడుతుంది.మన భూసంబంధమైన తండ్రితో ఉన్న సంబంధము పరలోకంలో ఉన్న తండ్రితో ఉన్న సంబంధం పై ప్రభావం చూపుతాది.

## ❖ <u>ఖాళీ లేకుండా</u>:-

పిల్లలు ఎదిగే కొద్ది వల్ల తండ్రులు వాళ్ళతోసమయం గడపటానికి ఖాళీలేనంతంగా ఉంటున్నారు. ఇది మంచి కారణాలను అయి నప్పటికీ; "**పరలోకపు తండ్రి నాతో సమయం గడపటానికి ఖాళీ లేదు అనే అభిప్రాయాన్ని మనకు ఇస్తారు.**"

## ❖ <u>ఖచ్చితమైన క్రమశిక్షణ</u>:-

కొంతమంది తండ్రులు ప్రేమ చూపించకుండా ఖచ్చితమైన క్రమ శిక్షణతో కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి పిల్లలు పరలోకపు తండ్రి కూడా వారిని ఆంగికరించకుండా కోపగించిన ముఖముతో కర్రపట్టుకొని వారిని సరిచేయటానికి సిద్దంగా ఉన్నారని భావిస్తారు.

## ❖ <u>ప్రేమ లేకపోవటం</u>:-

అనేకమంది తమ తండ్రి చేత చాలా తక్కువ ప్రేమ పొందుకుంటూ వారి ద్వారా శ్రద్ధ పొందలేని ఇళ్ళల్లో పెరిగారు. ఆ పిల్లలు ఎంత ప్రయత్నం చేసినా కూడా వారు, వారి తండ్రి యొక్క అంగీకారాన్ని మరియు గుర్తింపును ఎప్పుడూ పొందుకోలేదు.

ఇలా ఉన్నప్పుడు పరలోకపు తండ్రి యొక్క స్వభావం కూడా వారి అవసరాలను తీర్చకుండా, వారిని అంగీకరించలేకుండా ఉంటుంది. వారు జీవితంలో సాధించాలి అని అనుకున్నట్లు దేవుడు శ్రద్ధ కలిగిలేదు అని అయిన వారిని నిజంగా ప్రేమించటం లేదనే భావన కలుగుతుంది.

❖ **పేదరికం:-**

మరికొంతమంది  వాళ్ళ తండ్రులు జీవితపు మౌలిక వసతులను కూడా ఇవ్వలేని లేదా ఇవన్నీ తక్కువ జీతంతో కుటుంబపోషణ సరిగ్గా జరగని ఇళ్ళల్లో పెరిగారు, వారు కఠిక పేదరికం.

ఇలాంటి ప్రజలు దేవుని గూర్చి, పేదరిక స్వరూపాన్ని కలిగి యున్నారు. దేవుడువాళ్ళ అనుదిన జీవితంలోప్రతీ అవసరాన్ని తీర్చగల సమర్ధుడని అని వాళ్ళకు నమ్మటం చాలా కష్టం.

❖ **నిందించు:-**

అనేకమంది పిల్లలు వారి భూసంబంధమైనతండ్రివలన నిందించ బడ్డారు. వారు శారీరకంగా, కొంతమంది భావోద్రేకంగా, మరికొంత మంది లైంగికంగావేధించబడి తీవ్రమైనమనో వేదనకు, శోధనకు గురైయ్యారు.

ఇది వారిని వారి యొక్క పరలోకపు తండ్రిని పూర్తిగా నమ్మ నివ్వక లేదా ఆయన యొక్క ప్రమ అప్యాయతలను పొందు కోకుండా ఆటంకపరుస్తుంది వారు దేవుని యెదుట కోపంగాను లేదా నింద స్వభావంతో నిండుకొని ఉంటారు, వారు దేవున్ని తమ జీవితాలలో నమ్మలేరు.

## మన పరలోకపు తండ్రి:-

- **ప్రేమ:-**

మన భూసంబంధమైన తండ్రి నుండి మనకు తిరస్కరణ, ద్వేషము మరియు అవమానము పొందుకున్నాను. మనము వారిని క్షమించి దేవుడు అనుగ్రహించు స్వస్థతను పొందుకోవాలి. తద్వారా మనము మన ప్రియమైన పరలోకపు తండ్రి యొక్క అమితమైన ప్రేమను పొందుకుని దానిని అనుభవించ గలము.

- **Iయోహాను3:1 మనము దేవుని పిల్లలమని పిలువబడు నట్లు తండ్రిమనకెట్టి ప్రేమననుగ్రహించెనోచూడుడి; మనము దేవుని పిల్లలమే. ఈ హేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగ లేదు.**

తండ్రి అయిన దేవుని ప్రేమ నుంచి మనలను ఏది ఎడబాపు లేదని అపోస్తులుడైన పౌలు గారు వ్రాసారు.

- **రోమా8:38-39 మరణమైనను జీవమైనను దేవదూత లైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవి యైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింప బడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తు యేసు నందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను.**

## తండ్రి అయిన దేవుడు మన బట్టి సంతోషిస్తున్నాడు:-

మన యందు జాలిపడక, శ్రద్ధ లేక కఠినంగా వ్యవహరించి తండ్రికి బదులుగా మనలది ఎంతగానో ప్రేమించి, మన బట్టి సంతోషించి,

ఉల్లసించే పాడేపరలోకపుతండ్రినికలిగి యున్నావు. ప్రవక్త అయిన జెఫన్యా దేవుడికి ఈ విధంగా వివరించాడు.

- **జెఫన్యా3:17 నీ దేవుడైన యెహోవా నీమధ్య ఉన్నాడు; ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్మును రక్షించును, ఆయన బహు ఆనందముతో నీయందు సంతోషించును, నీయందు తనకున్న ప్రేమను బట్టి శాంతము వహించి నీ యందలి సంతోషముచేత ఆయన హర్షించును.**

ఇక్కడ సంతోషమునకు వాడిని హిబ్రూ పదము "**గంతులు వేయుట**" **లేదా** "**నాట్యమాడుట**" అనే అర్థాన్ని యిస్తుంది. దేవుడు తన పిల్లలను బట్టి, ఎంతగానో సంతోషిస్తున్నాడు. ఆయన పట్టలేని సంతోషాన్ని వ్యక్తపరచడానికి పైకి, క్రిందకి గంతులు వేయుచూ నాట్యమాడుచున్నారు.

దేవుని గూర్చి ఎంత విభిన్నమైన దృశ్యం ఇది! దేవుడు ఎల్లప్పుడూ పనిలో నిమగ్నమై లేడు. ఆయన మన యందు ప్రేమ లేక లేదా కఠినంగా వ్యవహరించువాడు కాదు. ఆయన మనలను శిక్షించడానికి ఆసక్తి కలిగిలేదు. మన యందు సంతోషించుచూ ఆయన కలిగియున్న ప్రేమతో మనల్ని బట్టి పాట్లుపడుచూ, పట్టరాని సంతోషముతో పైకి క్రిందకి గంతులు వేయుచూ నాట్యమాడుచున్నాడు!

## ❖ <u>హృదయాలను తండ్రి వైపు త్రిప్పడం</u>:-

పాతనిబంధన కాలం వలె, నేడు కూడా దేవుడు ప్రవక్తలను ఉపయోగించి పిల్లల హృదయాన్ని వాళ్ళ తండ్రుల వైపు త్రిప్పు తున్నాడు.

- **మలాకీ4:5-6 యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీ యొద్దకు పంపుదును. నేనువచ్చి, దేశమును శపించ కుండునట్లు అతడు తండ్రుల హృదయ ములను పిల్లల తట్టును పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును.**

దేవుడు కుమారులు, కుమార్తెల యొక్క హృదయాన్ని వాళ్ళ భూ సంబంధమైన తండ్రి వైపు మరియు ఆయన యొక్క కుమారులు, కుమార్తెల హృదయాన్ని వారి యొక్క పరలోకపు తండ్రి వైపు త్రిప్పుతున్నారు.

## సహవాసాన్ని అడ్డగించు మూడు ఆటంకాలు:-

❖ **పాపము:-**

ఆదాము మరియు హవ్వ పాపము చేసే క్షణమువరకు దేవునితో సరైన సహవాసం కలిగియున్నారు.పరిశుద్ధాత్మ మరియు నీతి కలిగిన తండ్రి పాపముతో సహవాసము చేయలేడు. మనము రక్షించబడిన క్షణములో,మనపాపాలన్నీ క్షమించబడి అవి మన మీద నుంచి తీసివేయబడ్డాయి. దేవునితో మనకు కలిగియున్న సహవాసము తిరిగి ప్రారంభించ బడుతుంది. మనము పాపము చేసినప్పుడు దేవునితో ఉన్న సంబంధాన్ని కోల్పోయాముగానీ, ఆయనతో ఉన్న సహవాసాన్ని కోల్పోతాము.

- **Iయోహాను1:9 మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మనపాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.**

❖ **తిరస్కారము:-**

అనేకమంది వాళ్ళ భూసంబంధమైన తండ్రి ద్వా తిరస్కరించ బడ్డారు. ఇది అనుకోకుండా లేదా ప్రణాళిక లేకుండా గర్భం ధరించడం వల్ల అయిండవచ్చు. బహుశా ఆ తండ్రి వేరే లింగము కలిగిన బిడ్డలు పుట్టి ఉండవచ్చు, లేదా తండ్రి యొక్క ఆశలకు ఆ బిడ్డ సరిపోయి ఉండకపోవచ్చు.

ఒక వ్యక్తి నిజంగా తృణీకరణకు లేదా తృణీకరించబడ్డాను అన్న భావనకి గురి అయినప్పుడు, ఆ వ్యక్తి యొక్క జీవితంలో గొప్ప భావోద్రేక గాయాలు ఉంటాయి.

అనేకసార్లు వారి పరిలోకపు తండ్రి కూడా, వారిని తృణీకరి స్తున్నట్లుగా భావిస్తారు. దేవుని యొక్క ప్రేమను మరియు అంగీకారాన్ని పొందుకోవడం వీరికి కష్టం. తండ్రియైన దేవునిలో లోతైన మరియు వ్యక్తిగతమైన సంబంధము కలిగి లేకుండా వీరిని ఏదో ఒకటి ఆటంకపరచి మరియు దేవునికి నిజమైన ఆరాధికులుగా అవ్వకుండా నియంత్రిస్తుంది.

తృణీకరించబడ్డ భావాలు కలిగిన మనిషి తనను తృణీకరించిన వారిని క్షమించి, దేవుని యొక్క స్వస్థత శక్తిని తన యొక్క ప్రాణంలో పొందుకోవాలి.

తండ్రి సన్నిధికి రాకుండా ఉన్న భయము అనేకులను నిజమైన ఆరాధికులుగా ఉండకుండా చేస్తుంది. అయినప్పటికీ దేవుడు

పిరికితనమనే ఆత్మను ఇవ్వలేదు గానీ, ఆయన యొద్దకు "**అబ్బా తండ్రీ**" అని పిలుచుచూ, ఆయనను చేరడానికి దత్త పుత్రాత్మను యిచ్చారు.

- **రోమా8:15 ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్తపుత్రాత్మను పొంది తిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము.**

"అబ్బా" అనే ఈ భావన మన యొక్క తండ్రిలో ఉన్న లోతైన వ్యక్తిగత సంబంధాన్ని తెలియజేస్తుంది. దీనిని "నాన్న" అనే పదంగా తర్జుమా చేయవచ్చు.

- **IIకోరంథీయులు6:18 మరియు నేను మిమ్మును చేర్చు కొందును, మీకు తండ్రినై యుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు.**

తండ్రి యొక్క ఉప్పొంగే ప్రేమతో మనలను తన పిల్లలుగా దత్తత తీసుకున్నారు.

- **Iయోహాను3:1 మనము దేవుని పిల్లలమని పిలువబడు నట్లు తండ్రి మనకెట్టి ప్రేమననుగ్రహించెనోచూడుడి; మనము దేవుని పిల్లలమే. ఈహేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగ లేదు.**

దేవుని యొక్క కొలత లేని ప్రేమను అర్థము చేసుకోవడం ద్వారా మన భయము తొలగిపోతుంది.

## ❖ దావీదు- మన ఉదాహరణ:-

దావీదు దేవుని హృదయానుసారుడు, అతడు పరలోకపు తండ్రి యొక్క ఆరాధనలో దేవునికి బహు సమీపముగా వెళ్ళాలని కోరుకున్నాడు.

- **కీర్తనలు27:4 యెహోవాయొద్ద ఒక్క వరము అడిగితిని దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను.**

దావీదు తన బ్రతుకు దినములన్నియు యోహోవా సన్నిధిలో నివశించాలని ఆశపడ్డాడు. ఆయన తండ్రియైన దేవుని సన్నిధి లోనికి ప్రవేశించి మరియు ఆయన సౌందర్యాన్ని చూడాలని ఆశ పడ్డాడు.

## ❖ స్తుతి ఆరాధన అర్పించాడు:-

- **కీర్తనలు27:6 ఇప్పుడు నన్ను చుట్టుకొనియున్న నా శత్రువుల కంటె ఎత్తుగా నా తలయెత్తబడును. ఆయన గుడారములో నేను ఉత్సాహధ్వని చేయుచు బలులు అర్పించెదను. నేను పాడెదను, యెహోవానుగూర్చి స్తుతి గానము చేసెదను.**

దావీదుకి వీధులలో దేవుని గూర్చి పాటలు పాడుతూ నాట్య మాడడం తెలుసు. అయినప్పటికీ ఆయన ఇంకా ఎక్కువ కోరు

కున్నారు. ఆయన తండ్రియైన దేవుని సన్నిధికి వెళ్ళి ఆయన ముఖాన్ని చూడాలని ఆశపడ్డారు.

- **కీర్తనలు27:8 నా సన్నిధి వెదకుడని నీవు సెలవియ్యగా యెహోవా, నీ సన్నిధి నేను వెదకెదనని నా హృదయము నీతో అనెను.**

## ❖ <u>దేవుడు తిరస్కరిస్తాడని భయపడ్డాడు:-</u>

దావీదు తండ్రియైన దేవున్ని ఎంతగా ఆరాధించాలని అను కున్నాడో, తండ్రియైన దేవుని సన్నిధికి లోతైన ఆరాధనతో ప్రవేశించినప్పటికీ తిరస్కరించబడతాడనే భావనతో వెనక్కి వచ్చేశారు.

- **కీర్తనలు27:9 నీ ముఖమును నాకు దాచకుము కోపము చేత నీ సేవకుని తోలివేయకుము. నా సహాయుడవు నీవే రక్షణకర్తవగు నాదేవా, నన్ను దిగనాడకుము నన్ను విడువకుము.**

## ❖ <u>భూసంబంధమైన తండ్రితో - తిరస్కరించబడ్డాడు:-</u>

దావీదు బాలుడిగా ఉన్నప్పుడు భూసంబంధమైన తండ్రి ద్వారా తిరస్కరించబడ్డాడు.ఇప్పుడుఅదేతిరస్కరణభయముతండ్రియైన దేవుని సన్నిధిలోనికి వెళ్ళకుండా అతడిని నియంత్రిస్తుంది.

దావీదు యవ్వస్థునిగా ఉన్నప్పుడు ప్రవక్తయైన సమూయేలూ మరొక రాజును అభిషేకించుటకు బెత్లెహేము వచ్చాడు. దావీదు తండ్రియైనయోషయాదావీదునుతప్పమిగిలినకుమారులందరినీ

సమూయేలు ఎదుట నిలువబెట్టి వారిలో ఒకరు రాజవుతారని ఆశించారు.

దావీదు తన భూసంబంధమైన తండ్రి వల్ల ఒకానొక సమయంలో లోతైన తిరస్కరణ భావమును అనుభవించాడు. దీని ద్వారా పర లోకపుతండ్రి కూడా అతనిని తిరస్కరిస్తాడని భావన అతనిలోనికి కలిగింది.

దావీదు ఎంతగా తండ్రియైన దేవుని సన్నిధిలోనికి రావాలని ఆశ పడ్డాడో, ఆయన ముఖాన్ని చూస్తూ, ఆయన సౌందర్యాన్ని చూడాలని ఆశతో లోతైన ఆరాధనలోనికి వెళ్తుండగా అతడి ప్రాణము తిరస్కరించబడతాననే భయముతో నిండుకుంది.

## ❖ తిరస్కారము నుండి విడుదల పొందాడు:-

దావీదు అతని తల్లిదండ్రుల ద్వారా తిరస్కరించబడ్డాడు అని తెలుసుకున్నాడు. అతడు సమస్యను అర్థము చేసుకొని, తిరస్కరణ భావనకి వ్యతిరేకంగా ఒక బలమైన తీర్మానాన్ని తీసు కున్నాడు.

- **కీర్తనలు27:10 నాతలిదండ్రులు నన్ను విడిచినను యెహోవా నన్ను చేరదీయును.**

ఈ ప్రత్యక్షతను ప్రకటించడం ద్వారా దావీదు దేవుని సన్నిధి లోనికి వెళ్ళడానికి ధైర్యం కలిగియున్నాడు. దావీదు ముఖాన్ని చూస్తూ, తండ్రియైన దేవుని ప్రేమను మరియు అంగీకారాన్ని తన ఆత్మలో వరద వలె అనుభవించాడు.

## ❖ <u>యేసయ్య తండ్రిని బయలు పరిచారు</u>:-

యేసయ్య ఈ భూమి మీదకి రావడానికి ఒక ముఖ్యకారణము, తండ్రియైన దేవుణ్ణి బయలుపరచడానికి యేసయ్య పరిచర్య భూమి మీద ముగించబడుతున్న సమయంలో రోమా సైనికుల చేత బంధించబడే ముందు, శిలువ మరణానికి అప్పజెప్పబడే ముందు, యోహాను సువార్తలో 14-17 అధ్యాయాలలో తండ్రిని గూర్చి అయిదు సార్లు చెప్పారు.

"**మీరు నా తండ్రిని తెలుసుకోవాలి**" అని యేసయ్య అనేకమర్లు తన శిష్యులతో చెప్పారు.

## "నన్ను తెలుసుకోండి" – "తండ్రిని తెలుసుకోండి":-

మనము యేసయ్యను తెలుసుకుంటే, తండ్రిని తెలుసుకున్నట్లే సువార్తల ద్వారా ఎంత ఎక్కువ సమయం గడిపి యేసయ్య కోసం తెలుసుకుంటామో, అంత ఎక్కువగా తండ్రిని కోసం తెలుసు కుంటాము.

- **యోహాను 14:7 మీరు నన్ను ఎరిగియుంటే నా తండ్రిని ఎరిగియుందురు;ఇప్పటినుండిమీరాయననుఎరుగుదురు, ఆయనను చూచియున్నారని చెప్పెను.**

సువార్తలలో యేసయ్య తనకున్న ప్రేమ మరియు కనికరము చొప్పున నిరంతరము ప్రజలను చేరుతూ, వారి అవసరతలను తీరుస్తూ, వారి శరీరాలను స్వస్థపరుస్తూ మరియు వారి ప్రాణాలను తిరిగి, సమకూర్చారు. ఇది తండ్రియైన దేవుని ప్రేమను వ్యక్త పరచడమే.

- **యోహాను14:9 యేసు ఫిలిప్పూ, నేనింతకాలము మీ యొద్ద ఉండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనుపరచుమని యేల చెప్పుచున్నావు?**

## ❖ తండ్రియైన దేవుని ప్రేమ:-

యేసయ్య చిన్నపిల్లలను ఒడిలో కూర్చొబెట్టుకుని మరియు వారి మీద చేతులుంచి వారిని ఆశీర్వదించెను. పిల్లల పట్ల తండ్రికున్న ప్రేమను ఆయన కనపరిచారు.

- **మత్తయి19:4 ఆయనసృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీని గాను సృజించెననియు;**

మన తండ్రియైన దేవుడు మనలను ఎంతగానో ప్రేమించి, తన చేతులను మన పై ఉంచి, మనకి సమీపంగా ఉండాలను కుంటున్న అదృశ్యమైన దృశ్యము ఇది.

యేసయ్య తన చుట్టూ ఉన్నవారికి పరిచర్య చేసినప్పుడు, ఆయన తన తండ్రియైన దేవుని ప్రేమను చూపించారు.

- **యోహాను14:23 యేసు ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యొద్దకువచ్చి వానియొద్ద నివాసము చేతుము.**

- ❖ ఈ శక్తివంతమైన ప్రత్యక్షతను, బిగ్గరగా చెప్పండి.
- ❖ నా పరలోకపు తండ్రి నన్ను ప్రేమిస్తున్నారు!

❖ ఆయన యేసయ్యతో పాటు వచ్చి నాతో జీవించాలను కుంటున్నారు!

❖ నా పరలోకపు తండ్రి నాతో కలిసి నివశించాలను కుంటున్నారు!

## ❖ ఇచ్చే తండ్రి:-

మనకు కావల్సిన వాటి కొరకు మనం తండ్రిని ధైర్యంగా అడగ వచ్చని యేసయ్య చెప్పారు.

➢ **యోహాను16:23 ఆదినమున మీరు దేనిగూర్చియు నన్ను అడుగరు; మీరు తండ్రిని నా పేరట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాను.**

తండ్రియైన దేవుడు యేసయ్యను ప్రేమిస్తున్నారు, మరియు ఆయన కొరకు ఏమైనా చేస్తారు. కాబట్టి యేసునామంలో మనము అడగము, కానీయేసునామములో ఎందుకు అడుగుతా మంటే, యేసయ్య శిలువలో చేసిన బలియాగం వల్ల మనము తండ్రితో కోల్పోయిన సంబంధము తిరిగి సమకూర్చబడినది.

## ❖ తండ్రి యొక్క ఇల్లు:-

యేసయ్య తండ్రి యొక్క ఇంటిని గురించి చెప్పారు. ఆయన మన కన్నా ముందుగా వెళ్ళితండ్రిఇంటిలోమనమునివాస స్థలములను సిద్ధపరుస్తున్నానని చెప్పారు.

- **యోహాను14:2 నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధ పరచ వెళ్లుచున్నాను.**

భవిష్యత్తులోమనం తండ్రియొక్క ఇంటిలో జీవించబోతున్నాము. ఇది కుటుంబాలు నివసించే స్థలము. మనము తండ్రియైన దేవునితో బహులోతైన మరియు వ్యక్తిగతమైన సంబంధము కలిగి ఉంటాము.

## ❖ సూటిగా చెప్పుచున్నాను:-

యేసయ్య తన తండ్రిని గురించి మర్మాలు లేకుండా సూటిగా చెప్పారు.

- **యోహాను16:25** ఈసంగతులు గూఢార్థముగా మీతో చెప్పి తిని; అయితే నేనిక యెన్నడును గూఢార్థముగా మీతో మాటలాడక తండ్రినిగూర్చి మీకు స్పష్టముగా తెలియ జెప్పు గడియ వచ్చుచున్నది.

యేసయ్య ఈ 4అధ్యాయాలలో తండ్రి కోసము 50 సార్లు ప్రస్తావించారు. మనలో ప్రతీ ఒక్కరూ తండ్రియైన దేవునితో లోతైన మరియు వ్యక్తిగతమైన సంబంధము కలిగిఉండాలని యేసయ్య ఆశిస్తున్నారు.

## ❖ తప్పిపోయిన కుమారుడు:-

అనేకమర్లు ఈ యొక్క కథను సువార్త వర్తమానముగా చెప్పి, ప్రజలను పశ్చాత్తపపడమని మరియు దేవునితో కోల్పోయిన సంబంధాన్ని తిరిగి కలిగియుండమన్నారు. మనమెంత కాలము

తండ్రియైన దేవునికి దూరంగా ఉన్నప్పటికీ మరల ఆయన యొద్దకు తిరిగి రావచ్చని మనకు అర్ధమవుతుంది.

తిరుగుబాటుతో, చిన్నకుమారుడు ఇంటిని విడచి, తన ఆస్తి నంతయువ్యర్ధపరచి,కరువువచ్చినప్పుడు,పందులనుకాయుచూ, ఆ ఆకలిని భరించలేక పందుల పొట్టును తినాలని ఆశించాడు.

❖ <u>కుమారుడు</u>:-

మనలో చాలా మంది కుమారుడితో పోల్చుకోవచ్చు. మనం తండ్రి యైన దేవునికి దూరమయిపోయాము అనుకుని తృణీకరిస్తాడు అనేభయముతో, నాకు అర్హతలేదు, నిందమరియు నేరారోపణలతో నిండుకునియుంటాము.

- **లూకా15:17-19 అయితే బుద్ధి వచ్చినప్పుడు వాడునా తండ్రియొద్ద ఎంతోమంది కూలివాండ్రకు అన్నము సమృద్ధిగా ఉన్నది, నేనైతే ఇక్కడ ఆకలికి చచ్చిపోవు చున్నాను. నేను లేచి నా తండ్రియొద్దకు వెళ్లి--తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని; ఇకమీదట నీకుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాను; నన్ను నీకూలి వారిలో ఒకనిగా పెట్టు కొనుమని అతనితో చెప్పుదుననుకొని, లేచి తండ్రియొద్దకు వచ్చెను.**

**“ఇక మీదట”** చిన్నకుమారుని వలె నేడు అనేక మంది విశ్వాసులు అయోగ్యులని భావిస్తారు.అతనికి తనమట్టుకుతాను అయోగ్యుడిని అనే చిత్రము ఉంది. అతడు దీనితో కూడా ఇంటికి రాలేదు.

❖ **<u>తండ్రి</u>:-**

ఈ ఉపమానము తండ్రియైన దేవుని గురించి అద్భుతమైన ప్రత్యక్షత. దేవుడు తీర్పు తీర్చేవాడు, లేదా కఠినాత్ముడు కాదు. ఆయన తన పిల్లలు క్షమాపణ అడిగే వరకూ ఆగడు.

తండ్రి ఏమి చేశాడని యేసయ్య చెప్పారు?

- **లూకా15:20 వాడింక దూరముగా ఉన్నప్పుడు తండ్రి వానిని చూచి కనికరపడి, పరుగెత్తి వాని మెడమీదపడి ముద్దు పెట్టుకొనెను.**

తండ్రి తిరస్కార భావముతో తన ముఖాన్ని త్రిప్పుకోకుండా, మనము తిరిగి వెనక్కి రావాలని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఆయన తన చేతులు మన పై ఉంచి, ముద్దు పెట్టుకుని తన అమితమైన ప్రేమను వ్యక్తపరచాలనుకుంటున్నారు.

- **లూకా15:21 అప్పుడు ఆ కుమారుడు అతనితోతండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని; ఇకమీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాననెను.**

కుమారుడు ఏమి చేశాడో లేదా ఏమి చెప్తాడు అనే విషయాలు తండ్రి ఏమి చర్చించలేదు.

- **లూకా15:22-24 అయితే తండ్రి తన దాసులను చూచి ప్రశస్తవస్త్రము త్వరగాతెచ్చి వీనికికట్టి, వీని చేతికి ఉంగరము పెట్టి, పాదములకు చెప్పులుతొడిగించుడి; క్రొవ్విన దూడను తెచ్చి వధించుడి, మనము తిని సంతోష పడుదము; ఈ నా**

**కుమారుడు చనిపోయి మరల బ్రదికెను, తప్పిపోయి దొరకెనని చెప్పెను; అంతట వారు సంతోషపడసాగిరి.**

## ❖ కుమారుని స్వరూపం:-

కుమారుని యొక్క తన స్వీయ చిత్రాన్ని (self image- సెల్ఫ్ ఇమేజ్) మార్చాలని తండ్రికి తెలుసు. కాబట్టి ఒంటిమీద శ్రేష్టమైన అంగీని ప్రేళ్ళకు ఉంగరాన్ని, మరియు పాదాలకు ఒక క్రొత్త పాద రక్షకులను యిచ్చాడు.

ఒకసారి మన యేసయ్యను రక్షణ క్రింద అంగీకరించాక పరలోకపు తండ్రి మనలను స్వంత కుమారులు మరియు కుమార్తెల క్రింద చూస్తారు. మనము నీతి అనే అంగీతో కప్పబడతాము. మన ప్రేళ్ళ పైన అధికారంతో కూడిన ఉంగరము ఉంటుంది, మరియు పాదాలకు సమాధానము అనే జోళ్ళు ఉంటాయి.

"ప్రేమతో" "యేసుక్రీస్తులో మీరేమయి ఉన్నారో వారు తెలుసు కోవాలి. వారు నా కుమారునితో ఒకటైయున్నారు! యేసుక్రీస్తు నందు వారు దేవుని యొక్క నీతి అయి ఉన్నారు" అని తండ్రియైన దేవుడు చెప్తున్నాడు. అపోస్తులు, పౌలు దీని గూర్చి వ్రాస్తూ,

- **IIకోరంథీయులు5:21 ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతిఅగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగాచేసెను.**

## మనం నూతనంగా సృష్టించబడిన స్వరూపము:-

మనము యేసయ్యను తన తండ్రిని బయలుపరచడానికి అనుమతీస్తే, తండ్రిని గురించి మనకున్న ప్రతీ తప్పుడు మరియు సంకుచితమైన అభిప్రాయాలు తొలగిపోతాయి.

మనము దావీదు వలె దేవుని యొక్క ముఖాన్ని మరియు ఆయన సౌందర్యాన్ని చూస్తూ,ఆయనకు ఆరాధికులమవుతాము. మన చుట్టూ ఆయన యొక్క అంగీకారాన్ని అనుభవిస్తాము. మనము దేవుని మహిమను చూస్తుండగా,మనకున్న తండ్రియైన దేవుని స్వరూపము గురించి ఉన్న పాత అవగాహన మరియు మన పాత స్వరూపమును గురించిన అవగాహన నూతనంగా సృష్టించబడిన స్వరూపంగా మారుతుంది.

అనేక మంది దేవుని ముఖాన్ని కాకుండా ఆయన చేతిని వెదుకు తున్నారు. వారు వారి స్వంత అవసరతలను తీర్చుకోవడానికి తమ సమయానంతా వెచ్చించి తండ్రియైన దేవుని దగ్గరికి వస్తున్నారు.

## రూపాంతరము:-

❖ <u>తండ్రిని వెదుకుట ద్వారా</u>:-

మనము మన సమయాన్ని వెచ్చించి తండ్రియైన దేవుని వద్దకు వచ్చి ఆయన ముఖాన్ని మరియు మహిమను వెదికితే అప్పుడు మనము ఆయన స్వరూపములోనికి మార్చబడుతాము.

- **IIకోరంథీయులు3:18**మన మందరమును ముసుకు లేని **ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతి ఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలిక గానే మార్చబడు చున్నాము.**

అపోస్తులుడైన పౌలు వలె దావీదు కూడా అదే ఆలోచనను అదే భావాన్ని వ్యక్తపరిచాడు.

- **కీర్తనలు17:15 నేనైతే నీతిగలవాడనై నీ ముఖదర్శనము చేసెదను నేను మేల్కొనునప్పుడు నీస్వరూప దర్శనము తోనా ఆశను తీర్చుకొందును.**

## తండ్రియైన దేవుని ఆరాధించుట ద్వారా:-

మన వైపు మనమే చూసుకుంటూ మన జీవితములో ఆయన పోలికలోనికి మార్చబడి రూపాంతరము చెందుతామని అనుకో కూడదు. మనం తండ్రియైన దేవుని పట్ల లోతైన ప్రేమను మరియు ఆయన ఏమై ఉన్నాడో అందున బట్టి ఆయనను ఆరాధిస్తే అప్పుడు మనము ఆయన స్వరూపంలోనికి మార్చబడతాము.

మనము దేవుని ముఖాన్ని వెదుకుతూ మన సమయాన్ని గడిపితే, మనం ముఖము దేవుని యొక్క మహిమాతో ప్రజ్వరిల్లుతున్నట్లుగా చూస్తాము. మోషే సీనాయి పర్వతము మీద దేవునితో సమయాన్ని గడిపి వచ్చిన తర్వాత అతని ముఖము ఏ విధంగా ప్రకాశించిందో, మన ముఖము కూడా దేవుని మహిమాతో ప్రకాశించబడుతుంది.

లూకా వ్రాస్తూ,

- **లూకా11:36** ఏ భాగమైనను చీకటికాక నీ దేహమంతయు వెలుగుమయమైతే, దీపము తన కాంతివలన నీకు వెలుగి చ్చునప్పుడు ఏలాగుండునో ఆలాగు దేహమంతయు వెలుగుమయమై యుండునని చెప్పెను.

మనము నరులను మన స్వరూపములో మరియు మన పోలిక చొప్పున చేద్దామని దేవుడు ఉద్దేశించిన రీతిగా మానవజాతి మరొక సారి సిద్ధమవుతుంది.

## మీ పునఃరాలోచనాకై కొన్ని ప్రశ్నలు:

1. మన బాల్యపు అనుభవాలను బట్టి తండ్రియైన దేవుని స్వరూపము ఏ విధంగా ప్రభావితము చెందింది?

2. మనకున్న పరలోకపు తండ్రి యొక్క స్వభావము మారి, దేవుని వాక్యంలో చెప్పబడిన నిజమైన దేవుని స్వరూపములోనికి ఎలా మారుతుంది?

3. II కోరంథీయులు 3:18 ప్రకారము దేవుని స్వరూపములోనికి ఏ విధంగా మారగలము?

***

# పాఠము-3

# మన యొక్క స్వరూపం కుమారుడైన దేవుని స్వరూపం

**<u>దైవకుమారుడు:-</u>**

నూతన సృష్టి అయిన మనము ఏమై ఉన్నమో అనే సంపూర్ణ ప్రత్యక్షతను తెలుసుకోవాలంటే మనకు కుమారుడైన దేవుని యొక్క స్వరూపం యొక్క ప్రత్యక్షత తెలుసుకోవాలి.

దేవుడు మనలను దైవకుమారుని యొక్క స్వరూపంలో ఉండుటకు, (కలిగియుండటానికి) ముందుగానే నిర్ణయించారు.

- **రోమా8:29 ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గల వారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను.**

మనం దేవుని కుమారుని యొక్క స్వరూపంలో జీవిస్తున్న నప్పుడు, మనము సంపూర్ణ సామర్ధ్యతతో నూత్న సృష్టి వలె జీవించడం మొదలుపెడతాము.

అపోస్తులుడైన యోహాను, కుమారుడైన దేవుని కోసం నాలుగు ప్రాముఖ్యమైన విషయాలని తెలియజేశారు.

- ఆయన ఎల్లప్పుడూ ఉన్నవాడు
- ఆయన సజీవుడైన దేవుని వాక్యం
- ఆయన సమస్తాన్ని సృజించినవాడు

❖ ఆయన శరీరధారియై మన మధ్య నివాసం చేసెను.

➢ **యోహాను1:1-3 ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్దఉండెను,వాక్యముదేవుడైయుండెను. ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు.**

➢ **యోహాను1:14 ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్యనివసించెను;తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి;**

## ❖ <u>ఆదాము మరియు హవ్వను సృజించెను</u>:-

సమస్తమును దేవుని కుమారుని వలె సృజించబడెను అని యోహాను స్పష్టము చేసెను. ఆదాము, హవ్వ కూడా దేవుని కుమారుని ద్వారా సృజించబడ్డారు.

**ఆదికాండము1:27 దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీని గాను పురు షునిగాను వారిని సృజించెను.**

ఆదాము, హవ్వను తన పోలికలో సృజించిన వారి యొక్క స్వరూపంలోనికి రావడానికి విమోచించబడిన మానవజాతి మరల సృజించబడాలి.

## ❖ దేవునిగా తన సర్వహక్కులను విడిచిపెట్టెను:-

యేసయ్య ఈ లోకంలో మనుష్యునిగా ఒక కన్యకకు జన్మించారు. ఆయన ఇకను దేవుడు అయినప్పటికీ కూడా, తాత్కాలికంగా దేవుని యొక్క అధికారాన్నంత విడిచిపెట్టి, ఈ భూమి మీదకి మానవునిగా వచ్చెను.ఆయన సంపూర్ణంగా మానవుడు మరియు సంపూర్ణంగా దేవుడు.

- **ఫిలిప్పీయులు2:5-8 క్రీస్తుయేసునకు కలిగినయీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితోసమానముగాఉండుటవిడిచి పెట్టకూడనిభాగ్యమనియెంచుకొనలేదు గాని; మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకార మందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందు నంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను.**

యేసయ్య దేవునిగా తన అధికారాన్ని మరియు హక్కులను తాత్కాలికంగా విడిచిపెట్టారనే సత్యాన్ని అర్ధంచేసుకోవడం చాలా ప్రాముఖ్యం. ఆయన తన మట్టుకు తానే మానవునిగా చేసుకొని, ఈ భూమి మీద జీవించే పరిచర్య చేసినంతకాలం మానవునిగా చేశారు తప్ప దేవునిగా కాదు.

## ❖ తప్పుడు ఆలోచనలు (అవగాహన):-

యేసయ్య ఈ భూమి మీద జీవించిన కాలములో, ఆయన దైవ శక్తితో పనిచేశారు అని మనం అనుకుంటే మనం ఆయన

స్వరూపంలోనికి ఈ రీతిగా మార్చబడగలమో అనే దానిని అర్ధం చేసుకోలేము.

"అవును"! యేసయ్య దైవకుమారుడు కాబట్టి, ఆయన సర్వశక్తి మంతుడు! కాబట్టి ఆయన రోగులను స్వస్థపరిచారు, దురాత్మలను వెళ్లగొట్టారు. గాలి తుఫానును అణిచారు, అనేక వేల మందిని పోషించారు, మరియు చని పోయిన వారిని లేపారు. ఇలా అనుకుంటే దీనితో మనం చేయడానికి ఏమి ఉండదు.

యేసయ్య మన జీవితాలకు మాదిరిగా మరియు ఉదాహరణగా భూమి మీదా ఒక దేవునిగా పనిచేస్తే మనకి మాదిగా ఎలా వుండ గలరు? ఒక వేల యేసయ్య ఈ భూమి మీదా ఒక అసాధారణమైన వ్యక్తిలాగ జీవించి పరిచర్య చేస్తే, మనం కేవలం మనుష్యులం అని సాకు చెప్పవచ్చు.

"మన ఏకైక నిరీక్షణ", మనం ఏం చెప్తామంటే "దేవా నా జీవితంలో మీరు అసాధారణమైన రీతిలో కలుగజేసుకొని నా యొక్క ఇరుకు, ఇబ్బందులు, శ్రమలు, రోగాలు మరియు ఆర్థిక ఇబ్బందుల నుంచి విడిపించమని ప్రార్థన చేయడమే.

యేసయ్య ఈ భూమి మీద పనిచేయనినప్పుడు దేవునిగా తన హక్కులను తాత్కాలికంగా విడిచిపెట్టారని, ఈ భూమి మీదకి సామాన్య మనుష్యుల వలె దేవునిడిచ్చిన అధికారంట్లో పని చేశారంటే మనం కూడా యేసయ్య చేసిన అదే పనులను చేస్తున్నట్లుగా ఊహించుకోగలము.

## ❖ <u>భూమి పైన అధికారము</u>:-

యేసయ్య ఇలా చెప్పెను.

- **యోహాను5:24-25 నా మాట విని నన్ను పంపిన వాని యందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములొ నుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మృతులు దేవుని కుమారుని శబ్దము విను గడియవచ్చు చున్నది, ఇప్పుడే వచ్చియున్నది, దానిని వినువారు జీవింతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

ఈ వచనాల ద్వారా, యేసయ్య ఈ భూమి మీద జీవించినప్పుడు దైవకుమారుని యొక్క అధికారంతో పనిచేయలేదు గానీ, మనుష్య కుమారుని యొక్క అధికారంతో పనిచేశారు అని మనకు స్పష్టంగా అర్ధమవుతుంది.

యేసయ్య మనకు ఎంతో ప్రత్యేకమైన మరియు సరిపోయిన ఉదాహరణ. క్రీస్తు యేసులో నూతన సృష్టి అయిన మనము, ఈ భూమి మీద దేవుడు మనకిచ్చిన అధికారం తిరిగి అనుగ్రహించ బడినది. మనుష్య కుమారుడైన యేసయ్య ఈ భూమి మీద ఏ అధికారంతో పనిచేశాడో మనం కూడా అదే అధికారంతో పని చెయ్యాలి. మనం కూడా పరిశుద్ధాత్మ దేవుని బాప్తిస్మము పొందు కున్నప్పుడు, యేసయ్య పరిశుద్ధాత్మ శక్తితో యేసయ్య నింప బడిన తర్వాత పనిచేసిన అదే రీతిలో మనం కూడా పని చేయవచ్చు.

సువార్తను మనం చదివినప్పుడు, యేసయ్య మనకు నిజమైన మాదిరి మరియు ఉదాహరణ యేసయ్య ఈభూమి మీద పనిచేసిన అదే శక్తి మరియు అధికారంలో మనము పనిచేయవచ్చును. నూతనంగా సృజించబడిన మానవజాతి, మీరు అధికారం కలిగి

ఉండుడి. ఏలుబడి చేయండి అని మనుష్యుని చేసి ఇచ్చిన అదే అధికారంతో మనము జీవించవచ్చు.

- **కడపటి ఆదాము:-**

యేసయ్య కడపటి ఆదాముగా ఈ భూమి మీదకి వచ్చెను.

- **Iకోరింథీయులు15:45 ఇందు విషయమై ఆదామను మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడి యున్నది. కడపటి ఆదాము జీవింపచేయు ఆత్మ ఆయెను.**

ఆదాము చేయడానికి నియమించబడినవి అన్నియు యేసుక్రీస్తు నెరవేర్చాడు. దేవుడు వారిని "ఏలుడు" అని చెప్పిన అధికారము యేసయ్య తీసుకుని ఆయన దురాత్మల పైన, సమస్త సృష్టి మరియు జీవరాశుల పై ఏలుబడి చేశారు. ఆయన అదే అధికారంట్లో నడిచారు.

- **మత్తయి7:28-29 యేసు ఈ మాటలు చెప్పి ముగించి నప్పుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్య పడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రుల వలె కాక అధికారముగలవానివలె వారికి బోధించెను.**

- **మన మానవ స్వభావాన్ని పంచుకొనెను:-**

యేసయ్య మానవునిగా మన రక్తమాంసములను పంచుకొనెను.

- **హెబ్రీ2:14 కాబట్టి ఆపిల్లలు రక్తమాంసములు గల వారై నందున ఆ ప్రకారమే మరణముయొక్క బలము గల వానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింప జేయుటకును,**

❖ **బోధనలు అనుభవించెను:-**

యేసయ్య మన వలె శోధించబడ్డారు.

- **హెబ్రీ4:15 మన ప్రధానయాజకుడు మన బలహీనతల యందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను.**

యేసయ్య అందరి మానవుల వలె అన్ని విధాలుగా శోధించ బడినను, ఆయన ఆదాము మరియు హవ్వ సృజించబడిన రీతిలో ఏ పాపము లేకుండా జీవించెను.

❖ **ఆయన కార్యాలు- మన కార్యాలు:-**

మానవుడు ఉండటానికి మరియు చేయడానికి సృజించబడిన అన్ని కార్యాలను యేసయ్య జరిగించారు. ఆయన దేవునిగా తన సర్వహక్కులను తాత్కాలికంగా విడిచిపెట్టి ఈ భూమి పైన మానవుని వలె జీవించి పరిచర్య చేశారు.

- **యోహాను14:12 నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

ఒక వేల ఇది సాధ్యపడకపోతే "**నా యందు విశ్వసముంచువాడు నేను చేయు ఈ కార్యాలను అంత కంటే గొప్ప కార్యాలను చేయగలడు అని**" చెప్పి యుండడు.

## ❖ ఆయన శక్తి- మన శక్తి:-

యేసయ్య జరిగించిన కార్యాలు మరియు పరిచర్య అంతా పరిశుద్ధాత్మ శక్తితో జరిగించారు.

- **లూకా3:22 పరిశుద్ధాత్మ శరీరాకారముతో పావురమువలె ఆయన మీదికి దిగివచ్చెను. అప్పుడు నీవు నా ప్రియ కుమారుడవు, నీయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను.**

యేసు ప్రభు బాప్తిస్మము తీసుకునే సమయంలో పరిశుద్ధాత్మ దేవుడు ఆయన పైకి దిగి వచ్చేంతవరకు ఆయన అద్భుతాలు చేసినట్లుగా ఎక్కడా రాయబడలేదు. ఆ తర్వాతే ఆయన భూమి పైన తన పరిచర్య ప్రారంభించారు.

సువార్త ప్రకటించడానికి, రోగులను స్వస్థపరచడానికి మరియు దురాత్మలు వెళ్లగొట్టడానికి ఆయన పరిశుద్ధాత్మ ద్వారా అభిషేకించబడ్డాడని యేసయ్య చెప్పెను.

- **లూకా4:18&19 ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలో నున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగు నని) ప్రకటించుటకును నలిగి; ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు. అని వ్రాయబడిన చోటు ఆయనకు దొరకెను.**

యేసయ్య భూమిని విడిచి వెళ్ళడానికి సిద్ధపడుతున్నప్పుడు, ఆయన రాబోయే పరిశుద్ధాత్మ కొరకు మరియు శిష్యులు పరిశుద్ధాత్మ ద్వారా పొందుకునే శక్తి కొరకు చెప్పారు.

- **అపోస్తులు1:8 అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చు నప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేము లోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును**

యేసయ్య ఈ భూమి మీద పరిచర్య చేసినప్పుడు కలిగియున్న అదే శక్తి మనమును కలిగియున్నాము.

యేసుక్రీస్తు యొక్క  జీవితం గురించి వ్రాసినప్పుడు లూకా గారు **"శక్తి" మరియు "పరిశుద్ధాత్మ"** అని అదే పదాలను ఉపయోగించారు.

- **అపోస్తులు10:38 అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడిం;**

## యేసయ్య ఎందుకు వచ్చారంటే?

❖ **<u>తండ్రిని బయలుపరచడానికి</u>:-**

దైవకుమారుడైన యేసయ్య తండ్రి యొక్క వాస్తవ స్వరూపమై ఉన్నారు.

- **యోహాను10:30 నేనును తండ్రియును ఏకమై యున్నా మని వారితో చెప్పెను.**

- **యోహాను14:6&7 యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు**

**రాడు. మీరు నన్ను ఎరిగియుంటే నాతండ్రిని ఎరిగి యుందురు; ఇప్పటినుండి మీరాయనను ఎరుగుదురు, ఆయనను చూచియున్నారని చెప్పెను.**

యేసయ్య తండ్రియైన దేవుని యొక్క తత్వము యొక్క మూర్తి మంతమై యున్నాడని హెబ్రీ గ్రంధకర్త తెలియచేశాడు.

- **హెబ్రీ1:3 ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును,3 ఆయన తత్వముయొక్క మూర్తి మంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి, దేవ దూతలకంటె ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోక;**

యేసయ్య అదృశ్యమైన దేవుని యొక్క స్వరూపమని పౌలు గారు వ్రాసారు.

- **కొలొస్సయులు1:15 ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.**

యేసయ్య సృష్టి అంతటిలో మొట్టమొదటిగా తండ్రియైన దేవుని స్వరూపంలో జన్మించారు. ఆయన నూతన సృష్టి యొక్క స్వరూపాన్ని అనుగ్రహించుటకు మరల జన్మించెను.

### ❖ తండ్రియైన దేవుని చిత్తం చేయుటకు:-

యేసయ్య ఈ భూమి పైకి వచ్చినప్పుడు, ఆయన తన చిత్తాన్ని తండ్రియైన దేవునికి సమర్పించారు. ఆయన ఈ భూమి పైన నడుస్తూ తండ్రియైన దేవుడు చిత్తాన్ని జరిగించారు.

- **యోహాను6:38 నా ఇష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పర లోకము నుండి దిగివచ్చితిని.**

❖ **సాతాను యొక్క క్రియలను నాశనం చేయుటకు:-**

యేసయ్య పరిచర్య జరిగించిన ప్రతి చోట ఆయన సాతాను యొక్క క్రియలను నాశనం చేసెను. ఆయన భూమి పైన రావటానికి ఇది కూడా ఒక ముఖ్యమైన కారణమని యోహాను చెప్పెను.

- **Iయోహాను3:8అపవాది మొదట నుండి పాపము చేయు చున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి; అపవాది యొక్క క్రియలనులయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను.**

## యేసయ్య – మనకు ప్రత్యామ్నాయము:-

❖ **పాపానికి ప్రాయశ్చిత్తం:-**

ఆదాము మరియు హవ్వ యొక్క పాపము వారిని పాపము సహించలేని దేవునితో ఎడబాటు చేసెను. దేవుడు తాను కలిగి యున్న ప్రేమతో పాపాన్ని చూసి చూడనట్లుగా విడిచి పెట్ట లేదు. ఎందుకంటే ఆయన నీతి కలిగిన న్యాయాధిపతి కూడా అతి పరిశుద్ధుడు మరియు న్యాయాధిపతియైన దేవుడు పాపాన్ని సహించలేదు.

- **ఆదికాండము2:17అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.**

ఆదాము మరియు హవ్వ దేవునితో వారు కలిగియున్న సంబంధాన్ని కోల్పోయారు. వారు పాపం చేసినప్పుడు వారిలో ఉన్న దేవుని ఆత్మ ఇక వారిలో ఉండలేకపోయింది. వారు లేని దానిని వారి పిల్లలకు ఇక ఇవ్వలేరు. వారిలో ఉన్న దేవుని స్వభావం వెళ్ళిపోయి, పాపపు స్వభావం ప్రవేశించింది. ఆదాము యొక్క పాపస్వభావమే అతని తరాలకు కూడా సంక్రమించింది.

- **Iకోరంథీయులు15:22 ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు.**

తండ్రి యొక్క విత్తనం ద్వారా పాపపు స్వభావం ఒక తరము నుండి మరొక తరానికి సంక్రమించింది. ఈ భూమి మీద ఏ రీతిగా తండ్రి మూలముగా జన్మించారు. కాబట్టి అపోస్తులుడైన పౌలు ఈ రీతిగా వ్రాసారు.

- **రోమా 3:23ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అను గ్రహించు మహిమను పొందలేకపోవు చున్నారు.**

పాపము యొక్క ఫలితముగా ఆత్మీయ మరణం సంక్రమించింది. దాని మూలముగా భౌతిక మరణం కూడా సంక్రమించింది.

- **రోమా6:23 ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్య జీవము.**

- **రోమా 5:12 ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసి నందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.**

### ❖ <u>యేసుక్రీస్తు యొక్క పుట్టుక</u>:-

యేసయ్య మనకు ప్రత్యామ్నాయ అవటానికి ఈ భూమి మీద పరిశుద్ధాత్మ మూలములో ఒక కన్యకు జన్మించెను. ఆయన పుట్టుక అసాధారణమైన అద్భుతమైన పుట్టుక. ఆయన పాపపు స్వభావం లేదు. మానవజాతి కోల్పోయిన దేవుని స్వభావం కలిగి యున్నారు.

- **మత్తయి1:20&23అతడుఈసంగతులనుగూర్చిఆలోచించు కొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై దావీదు కుమారుడపైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటక; అని ప్రభువు తన ప్రవక్తద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము.**

## దేవుని ప్రేమ ప్రణాళిక:-

### ❖ <u>మానవజాతి పట్ల దేవుని ప్రణాళిక</u>:-

మానవజాతి పట్ల దేవుడు కలిగిన ప్రణాళిక మనము గ్రహించ లేనిది. యోహాను మరియు పౌలు కూడా దీని కోసం వ్రాసారు.

- **యోహాను3:16దే వుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.**

- **రోమా5:8 అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు;ఎట్లనగామనమింకనుపాపులమై యుండ గానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.**

దేవుడు మానవజాతి పట్ల కలిగియున్న ప్రేమలో ఆయన కుమారుణ్ణి పంపడం కూడా ఇమిడియుంది.

యేసయ్య ఈ భూమి మీద పరిపూర్ణ మానవునిగా జీవించి సర్వ లోక మానవజాతి యొక్క పాపాన్ని ఆయన మీద వేసుకోవాలి.

- **Iపేతురు3:18 ఏలయనగా మనలను దేవునియొద్దకు తెచ్చుటకు, అనీతిమంతులకొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు,**

ఆ యేసయ్య మన స్థానాన్ని తీసుకుని మన శిక్ష యావత్తు ఆయన భరించి మనము ఆయన నీతి అవుటకు ఆయన మన పాపమాయెను. ఆయన మన పాపములను భరించెను. కాబట్టి మనం భరించనవసరంలేదు.

- **IIకోరంథీయులు5:21ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగాచేసెను.**

యేసయ్య మన వ్యాధి రోగాలను మరియు బాధలను భరించాడు. కాబట్టి మనం వాటిని భరించవలసిన అవసరం లేదు.

- **యెషయా53:4** నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడిన వాని గాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి.

పాతనిబంధనలో యోబు గారు రాబోయే విమోచకుడు కోసం ముందుగానే ప్రవచించారు.

- **యోహాను19:25** ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు, క్లోపా భార్యయైన మరియయు, మగ్దలేనే మరియయు యేసు సిలువయొద్ద నిలుచుండిరి.

దావీదు వ్రాసారు,

- **కీర్తనలు19:14** యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నానోటి మాటలునునాహృదయ ధ్యానమును నీ దృష్టికి అంగీకారములగును గాక.

యెషయా రాబోయే విమోచకుడు కోసం మరల మరల వ్రాసారు,

- **యెషయా44:6** ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా వారి విమోచకుడైన సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను మొదటివాడను కడపటివాడను నేను తప్ప ఏ దేవుడును లేడు.

## బానిసత్వం నుండి విడిపించబడ్డాయి:-

పాతనిబంధనలో ఉన్న ఒకవ్యక్తి ఆర్ధికఇబ్బందుల్లో ఉన్నప్పుడు తన మట్టుకు తాను గాని లేదా, తన కుటుంబాన్ని గానీ, బానిసత్వంలోనికి అమ్ముకోవచ్చు. ఆ వ్యక్తి గానీ లేదా వ్యక్తులు గానీ దగ్గర బంధువుల ద్వారా లేదా వారి మట్టుకు వారు తగిన

(విమోచన) క్రయధనాన్ని చెల్లించి విడిపించబడవచ్చు. మరి కొన్ని సందర్భాలలో వారు చేసిన దీర్ఘకాలపు పరిచర్యను బట్టి లేదా క్లిష్ట పరిస్థితులలో కనపరచిన ధైర్యసాహసాలను బట్టి విడిపింప బడవచ్చు.

వాక్యానుసారంగా తిరిగి జన్మించిన వ్యక్తి కూడా, తన యజమానులైన పాపానికి మరియు సాతానికి నిరీక్షణ లేని బానిసలు.

❖ **<u>ఆయన రక్తము ద్వారా</u>:-**

మానవజాతి ఏ విధమైన నశించిపోయే వస్తువుతో కానీ, లేదా వెండి బంగారముతో కానీ లేదా, వారు చేసిన కార్యాలతో విడిపించ బడలేరు. శరీరధారియైన నిత్యుడైన దైవకుమారుని యొక్క రక్తమే వారి యొక్క విమోచన క్రయధనం. ఈ ప్రసస్తమైన రక్తము సమస్త మానవజాతి పాపాన్ని ప్రక్షణన కావించడానికి (శుద్ధిచేయడానికి) ఎంతో శక్తివంతమైనది.

- **I పేతురు 1:18&19 పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బగారములవంటి క్షయ వస్తువుల చేత మీరువిమోచింపబడలేదుగాని; అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱపిల్లవంటి క్రీస్తురక్తముచేత,విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా!**

❖ **<u>విడిపించబడటానికి</u>:-**

విమోచనగ తర్జుమా చేయబడిన గ్రీకు పదము, వెల చెల్లించి, కొనుకొని, విడుదలపరచడం అనే అర్ధాన్ని ఇస్తుంది. ఆయన సృష్టి

కార్యమును బట్టి ఆయన వారమైన మనము విమోచకుని ద్వారా ఖరీదు చేయబడి మరల ఆయన సొత్తు అయ్యాము.

- **యోహాను8:36 కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసినయెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు.**

యేసయ్య మనలను విమోచించడం మాత్రమే కాదు. గానీ ఆయన మనలను స్వతంత్రులనుగా చేశారు. ఆయన తన ప్రసస్తమైన రక్తముతో మనలను విడిపించారు. మనము ఆయన సొత్తు అయి నాము. కాబట్టి, మనలను స్వతంత్రులను చేయుటకు ఆయనకి న్యాయపూర్వకమైన అధికారము ఉన్నది.

## రాజులను గాను, మరియు యాజకులను గాను ఉండుటకు:-

(Agorazo-ఎగొరజో), ఈ పదము విమోచనగా తర్జుమా చేయ బడినది. "సంతకు వెళ్ళి ఖరీదు చేయడం" అని దీని అర్ధం. యేసయ్య మనలను బానిసత్వము నుండి విడిపించి రాజులైన యాజక సమూహముగా ఉండుటకు ఏర్పరచెను.

- **ప్రకటనలు 5:9&10ఆ పెద్దలునీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింప బడినవాడపై నీ రక్తమిచ్చి, ప్రతివంశములోను, ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులనుకొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి; గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాట పాడుదురు.**

❖ **నిత్యత్వము కొరకు:-**

Exagorazo అనే పదము 'విమోచన'గా తర్జుమా చేయబడింది.

- **గలతీయులు3:13ఆత్మనుగూర్చినవాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు, అబ్రాహాము పొందిన ఆశీర్వ చనము క్రీస్తుయేసుద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాపము నుండి విమోచించెను;**

మన బదులుగా యేసయ్య చేసిన విమోచన కార్యమును బట్టి, మనము పాపబానిసత్వం నుండి పరిపూర్ణముగా మరియు సంపూర్ణంగా కొనబడ్డాము. తద్వారా మనమెన్నడు మరల బానిసత్వము సంతకు ఎన్నడు వెళ్ళకుండా ఉండవచ్చు.

రోమా పరిపాలనలో జరిగే బానిసల సంతలో, బానిసను కలిగిన యజమానులు వారిని మరల మరల వేలం వేస్తారు. వీరికి ఇది చాలా బాగా అర్థమవుతుంది.

❖ **ఆయనతో ఏకమై ఉన్నాము:-**

మన రక్షకుడైన యేసుక్రీస్తు మీద విశ్వసముంచిన క్షణములో ఒక అద్భుతం చోటు చేసుకుంది. పరిశుద్ధాత్మ దేవుడు మనలను ఆయనతో ఏకము చేస్తారు. మనము ఏకశరీరమైనాము.

- **Iకొరంథీయులు12:13 &17ఏలాగనగా, యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను,దాసులమైనను,స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి.మనమందరము ఒక్క ఆత్మను**

**పానము చేసినవారమైతిమి. శరీరమంతయు కన్నయితే వినుట ఎక్కడ? అంతయు వినుటయైతే వాసన చూచుట ఎక్కడ?**

యేసయ్య యొక్క విమోచన కార్యము, మనము ఆయనతో పర లోకంలో ఉండుటకు మాత్రమే కాదు. గానీ మనం నీతి మంతులముగా జీవించడానికి మార్గం సరళము చేశారని అపోస్తులుడైన పేతురు గారు వ్రాసారు.

- **Iపేతురు 2:22& 24ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు. మనము పాపముల విషయమై చనిపోయి,నీతివిషయమైజీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి.**

❖ **<u>మన నిమిత్తం పాపమాయెను</u>:-**

క్రీస్తు యొక్క విమోచనకార్యములోఆయనమనబదులుగా (మన నిమిత్తము) పాపమాయెను. కలువరి శిలువలో ఆయన తన ఇష్ట పూర్వకముగా (స్వచిత్తముతో) మన పాపమంతటిని తీసుకోనెను.

- **II కోరింథీయులు5:21 ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతిఅగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగాచేసెను.**

❖ **<u>మన నిమిత్తం శాపమాయెను</u>:-**

పాపము మూలముగా మానవజాతి అంతటి పైన వచ్చిన శాపాన్ని యేసయ్య తన మీద వేసుకోనెను.

- **గలతీయులు3:13 ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు, అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తుయేసుద్వారాఅన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మ శాస్త్రము యొక్క శాపమునుండి విమోచించెను;**

❖ **<u>మన పాపములను భరించెను</u>:-**

కల్వరి శిలువ పైన యేసయ్య "సర్వలోక మానవుల పాపాన్ని మోసుకొనిపోయే గొర్రెపిల్ల అయెను!" ఇక ఎన్నడూ దేవునికి జ్ఞాపకము చేసుకొనకుండా ఆయన మన పాపములనన్నిటిని భూమి యొక్క అగాధ జలములలో ఉంచెను.

- **యోహాను1:29 మరువాడు యోహాను యేసు తనయొద్దకు రాగా చూచిఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱపిల్ల.**

- **కీర్తనలు88:3,6&7 నేను ఆపదలతో నిండియున్నాను నా ప్రాణము పాతాళమునకు సమీపించియున్నది. అగాధమైన గుంటలోను చీకటిగల చోట్లలోను అగాధ జలములలోను నీవు నన్ను పరుండబెట్టి యున్నావు. నీ ఉగ్రత నామీద బరువుగా నున్నది నీ తరంగములన్నియు నన్ను ముంచు చున్నవి. (సెలా.)**

యేసుక్రీస్తు యొక్క మరణము ద్వారా మనము ఆయన ఏకమై యున్నాము.

- **రోమా6:6 ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతోకూడ సిలువవేయ బడెనని యెరుగుదుము.**

❖ **<u>సజీవులమైనాము</u>:-**

మన పాపములనంతటిని భూమి యొక్క అగాధ స్థలములో విడిచిపెట్టి, యేసయ్య మరణము పైన, సమాధిపైన మరియు నరకముపైన విజయ వంతముగా తిరిగి లేచారు. ఆయన ఆది సంభూతుడాయెను. (మృతులలో నుండి యొదట లేచిన వాడాయన)

- **కొలొస్సయులు1:18సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను.**

ఆయన ఆత్మ ద్వారా తిరిగి లేపబడెను. (సజీవుడాయెను)

- **Iపేతురు3:18 ఏలయనగా మనలను దేవునియొద్దకు తెచ్చుటకు, అనీతిమంతులకొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు,**

యేసయ్య సజీవుడైనప్పుడు (లేపబడినప్పుడు) మనము కూడా ఆయనతో పాటు తిరిగి లేపబడ్డాము.

- **ఎఫెసీయులు2:5&6 కృపచేతమీరు రక్షింపబడియున్నారు. క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారముద్వారా**

**అత్యధికమైన తన కృపా మహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచునిమిత్తము,**

యేసయ్య సజీవుడైనప్పుడు ఆయన తండ్రి యొక్క సంపూర్ణ స్వభావము మరియు జీవముతో లేపబడ్డారు. ఆయన మరొకసారి నీతిమంతుడాయెను.

- **రోమా3:26 క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయననుకరుణాధారముగాబయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచునిమిత్తము, తాను నీతి మంతుడును యేసునందు విశ్వాసము గల వానిని నీతి మంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను.**

## ❖ <u>మన నీతిమాయెను</u>:-

మన రక్షణ సమయమప్పుడు యేసుక్రీస్తు యొక్క నీతి మనకు ఆపాదించబడినది. యేసయ్య ఎంత నీతిమంతుడో మనము కూడా అంత నీతిమంతులముగా ఎంచబడ్డాయి.

పౌలు వ్రాసేను,

- **II కోరంథీయులు5:21** ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగాచేసెను.

నీతిమంతులముగా ఎంచబడిన మనము ఇప్పుడు నీతిగా జీవించాలి!

పేతురు వ్రాసేను,

- **Iపేతురు2:24 మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీర మందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి.**

క్రీస్తు యేసులో నూతన సృష్టియైన మనము, ఇక మీదట పాపులముకాదు. గానీ నీతిమంతులముగా ఎంచబడ్డాము!

- **IIకోరంథీయులు5:17 కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;**

ఇక మీదట మనము నేరారోపణ మరియు అపరాధ భావము క్రింద జీవించనవసరం లేదు. మనము నీతిమంతులముగా ఎంచ బడ్డాము. ఇక మీదట పాపాపు స్వభావముతో (ఆలోచనతో) జీవించనవసరం లేదు. మనము నీతి గల మన సాక్షితో జీవించాలి. ఇక మీదట మనము సాతానును మనలను ఓడించుటకు మరియు క్రింద పడద్రోయటానికి అవకాశం ఇవ్వకూడదు.

యేసుక్రీస్తులో దేవుని నీతియైన మనము ఇప్పుడు నేరారోపణ మరియు అపరాధ భావము నుంచి విడిపించబడ్డాము.

- **రోమా8:1** కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్నవారికి ఏ **శిక్షావిధియు లేదు.**

❖ **క్రీస్తు యేసులో మనము నూతన సృష్టి:-**

దేవుడు ఎంత నీతిమంతుడో మన ఆత్మ కూడా అంతే నీతి మంతమైనది. అనుదినము మన ప్రాణము మన శరీరము క్రీస్తు యేసు యొక్క స్వరూపములోనికి రూపాంతరం చెందుతుంది.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు:-

1. **యోహాను 5:24-27 ప్రకారం, యేసయ్య ఈ భూమి పైన ఉన్నప్పుడు ఏ అధికారంతో పరిచర్య చేశారు?**

2. **మనకు ప్రత్యామ్నాయంగా యేసుక్రీస్తు యొక్క విమోచన కార్యాన్ని వివరించండి?**

3. **యేసు క్రీస్తులో మనము దేవుని యొక్క నీతిగా ఎలాగా మార్చబడగలము?**

***

# పాఠం-4

# నూతన సృష్టి యొక్క స్వరూపం

## యేసుక్రీస్తులో:-

అపోస్తులుడైన పౌలు ప్రకారం మన యేసుక్రీస్తును రక్షకుడిగా అంగీకరించిన క్షణములో మనము క్రీస్తు నందు ఉన్నాము. మనము నూతన సృష్టి. మన జీవితములో సమస్తము నూతన మాయెను.

- **IIకోరంథీయులు5:17 కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;**

యేసు క్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించిన క్షణంలోనే పరిశుద్ధాత్మ దేవుడు మనలను తండ్రితో జతపరుస్తాడు. మనం నిత్యము ఆయనతో ఏకమై ఉంటాము.

### ❖ పాతవన్నీ గతించెను:-

మనము యేసుక్రీస్తు నందు ఉన్నప్పుడు పాతవన్నీ గతించిపోతాయి. అంటే ఇంతకు ముందు ఉన్నవి ఇక మీదట ఎన్నటికీ ఉండవు. 'పాతవిగా' చెప్పబడినవన్నివి చని పోయాయి. అదే సమయంలో, నూతన జన్మ ప్రారంభమైంది. క్రొత్త (నూతన) ఆత్మ పురుషుడు తిరిగి జన్మించాడు.

## ❖ **సమస్తము క్రొత్తదాయెను:-**

నూతనంగా జన్మించిన వ్యక్తి ఇక మీదట అతడు (లేదా) ఆమె ఉన్న పురాతన స్థితిలో వారుండరు. ఆ వ్యక్తి ఇక మీదట జీవించరు. ఆ పాత మనిషి చనిపోయాడు. సమస్తము క్రొత్త దాయెను.

మనము అప్పుడే జన్మించిన బిడ్డను ఎవరికైనా చూపించి నప్పుడు వారు 'ఈ బిడ్డ యొక్క గత జీవిత సంగతులు ఏమిటి' అని అడిగితే అవి చాలా ఆశ్చర్యంగా ఉంటుంది.

**'ఈ బిడ్డ ఇప్పుడే జీవించింది, వీరికి ఎటువంటి గతము లేదు'** అని మీరు జవాబు ఇస్తారు.

అదే రీతిగా మనం తిరిగి జన్మించిన అనుభవంలోనికి రాకముందు సాతాను తరుచుగా మన యొద్దకు వచ్చి మన గత జీవిత పాపాలను, అపజయాలను జ్ఞాపకం చేయడానికి వస్తాడు. ఆ పాత గత జీవితము ముగిసిపోయినది. అది ఇక మీదట ఎన్నటికీ లేదు! నూతన సృష్టియైన మనము మన మీద సాతాను నేరారోపణ చేయడానికి మనకి ఎటువంటి గతము లేదు. అందుకనే '**పాతవన్నీ గతించెను సమస్తము క్రొత్తవాయెను**'. అని పౌలు గారు వ్రాస్తారు.

## ❖ **తిరిగి జన్మించుట:-**

యేసయ్యని క్రోదముతో మాట్లాడుతూ నీవు తిరిగి జన్మించాలని చెప్పారు.

➢ **యోహాను3:7 మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు.**

మొదటిగా నీక్రోదము, యేసయ్య తన శరీరం తిరిగి జన్మించుటను గూర్చి ఆయన మాట్లాడుతున్నాడని అను కున్నాడు. అప్పుడు యేసయ్య మానవుని ఆత్మ తిరిగి జన్మించాలని తప్ప శరీరం కాదని స్పష్టముగా వివరించారు.

➢ **యోహాను 5:6 యేసు, వాడు పడియుండుట చూచి, వాడప్పటికి బహుకాలమునుండి ఆ స్థితిలో నున్నాడని యెరిగి స్వస్థపడ గోరుచున్నావా అని వాని నడుగగా;**

## ❖ **<u>నూతనమైన ఆత్మ</u>:-**

మన రక్షణ సమయంలో, మనలో నూతముగా జన్మించిన ఆత్మ పరిపూర్ణమైనది. ఆ తరువాత అది ఎన్నటికీ ఇంకా సంపూర్ణముగా లేదా నీతిమంతముగా అయ్యేను.

మనలో ఉన్న ఆత్మ నిత్యము జీవిస్తుంది. ఈ యొక్క భాగము దేవుని గూర్చి గ్రహింపు కలిగిన భాగము. విశ్వాసి యొక్క ఆత్మ, దేవుదెంత నీతిమంతుడో ఆ ఆత్మ కూడా అంత నీతిమంతముగా ఎంచబడింది. కాబట్టి అది దేవునితో సహవాసం చేయగలదు. ఆ '**బండబారిన రాతి హృదయము**' పోయినది! దేవుడు నూతనమైన మాంసపు హృదయాన్ని యిచ్చారు. ఆ నూతన హృదయము లేతగా సున్నితముగా ప్రేమ కలిగి ఉంటుంది. ఆయన మనకిచ్చిన హృదయము నీతిగా జీవించడానికి ఆశపడుతుంది.

➢ **యెహెజ్కేలు11:19 వారు నా కట్టడలను నా విధులను అనుసరించి గైకొనునట్లు నేను వారి శరీరములలోనుండి**

**రాతిగుండెను తీసివేసి వారికి మాంసపు గుండెను ఇచ్చి, వారికి ఏకమనస్సు కలుగ జేసి వారియందు నూతన ఆత్మ పుట్టింతును.**

మన ఆత్మలు యేసుక్రీస్తు నందు సంపూర్ణంగా ఉన్నది. మన మనస్సును నూతనపరుచుట ద్వారా దేవుడు మన ప్రాణాన్ని తిరిగి సమకూర్చాలని ఆశపడుతున్నారు. దేవుడు మన శరీరాలకు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని అనుగ్రహించాలని కోరుకుంటున్నారు. మన రక్షణ సమయమప్పుడు, మనము నూతన సృష్టిగా మార్చబడ్డాము. మన శరీరం (రక్తము, మాంసము, ఎముకలు) మరియు ప్రాణం (భావోద్రేకాలు, చిత్తము మరియు జ్ఞానము) ఇవన్నీ సంపూర్ణంగా మార్పు చెందలేదు. కానీ మన రక్షణ సమయమప్పుడు మన ఆత్మ పరిపూర్ణముగా, సంపూర్ణముగా నూతనమాయెను.

పౌలు గారు ఫిలిప్పీ సంఘానికి కొన్ని ఆసక్తికరమైన విషయాలను వ్రాసారు. **'నీ సొంత రక్షణను భయముతో మరియు వణుకుతో కొనసాగించుడి'.**

- **ఫిలిప్పీయులు2:12** కాగా నా ప్రియులారా, **మీరెల్ల ప్పుడును విధేయులైయున్న ప్రకారము,నా యెదుట ఉన్నప్పుడు మాత్రమే** గాక మరి యెక్కువగా **నేను మీతో లేని యీ కాలమందును, భయముతోను వణకుతోను మీ సొంతరక్షణను కొనసాగించుకొనుడి.**

రక్షణ ఉచితం కానీ రక్షణ పొందిన క్షణమును మన ఆత్మ యేసు క్రీస్తులో సంపూర్ణమాయెను అని అర్థం చేసుకోనెంత వరకు ఈ వచనము మిగిలిన వచనములకు భిన్నముగా

ఉంటుంది. ఆ క్షణము నుండి మన మనసును మరియు శరీరాన్ని యేసు క్రీస్తు యొక్క స్వరూపములోనికి మార్చ డానికి మన ఆత్మ పరిశుద్ధాత్మతో కలిగి పనిచేస్తుంది. ఇవి అనుదినము మార్చబడుతూ ఉంటాయి. మన రక్షణ, మన మనస్సును మరియు మనశరీరములో పనిచేస్తూ ఉంటుంది.

పౌలు కొనసాగిస్తూ,

- **ఫిలిప్పీయులు2:13 ఎందుకనగా మీరు ఇచ్ఛ యించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే.**

## ❖ <u>ప్రాణము-ధనము –ఆరోగ్యం</u>:-

యేసుక్రీస్తు నందు మన ఆత్మ పురుషుడు ఏమైయున్నాడో అనే ప్రత్యక్షత అనేది తెలుసుకోవడం చాలా ప్రాముఖ్యం. నూతనముగా జన్మించిన మన ఆత్మ దేవుని కండ్లు యెదుట సంపూర్ణముగాను మరియు పరిపూర్ణమైన నీతి కలిగి యున్నది.

ఈ యొక్క ప్రత్యక్షతతో మరియు మన పక్షాన యేసుక్రీస్తు జరిగించిన విమోచన కార్యాన్ని అర్థము చేసుకొనుట ద్వారా మనము మన శరీరంలో మరియు మన ప్రాణములో ఆరోగ్యవంతగా నడవటం (జీవించటం) ప్రారంభిస్తాము.
మన మనస్సు దేవుని యొక్క వాక్యాన్ని చదవడం, వినడం, ధ్యానం చేయడం, నమ్మడం, మాట్లాడటం, మరియు దాని ప్రకారం పనిచేయడం ద్వారా మన ప్రాణం వర్ధిల్లితుంది.

- **రోమా12:2 మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును,అనుకూలమును,సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.**

మన ప్రాణము ఆయన స్వారూప్యములోనికి రూపాంతరం చెందినప్పుడు మనం వర్ధిల్లి, మన శరీరాలు ఆరోగ్యంగా ఉంటాయి. అపోస్తులుడైన యోహాను ఈ విధంగా వ్రాసారు.

- **IIIయోహాను1:2 ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను.**

## దేవుని యొక్క నీతి:-

### ❖ దేవుడు ఎంత నీతిమంతుడు?

దేవుడు ఉనికి యందు మరియు ఆయన మార్గము లన్నింటిలో పరిపూర్ణమైన నీతి గలవారు.

ఆయన నీతి పాపము లేని స్థితి కన్నా లేదా పాపము చేయని సామర్థ్యం కన్నా ఎంతో గొప్పది.

ఆయన అనంతమైన పరిపూర్ణమైన మరియు సంపూర్ణమైన మంచితనము పాపాన్ని చూడలేదు లేదో పాపముతో కలిసి ఉండలేదు.

దేవుడు పాపము చేసే సామర్థ్యం లేనివాడు.

దేవుడు ఆదాము మరియు అవ్వని ప్రేమించినప్పటికి కూడా నీతిగలిగిన దేవుడు ఆదాము మరియు అవ్వ మరియు వారి సంతానము యొక్క పాపాన్ని చూసి చూడనట్లుగా విడిచి పెట్టలేదు.

- **రోమా3:25&26పూర్వముచేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనువరచవలెనని; క్రీస్తుయేసు రక్తము నందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణా ధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాల మందు తన నీతిని కనబరచునిమిత్తము, తాను నీతి మంతుడును యేసునందు విశ్వాసముగల వానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను.**

దేవుని నీతి విశ్వాసము ద్వారా కనపరచబడుతుంది.

- **రోమా1:17 ఎందుకనిన నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంత కంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచ బడుచున్నది.**

## ❖ మన యొక్క నీతి:-

మన యొక క్రియలు ద్వారా మనము నీతిమంతులముగా, తీర్చబడలేము. మానవజాతి యొక్క నీతిని యెషయా ప్రవక్త చక్కగా వివరించారు.

- **యెషయా64:6 మేమందరము అపవిత్రులవంటి వారమైతిమి మా నీతిక్రియలన్నియు మురికిగుడ్డవలె నాయెను మేమందరము ఆకువలె వాడిపోతిమి గాలి వాన కొట్టుకొనిపోవునట్లుగా మా దోషములు మమ్మును కొట్టుకొనిపోయెను**

మనం చేసేదంతా, ఎంత కష్టపడి ప్రయత్నం చేసేటప్పటికీ, ఇవన్నీ దేవుని కండ్ల యెదుట మురికి గుడ్డల్లా ఉంటుంది. మనము నూతన సృష్టిగా మార్చబడక ముందు చేసిన మంచి కార్యములన్నీ మురికి గుడ్డ యొక్క గుంపును పెంచు తుంటుంది.

## ❖ ఆపాదింపబడిన నీతి:-

యేసయ్య కల్వరి శిలువలో చనిపోయినప్పుడు, ఆయన మన దుర్నీతిని మరియు పాపములన్నింటిని తీసుకొని, దానికి బదులుగా ఆయన తన నీతిని మనకు అను గ్రహించారు. ఎంత అద్భుతమైన మార్పిడి ఇది!

మన పాపము ఆయన మీద ఆపాదించబడినది. ఆయన పరిపూర్ణ నీతి మన మీద ఆపాదించబడింది.

మన సొంత రక్షకుడైన యేసు మీద విశ్వాసముంచినప్పుడు, మన ఆత్మ దేవుని యొక్క నీతిగా మార్చబడినది. '**దేవుని యొక్క నీతి**'.

- **రోమా3:22 అదియే సుక్రీస్తు నందలి విశ్వాస మూల మైనదై, నమ్ము వారందరికి కలుగు దేవుని నీతియై యున్నది.**

‘**నమ్మకం**’ అనే పదము, మనకు బదులుగా యేసుక్రీస్తు చేసిన విమోచన కార్యాన్ని విశ్వసించడం మరియు దాని పైన ఆధారపడటం.

మనం తిరిగి జన్మించినప్పుడు, మనం నూతన సృష్టి అయ్యాము మరియు యేసుక్రీస్తులో దేవుని యొక్క నీతి అయ్యమని పౌలు గారు చెప్పారు.

- **IIకోరంథీయులు5:21 ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతిఅగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగాచేసెను.**

మనం దేవుని యొక్క నీతి అయినప్పుడు, మనము ఇక మీదట పాపులము కాము అని మాత్రమే కాదు మరియు మన పాపములన్నీ క్షమించబడినవి. అంత మాత్రమే కాదు గాని మనము దేవుని యొక్క నీతి అయినాము. అంటే మన ఆత్మ దేవుని ఆత్మ అంత నీతిమంతమైనది.

- మనము నీతిమంతులముగా ప్రకటించబడ్డాము.
- మనము దేవుని యొక్క నీతిని పొందుకున్నాము.

## ❖ <u>పాత అవినీతి స్వరూపం</u>:-

మనము దేవుని వలె నీతిమంతులము అనే సత్యాన్ని అంగికరించడం చాలా కష్టం. అనేకమంది బోధకుల చేత విభిన్నమైన బోధలను వినియున్నాము.

అనేకమంది క్రైస్తవులు, క్రీస్తులో ఏమైఉన్నాయో, తెలియక వారి జీవితకాలమంతయు నింద మరియు అపరాధ భావంతో పతనమైన జీవితాన్ని బ్రతుకుతూ ఉంటారు.

మనం దేవుని యొక్క నీతియని విశ్వాసముతో ఒప్పుకొని, అంగీకరించి దాని ప్రకారం జీవించాలి. మనం దేవునిని గూర్చిన గ్రహింపు ఎంత ఎక్కువ గలిగి ఉంటామో అంత ఎక్కువగా నీతి యొక్క గ్రహింపు గలిగి పాపము యొక్క గ్రహింపును కోల్పోతాము.

## ❖ ఇక మీదట పాపులము కాదు:-

మన మట్టుకు మనము **'కృపాద్వారా రక్షింపబడిన పాపులమని ఎన్నడూ తలంచకూడదు'**. మనమిక మీదట పాపులము కాదు! మనము నూతన సృష్టి!

అనేకమంది క్రైస్తవులు వారు పాపులని చెప్పబడ్డారు. కాబట్టి వారికను పాపము చేస్తున్నారు.

వారు పాపమును గూర్చి బోధ వెంబడి బోధ వింటూ ఉన్నారు. వారి ఆలోచనలు ఎప్పుడు పాపము గూర్చియే, వారు నీతిని గూర్చిన ప్రత్యక్షతను పొందుకోలేదు. కాబట్టి పాపము వారి జీవితాల పై ఏలుబడి చేస్తుంది. దేవుని యొక్క నీతిని గూర్చిన ప్రత్యక్షత మనలను నీతిని గూర్చిన గ్రహింపు గలిగిన వారిగా మారుస్తుంది. దేవుడు మనలను ఏ రీతిగా చూస్తున్నాడో, మనం కూడా మన మట్టుకు మనము అదే రీతిగా చూసుకొన వచ్చు. కాబట్టి, ఇక మీదట పాపము శరీరాన్ని పరిపాలన చేయదు. ఇక మీదట అలవాటు ప్రకారము పాపాన్ని అభ్యాసము చేయము.

దేవుడు ఏ రీతిగా పాపాన్ని చూస్తారో మనం కూడా అదే రీతిగా చూస్తాము. దేవుని నీతిని గూర్చిన ప్రత్యక్షత, జ్ఞానము మనం కలిగియుండటం ద్వారా పాపము మనపైన తన ఆకర్షణ శక్తిని కోల్పోతుంది.

## ❖ ఆయన స్వరూపములోనికి మార్చబడుట:-

క్రీస్తు యేసులో నూతన సృష్టియైన మనము దేవుని యొక్క నీతిని గూర్చిన ప్రత్యక్షత జ్ఞానములో నడుస్తూ ఉన్నప్పుడు, మన మనస్సు నూతనపరచబడి రూపాంతరం జరుగుతుంది. ఇది యొక్క ప్రక్రియ. మనం అనుదినము కుమారుడైన దేవుని స్వారూప్యములోనికి రూపాంతరం చెందుతాము.

- **రోమా8:29 ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గల వారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను.**

## ❖ పాపాలను ఒప్పుకోవడం:-

విశ్వాసులమైన మనము ఒకవేళ పాపము చేస్తే ఇక మిగిలిన జీవితమంతా నింద, అపరాధ భావం మరియు ఓటమితో జీవించనవసరం లేదు.

మనం పాపము చేశాము అని గుర్తించిన క్షణమే. మనం మన పాపాన్ని దేవుని యొద్ద ఒప్పుకొని, దానిని విడిచిపెట్టి దేవుని యొక్క క్షమాపణ పొందామనే నిశ్చయత కలిగి ఉండాలి. విశ్వాసముతో ఆయన అనుగ్రహించిన క్షమాపనను పొందు కోవాలి. అప్పుడు మనము అపరాధభావము, నేరారోపణ

నుంచి విడుదల పొందుకోని స్వతంత్రులమై నీతి మంతులముగా జీవించవచ్చు.

- **Iయోహాను1:9 మన పాపములను మనము ఒప్పు కొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.**

ఒప్పుకోవడం అంటే మన పాపాన్ని దేవుని యెదుట అంగికరించడం మనము కూడా దేవుని వలె పాపాన్ని ధ్యానించాలి. మనము దేవునికి ఎంత దగ్గరగా జీవిస్తామో అంత ఎక్కువుగా, నీతిని గూర్చిన ప్రత్యక్షత జ్ఞానం కలిగి విశ్వాసముతో ముందుకు నడుస్తాము, మరియు పాపమును గూర్చి అంత తక్కువగా శోధింపబడతాము.

❖ **<u>తిరిగిలేవడాన్ని నేర్చుకోవడం</u>:-**

మన జీవితాలలో కొన్ని విషయాలలో ఓడిపోయినప్పుడు వెంటనే తిరిగిలేచి నిలబడటం నేర్చుకోవాలి. ఒక బాంక్సర్ (మలయోధుడు) కొట్టబడి క్రిందపడద్రోయబడినప్పుడు, అక్కడే ఉండి విచారణ చెందదు. అదే రీతిగా మనము కూడా పడిపోయిన వెంటనే తిరిగి లేచి నిలువబడి మన ప్రయాణాన్ని కొనసాగించాలి.

మనం పాపము చేసినప్పుడు నింద అపరాధ భావం, ఓటమి వంటి ఆలోచనలకు అవకాశం ఇవ్వకూడదు. దానికి బదులుగా మన పాపాన్ని వెంటనే ఒప్పుకొని, దేవుని యొక్క క్షమాపణని గూర్చిన నిశ్చయత పొందుకోవాలి. విజయము పొందే బాంక్సర్

వలె తిరిగి నిలువబడి, విజయం వైపు మన ప్రయాణాన్ని కొనసాగించాలి.

## ❖ <u>రూపాంతర చెందటం</u>:-

మన ఆత్మలో దేవుని యొక్క నీతి ఉంది గానీ, అనుదినము మన శరీరాన్ని దేవునికి సజీవ బలియాగంగా సమర్పించడం నేర్చుకోవాలి.

- **రోమా12:1 కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొను చున్నాను. ఇట్టి సేవ మీకు యుక్త మైనది.**

మన ఆత్మలో దేవుని యొక్క నీతి కలిగియున్నము. కానీ దేవుని యొక్క వాక్యము ద్వారా అనుదినము మన మనసును నూతనపరచడం ద్వారా మన ప్రాణాన్ని రూపాంతరం పరుచుకోవాలి.

- **రోమా12:2 మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.**

❖ **<u>ధైర్యముగా ఉండాలి</u>:-**

నూతన సృష్టిలో దేవుని యొక్క నీతిని గూర్చి ప్రత్యక్షత ద్వారా మనము ఆయన సింహాసనాన్ని చేరవచ్చు. దేవుడు మన ప్రార్థనను వింటున్నాడని నిశ్చయిత కలిగి ఉంచవచ్చు.

- **రోమా4:16 ఈ హేతువుచేతను ఆ వాగ్దానమును యావత్సం తతికి, అనగా ధర్మశాస్త్రముగలవారికి మాత్రము కాక అబ్రాహామునకున్నట్టి విశ్వాసముగల వారికి కూడ దృఢము కావలెనని, కృప ననుసరించినదై యుండునట్లు, అది విశ్వాస మూలమైనదాయెను.**

మనము ధైర్యము గాను మరియు నిశ్చయతతో దేవుని దగ్గరకి వెళ్ళవచ్చు. ఎందుకంటే దేవుని యొక్క కృప ఆంటే ఏమిటో, మన పక్షం యేసుక్రీస్తు చేసిన కార్యమేమిటో మనకు తెలుసు. మనము క్షమింపబడ్డామని యేసుక్రీస్తు నందు నూతన సృష్టి అని మరియు మనము దేవుని యొక్క నీతి అనియు మనకు తెలుసు.

❖ **<u>సజీవులనుగా ఉండటం</u>:-**

నూతన సృష్టి అయిన మనము మనలో నూతన జీవం కలిగి యున్నాము. మనం కలిగియున్న జీవము స్వయముగా యేసు క్రీస్తు కలిగియున్న అదే జీవము.

- **ఎఫెసీయులు2:4&5 అయినను దేవుడు కరుణా సంపన్నుడైయుండి, మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మన యెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతో**

**కూడ బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడి యున్నారు.**

లోకమర్యాద ప్రకారము, లోకపద్ధతుల ప్రకారము జీవించిన జీవం ఇప్పుడు లేదు. మనలో ఉన్న నూతనమైన అంతరంగ పురుషుడు మనలను సజీవులుగా చేశాడు.

- **ఎఫెసీయులు2:1-3 మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రదికించెను. మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలిసి మనమందరమును శరీరముయొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిమి.**

❖ **<u>నింపబడండి</u>:-**

నూతన సృష్టి అయిన మనము దేవుని యొక్క సంపూర్ణతతో నింపబడి ఉంది. ఆయన ఏమై ఉన్నారో- దానితో నింప బడ్డాము. ఆయన కలిగి ఉన్నా ఐశ్వర్య ధననిధులంతా ఎప్పుడూ మనకి చెందినది.

- **ఎఫెసీయులు 3:19 జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెన నియు ప్రార్థించుచున్నాను.**

నూతన సృష్టిగా మనం ఖాళీగా లేము. దానికి బదులుగా దేవునితో పరిపూర్ణముగా, సంపూర్ణముగా కలిగిఉన్నాము!

దేవుని యొక్క నీతిని గూర్చి ఆకలిదప్పికలతో కొనసాగుతూ ఉన్నప్పుడు, ఆ దేవుని యొక్క నీతి మన ప్రాణ శరీరాలను కూడా నింపుతుంది.

- **మత్తయి5:6 నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారుతృప్తిపరచబడుదురు.**

## ❖ <u>ఆయన ప్రేమను పొందుకోండి</u>:-

దేవుడు మన మీద కోపగించుకొని లేడు! ఆయన మనలను ప్రేమిస్తున్నాడు! మనమింకను దేవునికి శత్రువులముగా ఉన్నప్పటికీ, ఆయన మనలను ప్రేమించాడు. ఈ యొక్క గొప్ప మర్మాన్ని తెలుసుకోవడం ఎంత ఆశీర్వాదకరము.

- **యోహాను15:12-14 నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము, మీరొకని నొకడు ప్రేమించ వలెననుటయే నా ఆజ్ఞ; తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు. నేను మీ కాజ్ఞాపించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు.**

నూతన సృష్టియైన మనము నూతన మాంసపు హృదయముతో దేవుడు అజ్ఞాపించిన దానిని చేయడానికి త్వరపడి ఉంటాము.

❖ **దేవునికి స్నేహితులుగా ఉండటం**:-

దేవుడు మన మీద కోపంగా లేడు కానీ, ఆయన మనలను **"మీరు నా స్నేహితులు"** అని పిలుస్తున్నాడని తెలుసుకోవడం ఎంత గొప్ప సంగతి! ఒకప్పుడు దేవునికి శత్రువులుగా ఉన్న మనము క్రీస్తు యేసు ద్వారా సమాధాన పరచబడ్డాము. ఇప్పుడు మనము ఆయనకు స్నేహితులం, ఆయన మనకి స్నేహితుడు. దేవుని యొక్క స్నేహితులుగా, మనము సమాధానపరిచే పరిచర్యను కలిగి ఉన్నాము. దేవునిని కలుసుకొని, వారు మన వలె దేవుని స్నేహితులవ్వాలి.

❖ **ఆయనతో సమాధానపరచబడుట**:-

నూతన సృష్టి అయిన మనము దేవునితో తిరిగి సమాధాన పరచబడ్డాము.

- **IIకోరంథీయులు5:17-18 కాగా ఎవడైనను క్రీస్తు నందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను; సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తుద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను.**

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు:-

1. నూతన సృష్టిగా ఉండటం అంటే ఏమిటి?

2. దేవుని యొక్క నీతిని వివరించండి?

3. నూతన సృష్టి యొక్క నీతిని వివరించండి?

***

# పాఠము-5

# మన పాత స్వరూపాన్ని బదిలీ చేసుకోవడం

## నిర్ణయం తీసుకోవడం మీ వంతే:-

ఈ యొక్క పాఠాలన్నీ చదువుతుండగా, మనము నిర్ణయం తీసుకొనే పరిస్థితికి వస్తాము. మనం దేవుని వాక్యాన్ని నమ్ముతాము లేదా ఇన్ని సంవత్సరాల ఆచార సంబంధమైన బోధను పట్టుకొని వెళ్లాడుతాము అనే నిర్ణయాన్ని తీసుకోవాలి? అపోస్తులుడైన పౌలు వ్రాసిన ఈ మాటతో మనం అంగీకరిస్తామా!

- **IIకోరంథీయులు5:17 కాగా ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;**

మనలను ఎంతగానో ప్రేమించే మన ప్రియమైన పరలోక తండ్రి మనలను ఏ రీతిగా ఉండుటకు సృజించాడో మరియు మన పక్షనా యేసు క్రీస్తు చేసిన విమోచన కార్యాన్ని మనం చదివి యున్నాం. ఇప్పుడు మనం గ్రహింపు కలిగి, దేవుడు మన కొరకు కలిగియున్న వాటిని పొందడానికి ఒక నిర్ణయం తీసుకోవాలి.

### ❖ <u>మన పాత స్వరూపాన్ని పక్కన బెట్టుట:-</u>

మంచి స్వచిత్తం, స్వరూపం కలిగియుండుట ప్రాముఖ్యమే. దేవుని ఆశీర్వాదాన్ని పొందుకోవడానికి మనం అనర్హుల మని

సాతాను మనలను ఒప్పించడానికి మనం అనుమతించ కూడదు. ఒకవేళ అనుమతీస్తే మనము ఓడిపోయిన జీవితాన్ని జీవించాలి. ఒకవేళ ఓడిపోయిన జీవితాన్ని జీవిస్తే, సాతాను యొక్క చీకటి శక్తులను విజయవంతముగా ఓడించ లేము మరియు ఇతరులకు ప్రభావవంతముగా పరిచర్య చేయలేము.

మనలో అనేకమందికి, పాత పురుషుని కోసం పాత అలవాట్లు కోసం మాట్లాడటం మానివేసి మనసు నూతన పరచుకోవడం ద్వారా నూతనమైన తిరిగి జన్మించిన స్వరూపాన్ని ధరించవచ్చు.

పౌలు గారు ఈ ప్రాచీన పురుషుని విడిచి పెట్టమని చెప్పారు. ఇది మన చిత్తానికి సంబంధించిన కార్యం.

- **ఎఫెసీయులు 4:22&23 కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశవలన చెడి పోవు మీ ప్రాచీనస్వభావమును వదలుకొని; మీ చిత్త వృత్తి యందు నూతనపరచబడినవారై,**

## ❖ <u>నూతన పురుషుని ధరించుకొనుట</u>:-

మన పాత పురుషుని విడిచిపెట్టి, మన మనసును నూతన పరచుకోవాలి. దేవుని వాక్య ప్రత్యక్షత యందు విశ్వాస ముంచుట ద్వారా మన మనసును నూతన పంచుకోవచ్చు. పౌలు గారు ఇదే విషయాన్ని తరువాత వచనంలో తెలియ జేశారు.

- **ఎఫెసీయులు 4:24నీతియు యథార్థమైన భక్తియు గలవారై, దేవుని పోలికగా సృష్టింప బడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను.**

మనము మన పాత పురుషుని, పాత మనిషిని మరియు పాత స్వరూపాన్ని విడిచిపెట్టి దేవుని వాక్యపూ ప్రత్యక్షత ద్వారా మన మనసును నూతన పరచుకొంటుండగా, మన మనసును నూతన పర్చుకుంటున్నాం (నవీన పురుషుని ధరించుకొంటున్నారు).

ఇక నూతన పురుషుడు పంచేంద్రియాలు గ్రహించే వాటి పైన తన్ను తాను నియంత్రించుకోడు. నూతన సృష్టి విశ్వాస మండలములో జీవిస్తుంది. ఈ నూతన సృష్టి అతడు లేక ఆమె దేవుని చిత్తానుసారంగా, ఆయన నీతి మరియు పరిశుద్ధతల యందు సృజించబడిందని జ్ఞానాన్ని మరియు గ్రహింపును కలిగియుంటారు.

నూతన సృష్టి ఎప్పుడు తమ మట్టుకు తాము ఎప్పుడు పాపులుగా చూసుకోరు. వారి ఆత్మ దేవుని యందు నీతివంతమైనదని వారికి తెలుసు. వారు అనుదిన జీవిత ప్రయాణంలో (నడకలో) వారి ప్రాణము శరీరము దేవుని కుమారుడై యేసుక్రీస్తు స్వారూప్యములోనికి అభ్యాసకరమైన మరియు ప్రయోగ శీలకమైన పరిశుద్ధతతో మరియు నీతితో రూపాంతరం చెందుతుంది.

❖ <u>పాత దుర్గాలు</u>:-

మనం పెరిగే కొద్ది, సాతాను వివిధమైన దుర్గాలను, మన మనస్సు మీద పెడతాడు. చిన్న వయస్సులో మనం కొన్ని విషయాలు చేయలేమని చెప్పారు. కాబట్టి పెద్దవాలైనప్పటికీ వాటిని మనం చేయలేమనే ఆలోచనలోనే ఉంటాము. దీర్ఘకాలము నీ మీద పలకబడిన చెడ్డ మాటలు, ఇప్పుడు బలమైన దుర్గాలుగా మారాయి. నీవు వాటిని విరగగొట్టాలి.

❖ <u>అర్హత లేని స్థితి</u>:-

**“నీవు ఆ పని చేయవద్దు, మీ అన్నయ్య దాని సంగతి చూస్తాడు”** అని చెప్పినప్పుడు **“బహుశా ఆ పనికి మీ అన్నలాగా నీకు సామర్థ్యము లేదని నీవు అనుకుంటావు”.**

❖ <u>ఆత్మన్యూనత భావం</u>:-

**‘ఇది నీకెందుకు ఇంత పెద్ద సమస్యగా ఉంటుందో నాకు తెలియదు. తరగతిలో ఏ విద్యార్థికి దీనితో ఇబ్బంది లేదు’** అని ఒక ఉపాధ్యాయురాలు చెప్పి ఉండవచ్చు. వెంటనే నీవు **‘నేను మిగిలిన వారంతా తెలివైన వాడిని కానేమో’** అని నీవు అనుకోవచ్చు.

**గతానుగతికత్వము(ఇతరులు నీ కోసం చెప్పే విషయాన్ని అధికంగా నమ్మటం):-**

మన యొక్క కుటుంబ నేపథ్యము బట్టి లేదా మనమట్టుకు మనము ఇతరులతో పోల్చుకొని, కొన్ని విషయాలను బట్టి ఇతరులు మనం కోసం చెప్పిన మాటలను అధికంగా

నమ్మటం. ఈ సామాన్యమైన విషయాలే మన జీవితంలో ముందుకు వెళ్ళకుండా ఆటంకపరుస్తాయి.

నీకు ఎర్ర జుట్టు రంగు ఉందా, నీవు విన్నావో లేదా 'ఎర్రజుట్టు ఉన్న వాళ్ళు త్వరగా కోపపడతారు (తొందరగా కోప పడతారు).

మా అమ్మ ఎప్పుడూ కంగారు పడుతూ ఉండేది, కాబట్టి నేను కూడా ఇంతే.

మనము అనేకసార్లు మన నేపాధ్యాలను గురించి లేదా మన జాతి ప్రజల కొరకు అనేకమైన విషయాలను వింటూ వాటినే నమ్ముచూ, పెరుగుతూ వచ్చాము. మన చుట్టూ ఉన్న వారి యొక్క మంచి లక్షణాలతో మనల్ని మనం పోల్చుకోలేము. 'పాకిస్థానోడు ఎప్పుడు.......? పలానా ఊరివాళ్లు ఎప్పుడు........?'

ఈ నూతన సృష్టి యొక్క ప్రత్యక్షత మనలను ఎప్పుడు న్యూనత భావము, సరిపోము అనే ఆలోచన నుంచి దూరం చేస్తుంది. ఇది మన గత జీవితాలలో ఒక నీడగా మారి పోయింది.

❖ **<u>ముందుగానే ఊహించడం</u>:-**

నూతన సృష్టి యొక్క ప్రత్యక్షత జ్ఞానము మనలను ముందుగా ఊహించే స్థితి నుంచి విడుదల చేస్తుంది. మన చుట్టూ ఉండే ప్రతి విశ్వాసిని కూడా యేసుక్రీస్తు నందు నూతన సృష్టి గానే మనము చూస్తాము. పౌలు గారు నూతన సృష్టి కొరకు ఈ సత్యాన్ని వ్రాసారు.

- **IIకొరంథీయులు5:16** కావున ఇకమీదట మేము శరీరరీతిగా ఎవనినైనను ఎరుగము; మేము క్రీస్తును శరీరరీతిగా ఎరిగియుండినను ఇకమీదట ఆయనను ఆలాగు ఎరుగము.

- **గలతీయులు3:26-28** యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసమువలనదేవునికుమారులై యున్నారు. క్రీస్తు లోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు.

యేసుక్రీస్తుని సొంత రక్షకుని క్రింద అంగీకరించినప్పుడు, మనము మతమైన కుటుంబములో, మరియు దేవుని కుటుంబములో తిరిగి జన్మించాము. మనము గత జీవితంలో ఉన్న బలమైన దుర్గాలను అనుమతించకూడదు. ప్రతి విశ్వసి నూతనమైన సృష్టియని మరియు ప్రతి అవిశ్వాసి నూతన సృష్టి అవుటకు సామర్ధ్యం కలిగి ఉన్నాడని తెలుసు కోవాలి.

మన మట్టుకు మనము మరియు ఇతర విశ్వాసులను కూడా దేవుడు మనలను చూసే విధానంలోనే చూడాలి. మనము నూతనంగా తిరిగి జన్మించిన ఆత్మలము కాబట్టి ఇక మీదట మునుపటి జాతి లేదా వర్గానికి చెందిన వారము కాదు. మనం ఒక నూతనమైన కుటుంబంలో, దేవుని యొక్క కుటుంబంలో తిరిగి జన్మించాము. ఇక మీదట

మనము మరొక వ్యక్తిని వారి యొక్క రంగు బట్టి లేదా జాతి బట్టి పిలువము. మన మట్టుకు మరియు ఇతరులను కూడా యేసుక్రీస్తు నందు జన్మించిన నూతన స్వరూపముగానే భావిస్తాము.

## ❖ బలమైన దుర్గాలను పడద్రోయుట:-

సాతాను మన యొక్క పూర్వపు ఆలోచనలను, న్యూనత భావాన్ని నేను పనికి రాను. ఇటువంటి వాటితో బంధిస్తాడు. ఇటువంటి బలమైన మార్గాలను నాశనం చేయడానికి ఇదే సరియైన సమయం.

## ❖ వాటిని నాశనం చేయండి:-

ఈ యొక్క పాఠాన్ని మీరు చదువుతున్నప్పుడు, దేవుడు మీ మనసులో ఉన్న బలమైన దుర్గాలను బయలుపరిస్తే, ఇప్పుడే విరగగొట్టండి. ఈ మాటలను విశ్వాసముతో బిగ్గరగా చెప్పండి. సాతానా, నేను నిన్ను యేసు నామములో బంధిస్తూ ఉన్నా, ఇప్పుడే యేసు నామములో ఈ బలమైన దుర్గాన్ని (వారి పేరును ఉచ్చరించండి) పడద్రోయుచున్న నేను దానిని ఇక మీదట అనుమతించను. నేనే ఏమై ఉన్నానో అనే దానికి, దేవుని వాక్య ప్రత్యక్షతకు వ్యతిరేకంగా వస్తున్న ఆలోచనను, ఊహలను నేను బంధిస్తున్నాను. యేసుక్రీస్తులో నూతన సృష్టియైన నేను ఏమైయున్నానో, ఏమి చేయగలనో మరియు ఏమి కలిగి ఉన్నానో అని వాక్యం చెబుతుందో, నేను ఆ ప్రకారమే ఉంటాను. వీటిని వ్యతిరేకిస్తున్నా, ప్రతి ఊహ మరియు తలంపులను

నజరేయుడైనే యేసు నామంలో బంధిస్తున్నాం. యేసు నామంలో అడిగి పొందుకోనియున్నాము. తండ్రి ఆమెన్!

పాత ఆలోచన అలవాట్లను లేదా వ్యతిరేక ఆలోచనలను (విషయాలను) మాట్లాడే అలవాట్లను విరగగొట్టడానికి సమయం పడుతుంది. అయనప్పటికీ ఈ ఆలోచన ని మనస్సులోనికి వచ్చిన ప్రతిసారి వాటిని తృణీకరించు, వాటిని క్రిందికి పడద్రోయు మరియు దేవుని వాక్యం నూతన సృష్టి కొరకు ఏమి బయలుపరుస్తుందో వాటిని పలుకుతూ విశ్వాసముతో ముందుకు కొనసాగిపో, ఇలా చేయడం ద్వారా, ఈ అలవాటు త్వరగా విరగగొట్టబడి నీవు త్వరగా విడుదల పొందుతావు.

నేను నూతన సృష్టి అని దేవుని వాక్యం చెబుతుంది. నేను దేవుని కుటుంబానికి చెందినవాడు. పాతవన్నీ గతించెను. యేసుక్రీస్తు నందు నేను నూతనమైన వ్యక్తిని, మనము ఈ రీతిగా ఆలోచిస్తూ, మాట్లాడాలి.

### ❖ <u>శాపాలను విరగగొట్టుట</u>:-

పితరుల అపరాధము వలన గాని, తల్లిదండ్రుల అపరాధము వలన గానీ (లేదా) మన స్వయంకృత అపరాధము వల్ల గానీ లేదా మనం నోటి మాట వల్ల గానీ సాతాను వీజయవంతంగా శాపాన్ని ఉంచాడు. ఉదాహరణకు ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకొని చనిపోతే, ఆ కుటుంబము పైన ఆత్మహత్య అనే ఆత్మ ఏలుబడి చేస్తూ ఉంటుంది. యేసు నామంలో దానిని విరగగోట్టేంత వరకు ఆ శాపం ఏలుబడి చేస్తూ ఉంటుంది. ఒక

వ్యక్తి హత్య చేస్తే,ఆ వ్యక్తి యొక్క కుటుంబము పై మరియు తరతరాలు ఏలుబడి చేస్తుంది.

ఇవి వంశపారంపర్యంగా లేదా ఆత్మల ద్వారా సంక్రమించినవి. మన శరీరాలకు కొన్ని రోగాలు వాటంతట అవే వచ్చి దాడి చేయడానికి ఇవి ద్వారాలు తెరుస్తాయి. కొన్ని కుటుంబాలలో గుండెపోటుతో అనేక మంది ఇబ్బంది పడతారు. మరికొన్ని కుటుంబాలలో స్త్రీలందరూ క్యాన్సర్ తో చనిపోతారు.

వంశపారంపర్యంగా వస్తున్న శాపం విరగగొట్టడం మన మనసు పైన ఏలుబడి చేస్తున్న బలమైన దుర్గాన్ని విరగ గొట్టుటంత సులువు. ఈ ప్రార్ధన నాతో చెప్పండి. సాతానా, యేసు నామంలో నేను నిన్ను బంధిస్తున్నా, నా మీద యేలు బడి చేస్తున్న ఈ శాపాలను యేసునామంలో విరుగగొడు తున్న, ప్రతి విధమైన వంశపారంపర్య శాపాన్ని మరియు పితరులు నుండి సంక్రమిస్తున్న దురాత్మలను నా జీవితం పై ఏలుబాటు చేస్తున్న వాటిన్నంటిని యేసు నామంలో విరుగ గొడుతున్నా, నేనొక నూతన సృష్టి! నేను దేవుని యొక్క బిడ్డను! నేను దేవుని కుటుంబములో సభ్యునని! దేవుని కుటుంబము పైన ఎటువంటి శాపము గానీ, రోగము గానీ, బంధకము గానీ ఏలుబాటు చేయదు! ఆమెన్!

నీ మీద శాపము గానీ, బంధకము కానీ రోగపు లక్షణాలు కానీ నిన్ను సమీపిస్తే, వాటిని యేసు నామములో గర్ధించు. ఒకవేళ వాటిని ఇప్పటికే నీవు అంగీకరించి ఉంటే వెంటనే దేవుని వాక్యం నీ విడుదల కొరకు ఏమని ప్రకటిస్తుందో వాటిని విశ్వాసముతో ఒప్పుకో!

❖ **<u>నీ పాత స్వరూపాన్ని మార్చివేయు</u>:-**

మన పాత స్వరూపాన్ని కొనసాగిస్తూ, పట్టుకొని వేలాడటం పాపం. అపోస్తులుడైన పౌలు గారు చెప్పిన ఈ వ్యక్తుల వలె మనం ఉండకూడదు.

- **రోమా1:21-22 మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచ లేదు, కృతజ్ఞతా స్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదముల యందు వ్యర్థులైరి. వారి అవివేకహృదయము అంధ కారమయమాయెను; తాము జ్ఞానులమని చెప్పు కొనుచు బుద్ధిహీనులైరి.**

మనమేమై ఉన్నమో అది దేవుడు చెప్పిన విధంగానే ఉండాలి. వీటినన్నింటి నుంచి మనలను విడిపించుటకు యేసుక్రీస్తు చనిపోయారు. కాబట్టి, వాటిని పట్టుకొని వేలాడుట ఆయనను అవమానపరచుట.

❖ **<u>న్యూనత భావం</u>:-**

అనేకమంది విశ్వాసులు వారి సామర్థ్యం పైన అభద్రత భావం కలిగి ఉంటారు. వారు అపజయము యొక్క భయమనే పక్ష వాయువుతో బాధపడుతున్నారు. దేవుని వాక్యం ఈ రీతిగా చెబుతుంది.

- **ఫిలిప్పీయులు4:13 నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను.**

- **IIతిమోతి1:7 దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు.**

'నన్ను బలపరచు యేసుక్రీస్తులో నేను అన్నీ చేయగలను'. దేవుడు నాకు శక్తి, ప్రేమయు మరియు ఇంద్రియ నిగ్రహము గల ఆత్మను ఇచ్చేనని నాకు తెలుసు. ఈ మాటలను నిత్యము విశ్వాసముతో ఒప్పుకోవాలి.

❖ **బాహ్యముగా కనబడేది:-**

**'నేను చాలా లావుగా ఉన్నాను', 'నేను చాలా సన్నగా ఉన్నాను', 'నా జుట్టు వేరే రంగులో ఉంటే బాగుండేది', 'నేను ఇంత నిటారుగా ఉండకపోతే బాగుండేదేమో'** అనేక మంది వారు కనబడే తిరుబడి, అభద్రతా భావంతో నిండుకొని ఈ రీతిగా ఆలోచిస్తూ పలుకుతారు. వారి యొక్క బాహ్య స్వరూపమును బట్టి వారు స్వీయచేతన చెంది, సిగ్గుపడుతూ అసహనానికి లోనౌతారు. దాదాపు సినీతారాలందరూ వారిలో ఏదొక విషయం మార్చుకోవాలని అనుకుంటారని ఒక నివేదిక తెలియజేసింది.

మన సమాజంలో బాహ్యస్వరూపం పై మిక్కిలి ప్రాముఖ్యతను ఇస్తారు. కానీ, మనము దేవుని స్వరూపములో సృజించబడిన జీవించే ఆత్మలమని దేవుని వాక్యం చెబుతుంది. మనము దేవుని వలె కనబడుటకు సృజించబడ్డాము. మన నిజమైన అందము. అంతరంగ పురుషుడిలో, నిజమైన జీవిలో లోపలుండే మన ఆత్మకే

ఉంటుంది. మనము తలను పైకెత్తినప్పుడు మనలో ఉన్న క్రీస్తు మహిమ మన ముఖముల ద్వారా ప్రకాశించాలి.

సమూయేలు ప్రవక్త మరొక రాజును అభిషేకించుటకు బెత్లెహేములో ఉన్న యోషయా ఇంటికి వచ్చెను. అతడు పెద్దకుమారుని సౌందర్యము చూసి, సమాజంలో అతనికి ఉన్న ఘనతను చూసి ఇతడే దేవుని చేత నియమించబడిన రాజు అని అనుకొనెను. గానీ,వెంటనే దేవుడు అతనిని నియత్రించెను.

- **Iసమూయేలు16:7 అయితే యెహోవాసమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను అతని రూపమును అతని యెత్తును లక్ష్యపెట్టకుము, మనుష్యులు లక్ష్యపెట్టు వాటిని యెహోవా లక్ష్యపెట్టడు; నేను అతని త్రోసివేసి యున్నాను. మనుష్యులు పైరూపమును లక్ష్య పెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్య పెట్టును.**

## ❖ విద్యాభ్యాసం లేకుండా:-

అనేక మంది విద్యను అభ్యసించలేదు. కాబట్టి అభద్రతా భావానికి గురియావుతుంటారు. క్రీస్తు యేసు నందు ఉన్న బుద్ధి మరియు జ్ఞాన నిధిని మనం కలిగియున్నామని దేవుని వాక్యం చెబుతుంది. దేవుని వాక్యం తెలుసు కొనుటయే నిజమైన జ్ఞానము.

- **కొలొస్సయులు2:2-3నేను ఎంతగా పోరాడుచున్నానో మీరు తెలిసికొనగోరు చున్నాను. వారు ప్రేమయందు అతుకబడి, సంపూర్ణ గ్రహింపుయొక్క సకలైశ్వర్యము కలిగినవారై, దేవుని మర్మమైయున్న క్రీస్తును, స్పష్టముగా తెలిసికొన్నవారై, తమ హృదయములలో ఆదరణ పొందవలెనని వారందరి కొరకు పోరాడు చున్నాను.బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయన యందే గుప్తములైయున్నవి.**

- **<u>తృణీకరించబడిన స్వభావం</u>:-**

ఈనాడు అనేక మంది విశ్వాసులు తృణీకరించబడిన స్వభావముతో, ప్రాణములో అనేక లోతైన భావోద్రేక గాయాలను కలిగియున్నారు. కానీ దేవుడు ఏమని చెబుతున్నాడు అంటే,

- **ఎఫెసీయులు1:5-7 తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున,యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై,మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధుల ముును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమో చనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగి యున్నది.**

మనము దేవుని చేత 'ప్రియమైన వారీగా' అంగీకరించ బడ్డాము, కాబట్టి తృణీకరణ భావాన్ని మనలోనికి రానివ్వ కూడదు. యేసుక్రీస్తు నందు మనం అంగీకరించబడ్డామనే విషయంలో జ్ఞానము గలిగి నిశ్చయతతో ఉండాలి.

తండ్రియైన దేవుడు ఆయన కుమారుడైన యేసు క్రీస్తును ఎటువంటి ప్రేమతో అంగీకరించాడో, మనలను కూడా అంతే ప్రేమతో అంగీకరిస్తున్నాడు. మనము తృణీకరించబడే ఆలోచనలను ప్రక్కన బెట్టి దేవుని వాక్యాన్ని ఎంతగా చదివి ధ్యానించాలి అంటే, ఆయన మనలను అంగీకరించారని సంపూర్ణ నిశ్చయత మనకు కలిగేంత వరకు దేవుని వాక్యాన్ని చదివి ధ్యానించాలి. దేవుడు మనలను అంగీకరించాడు. కాబట్టి మనలను మనం అంగీకరించు కోగలము.

❖ **<u>అవాస్తవపు తగ్గింపు</u>:-**

దీర్ఘకాలపు ప్రయాణంలో తగ్గింపు స్వభావం అనుకొనే ఆత్మీయ గర్వాన్ని పెంచుకున్నారు.

**'కృప చేత రక్షించబడిన బీదపాపిని నేను'**, **'నీ చేతితో నన్ను పట్టుకో'**. ఇలాంటి పాటలన్నీ మనం పాడుతూ ఉంటాము. ఇది సత్యము కాదు. ఒకసారి రక్షించబడిన తరువాత మరి ఎన్నడూ పాపులము కాదు. ఒకసారి దేవుడు మన చేయి పట్టుకున్న తరువాత ఆయన దానిని ఎన్నటికీ విడిచి పెట్టాడు.

అనేకసార్లు మన ప్రార్ధనలలో పాటలలో '**దుమ్మును ధూళిని అయిన నన్ను, పురుగునైన నన్ను**' అని ప్రార్ధన చేస్తుంటాము. ఇది దేవుని వాక్యానికి విరుద్ధం.

- ❖ దేవుడు ఈ విధంగా మనలను చూడటం లేదు!
- ❖ మనము మట్టి పురుగులము కాదు. మనము నూతన సృష్టి!
- ❖ మనము క్రీస్తు యేసు నందున్నాము!
- ❖ మనము యేసుక్రీస్తు యొక్క స్వారూప్యములోనికి మార్పు చెందుతున్నాం!

ఒక అవాస్తవపు స్వరూపమన్నది మన జీవితాన్ని గర్వం కలిగి ఉన్నట్లు గానే ఓడిస్తుంది.

మనము పనికిరాము అనే ఆలోచన చూడటానికి తగ్గింపు స్వభావం గానే కనబడుతుంది. గానీ, అవి మన జీవితంలో ఓడిపోవడానికి బలమైన దుర్గాలను స్థాపించి యేసుక్రీస్తు నందున్న మన సంపూర్ణ సామర్ధ్యాన్ని గుర్తించకుండా చేస్తుంది.

## ❖ <u>వాస్తవపు తగ్గింపు</u>:-

దేవుని యొక్క కృపను గుర్తించడం ద్వారా వాస్తవమైన తగ్గింపు కలుగుతుంది. మునుపటి రోజుల్లో మణమింకను దేవునికి శత్రువులమై ఉండగా, ఆయన ప్రేమకు పాత్రులము. కానప్పటికీ, దేవుడు మనలను ఉద్దేశించిన ప్రకారము మనముండుటకు ఆయన మనలను విడిపించాడు.

దేవుడు ఎంత మంచివాడు అని ఆలోచించడమే నిజమైన తగ్గింపు. ఆయన మహా అద్భుతమైన కృప కనికరమును బట్టి ఆయన ఏమైయున్నాడు మరియు మనమాయ ద్వారా ఏమి చేయగలమో అని తెలుసుకోవడమే నిజమైన తగ్గింపు. మనమేమై ఉన్నమో, అంతకంటే ఎక్కువ ఆలోచించడం కాదు గానీ, అదే రీతిగా మనమేమై ఉన్నాము. అంతకన్నా తక్కువ మనము ఆలోచించకూడదు. మనమట్టుకు మనము యేసుక్రీస్తు వలె ఉంటూ, ఆయన చేసిన కార్యాలను చెయాలంటే మనము నేను చేయలేను అని పాత పనికిరాని పాత స్వభావాన్ని విడిచిపెట్టి యేసుక్రీస్తు నందు నేను నూతనమైన వ్యక్తిని అనే స్వభావం కలిగి ఉండాలి.

## బానిస స్వరూపాన్ని (స్వభావాన్ని) మార్చుకోవడం:-

అనేక మంది తమ మట్టుకు తాము బానిసలమని ఆలోచన కలిగి ఉంటారు. తమ మట్టుకు తాము బానిస వలె దారిద్ర్యములో జీవిస్తూ ఉంటారు. వారు దేవుని యొక్క ఆశీర్వదాన్ని మరియు సమృద్ధిని పొందుకుంటారని ఎన్నడూ ఊహించారు. వారు తమ మట్టుకు తాము రాజు యొక్క పిల్లలుగా ఎన్నడు ఊహించుకోరు.

### ❖ ఇశ్రాయేలియులే దానికి ఉదాహరణ:-

ఐగుప్తులో ఉన్న ఇశ్రాయేలు ప్రజలకి 430 సంవత్సరాలు బానిసత్వము తప్ప మరి ఏమి తెలియదు. దేవుని చేత విమోచింపబడిన కుమారులు మరియు కుమరైలు. ఆయన

యొక్క నిబంధన జనాంగముగా, వారు ఏమై ఉన్నారో అన్న ప్రత్యక్షతను పొందుకోవాలి.

❖ <u>వెండి మరియు బంగారం</u>:-

బానిసత్వపు ఆలోచన నుంచి విమోచించబడిన నూతన సృష్టి యొక్క పిల్లల యొక్క స్వీయ స్వరూపాన్ని సదేవుడు మార్చాలని అనుకున్నాడు. అందుకనే దేవుడు ఇశ్రాయేలీ యులను, ఐగుప్తీయులను వెండి బంగారములను మరియు ప్రశస్తమైన వస్తువులను అడగమని చెప్పాడు.

ఆ వెండి బంగారములను పెట్టెలో పెట్టేడాయమని చెప్పలేదు. గానీ వాటిని వారి యొక్క కుమారులు, కుమార్తెల పైన పెట్టమని చెప్పాడు.

- **నిర్గమకాండము3:21-22 జనుల యెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెదను గనుక మీరు వెళ్లునప్పుడు వట్టిచేతులతో వెళ్లరు. ప్రతి స్త్రీయు తన పొరుగుదానిని తన యింటనుండు దానిని వెండి నగలను బంగారునగలను వస్త్రములను ఇమ్మని అడిగి తీసికొని, మీరు వాటిని మీ కుమారులకును మీ కుమార్తెలకును ధరింపచేసి ఐగుప్తీయులను దోచుకొందురనెను.**

దేవుని చేత ఎన్నుకోబడ్డ, ప్రజలు ఇశ్రాయేలీయులు – ఐగుప్త నుండి బానిసత్వపు వస్త్రలతో రాలేదు. గానీ వెండి, బంగారము గొప్ప సంపద మరియు శ్రేష్టమైన వస్తువులను ధరించుకొని వాగ్ధాన భూమికి ప్రయనమవుతున్నప్పుడు,

వారి ప్రయాణంలో బట్టలు గానీ (లేదా) చెప్పులు కానీ నలిగిపోతాయి (లేదా) చిరిగిపోలేదు.

దేవుడు వారి యొక్క పాత స్వరూపాన్ని మారుస్తూ ఉన్నాడు. వారి యొక్క పాతస్వరూపాన్ని తామే స్వయముగా విరగగొట్టుకొనేటట్లు చేస్తున్నాడు.

❖ <u>అధికముగా</u>:-

ప్రత్యక్ష గుడారము కట్టవలసిన సమయం వచ్చినప్పుడు వాళ్ళ దగ్గర ఎంత వెండి బంగారం ఉందంటే వారు దేవునికి చాలా వెండి, బంగారాన్ని కానుకగా యిచ్చారు. అప్పుడు పనిచేసే వారు మోషేతో ప్రజలని తీసుకురావడం ఆపమని కోరారు.

- **నిర్గమకాండము36:5-7 మోషేతో చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించిన పని విషయమైన సేవకొరకు ప్రజలు కావలసిన దానికంటె బహువిస్తారము తీసికొని వచ్చుచున్నారని చెప్పగా; మోషే పరిశుద్ధ స్థలమునకు ఏ పురుషుడైనను ఏ స్త్రీయైనను ఇక మీదట ఏ అర్పణనైనను తేవద్దని ఆజ్ఞాపించెను గనుక పాళె మందంతటను ఆ మాట చాటించిరి; ఆ పని అంతయు చేయునట్లు దానికొరకు వారు తెచ్చిన సామగ్రి చాలినది, అది అత్యధికమైనది. గనుక ప్రజలు తీసికొనివచ్చుట మానిరి.**

దేవుడు ఇశ్రాయేలీయుల యొక్క ఆలోచనలను ఏ విధంగా మార్చాడో, అదే విధంగా మన పాత దారిద్రపు మరియు పాప

బానిసత్వపు ఆలోచనను మార్చివేసి, మనము రక్షణ ఆనందాన్ని అనుభవించాలని కోరుతున్నాడు.

❖ **ఊహలను పడద్రోయడం:-**

దేవునికి ఎంతో అయిష్టముగా ఉండే పాత స్వీయస్వభావము నుంచి దూరమవ్వడం ఏలాగా? న్యూనత భాగం, అభద్రతా భావం, సరిపోను, పనికి రాని,దూషణ మరియు నేరారోపణ స్వభావం నుంచి ఏలాగు విడిపించగలను?

మన జీవితంలో ఏలుబడి చేస్తున్న ఈ ఆలోచనల నుండి మరియు ఊహాలను ఏ రీతిగా వ్యవహరించాలి.

దేవుని వాక్యం దీనికి సమాధానం చెబుతుంది.

- **IIకోరింథీయులు 10:5మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి;**

ఊహాలన్నీ మెదడులో ఉంటాయి. మనం మన మనసులను నియంత్రించుకొని దేవుని వాక్యానికి విరోధముగా ఉన్న ప్రతి ఆలోచనను బయటకు పారద్రోలివేయాలి.

యుద్ధం అనేది మన మనస్సులో- మన ప్రాణములో, మన చిత్తములో మరియు భావోద్రేగములో జరుగుతూ ఉంది. ఈ ప్రాంతంలో జరిగే యుద్ధములో మనము జయిస్తామా (లేదా) ఓడిపోతామా అనేది విషయం కాదు. మన మనసును దేవుని వాక్యముతో నూతన పరచుకోవాలి.

ప్రతి ఆలోచనను చెరపట్టి యేసు క్రీస్తునకు స్వాధీనపరచాలి. క్రీస్తు యేసులో మనము ఏమై ఉన్నమో అనే జ్ఞానానికి మన ప్రతి ఆలోచనను లోబరిచి, విధేయతను కనుపరచాలి.

❖ <u>పాములలే</u>:-

ఒక చెట్టు మీద నుండి విషపూరితమైన సర్పము పడి మన చేతిని చుట్టూ వేసి, దాని కోరలను మనలోనికి దింపుతూ ఉన్నప్పుడు మనము ఆలాచూస్తూ నిలబడము గానీ, వెంటనే మన చేతిని వీలైనంత వేగముగా పైకి క్రిందకి జాడిస్తాము.

ఇది వెనువెంటనే చాలా శక్తివంతముగా బలముతో చేసే పని. అది మనలను కాటు వేసే ముందే మనము దానిని వెదిలిస్తాము.

అదే రీతిగా మన పాత మనిషిని గూర్చిన స్వభావాన్ని, ఆలోచనను మరియు ఉదాహరణను పడద్రోయాలి. “ఈ ఆలోచనను యేసు నామంలో తృణీకరిస్తున్నాను” అని బిగ్గరగా చెప్పాలి. ‘నీవిపనిచేయలేవు, నీకు సిగ్గుపడే స్వభావం చాలా ఎక్కువ అని మన పాత మనస్సు చెబుతూ ఉంటే వెంటనే మనము ‘యేసు నామంలో ఈ ఆలోచనను తృణీకరిస్తున్నాను’. ‘నన్ను బలపరచు యేసుక్రీస్తులో సమస్తము చేయగలను’ అని మనం చెప్పాలి.

నీకు కాన్సర్ ఉందని పాతమనస్సు చెబుతూ ఉంటే వెంటనే నీవు ఈ ఆలోచనను యేసునామములో గర్థిస్తున్నాను. యే తెగులు నా గుడారాన్ని సమీపించదు. యేసుక్రీస్తు పొందిన

గాయాలు ద్వారా నేను స్వస్థపరచబడ్డాను అని మనం చెప్పాలి.

❖ **బలమైన ఆయుధాలు:-**

మన జీవితం పైన ఏలుబడి చేస్తున్న బలమైన దుర్గాలను విరగగొట్టడానికి శక్తివంతమైన ఆయుధాలను కలిగి యున్నాము.

అపోస్తులుడైన పౌలు వ్రాస్తూ,

- **II కోరంథీయులు10:4 మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముకలవై యున్నవి.**

దేవుని వాక్యానికి విరోధముగా ఉన్న ఆలోచనలు మరియు తలంపులను మనము తృణీకరించి, పారద్రోలాలి. తద్వారా మన పై ఉన్న వాటి ప్రభావాన్ని మనము విరగగొట్టగలము.

❖ **నీ పాత స్వరూపాన్ని తీసివేయాలి:-**

కొలస్సీలకు వ్రాసిన పత్రికలో పౌలు గారు మన పాత స్వరూపాన్ని కోసం ఆలోచించే ప్రక్రియను తెలియజేశారు.

- **కొలొస్సయులు3:9-10 ఒకనితో ఒకడు అబద్ధ మాడకుడి;ఏలయనగా ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడ; మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున**

**నూతన పరచబడుచున్న నవీనస్వభావమును ధరించుకొని యున్నారు.**

దేవుని వాక్యపు ప్రత్యక్షత ద్వారా పాత స్వభావాన్ని విడిచి పెట్టడం అంటే 'జ్ఞానముతో సృష్టి కర్త యొక్క స్వభావానికి రూపాంతరం చెందటమే'!

## మన మనస్సును నూతన పరుచుకొనుటయే:-

మనం రక్షణ పొందిన క్షణమప్పుడు, మన చిత్తము యొక్క సులువైన కార్యములు బట్టి మన మనస్సును మార్చలేము. ఇది కేవలం మొదటి అడుగు మాత్రమే. మనం దేవుని వాక్యాన్ని అను దినము ధ్యానిస్తుండగా మన మనస్సును సృష్టి కర్త యొక్క (దేవుని) స్వరూపములోనికి రూపాంతర పరుచుకొంటాము.

- **ప్రకటనలు2:12 పెర్గములోఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము వాడియైన రెండంచులుగల ఖడ్గము గలవాడు చెప్పు సంగతులేవనగా;**

మనము దేవుని యొక్క స్వరూప్యం మరియు మహిమయై యున్నామని పౌలు గారు చెప్పారు.

- **II కోరంథీయులు3:18** మన మందరమును ముసుకు **లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి**

**అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము.**

మనం దేవుని స్వరూపమందు సృజించబడితే, నూతన స్వరూప్యం దేవుని యొక్క పోలికలోనికి తిరిగి సమకూర్చ బడితే, అప్పుడు మన గూర్చి మనము వ్యతిరేకమైన విషయాలను మాట్లాడటం దేవునికి అవమానకరం.

గతంలో మనం ఉన్నట్లుగా మన గూర్చి మనం మాట్లాడ కూడదు. మనము నూతన సృష్టి మనము మహిమలో నుండి అధిక మహిమలోనికి రూపాంతరం చెందుతున్నాం.

## మిడత యొక్క స్వరూపాన్ని తృణీకరించుట:-

### ❖ చేయగలను అన్న స్వరూపం:-

మనము విజయవంతమైన క్రైస్తవ జీవితం జీవించాలి. అంటే చేయలేము అన్న స్వరూపాన్ని చేయగలను అనే స్వరూపంతో బదిలీ చేయాలి. దేవుని వాక్యం మనం ఏమి చేయ గలమని చెబుతుందో మనము దానిని చేయగలమని అర్థం చేసుకోవాలి.

### ❖ ఉదాహరణగా 12 మంది వేగులవారు:-

దేవుడు ఇశ్రాయేలు ప్రజలకి కానను భూమిని వాగ్ధానం చేస్తాడు. ఒక దినం వచ్చినప్పుడు దేవుడు 12 గోత్రాల నుంచి ఒక్కొక్కరినీ ఎన్నుకొని ఆ దేశాన్ని పరిశీలించి, దాని యొక్క

నివేదికను తీసుకొని రమ్మన్నాడు. 40 రోజులు గడచిన తరువాత వారు నివేదికతో వెనుకకు వచ్చారు.

- **సంఖ్యాకాండము13:27-28 వారు అతనికి తెలియ పరచి నదేమనగా నీవు మమ్మును పంపిన దేశమునకు వెళ్లితిమి; అది పాలు తేనెలు ప్రవ హించు దేశమే; దాని పండ్లు ఇవి. అయితే ఆ దేశ ములో నివసించు జనులు బలవంతులు; వారి పట్టణములు ప్రాకారముగలవి అవి మిక్కిలి గొప్పవి; మరియు అక్కడ అనాకీయులను చూచితిమి.**

మనము సామర్ధ్యత కలిగియున్నాము.

- **సంఖ్యాకాండము13:30 కాలేబు మోషే యెదుట జనులను నిమ్మళ పరచిమనము నిశ్చయముగా వెళ్లుదుము; దాని స్వాధీనపరచుకొందుము; దాని జయించుటకు మన శక్తి చాలుననెను.**

## ❖ మనం సామర్ధ్యత కలిగిలేము:-

- **సంఖ్యాకాండము13:31-33అయితే అతనితో కూడ పోయిన ఆ మనుష్యులుఆ జనులు మనకంటె బల వంతులు; మనము వారి మీదికి పోజాలమనిరి. మరియు వారు తాము సంచరించి చూచిన దేశమును గూర్చి ఇశ్రాయేలీయులతో చెడ్డ సమాచారము చెప్పి మేము సంచరించి చూచిన దేశము తన నివాసులను భక్షించుదేశము; దానిలో మాకు కనబడిన జనులందరు ఉన్నత దేహులు. అక్కడ నెఫీలీయుల సంబంధులైన అనాకు వంశపు నెఫీలీ యులను చూచి**

**తిమి; మా దృష్టికి మేము మిడతలవలె ఉంటిమి, వారి దృష్టికిని అట్లే ఉంటిమనిరి.**

## ❖ వ్యత్యాసము దేవుడే:-

దేవుడు ఏమైయున్నాడో అనే నిజమైన ప్రత్యక్షత కాలేబు మరియు యెహోషువ కలిగి ఉన్నారు. వారు నూతన సృష్టి చెందిన ప్రజల వలె మాట్లాడారు. 'నిశ్చయముగా వెళ్ళుదుము; దానిని స్వాధీనపరచుకొందుము, దానిని జయించుటకు మన శక్తి చలుననెను'. వారు ఇకను మాట్లాడుతూ;

- **సంఖ్యాకాండము14:8-9 యెహోవా మనయందు ఆనందించిన యెడల ఆ దేశములో మనలను చేర్చి దానిని మన కిచ్చును;. అది పాలు తేనెలు ప్రవహించు దేశము. మెట్టుకు మీరు యెహోవామీద తిరుగబడకుడి, ఆ దేశ ప్రజలకు భయపడకుడి, వారు మనకు ఆహారమగుదురు, వారి నీడ వారి మీదనుండి తొలగిపోయెను. యెహోవా మనకు తోడై యున్నాడు, వారికి భయపడకుడనిరి. ఆ సర్వసమాజము వారిని రాళ్లతో కొట్టి చంపవలెననగా;**

మిగిలిన పది మంది మనుషులు కూడా కాలేబు మరియు యోహోషువా చూసిన పరిస్థితులన్నీ చూశారు. అయినప్పటికీ వారు తమ నేత్రాలను దేవుని యొక్క గొప్పతనం పైన నిలుపలేదు. వారు తమ ప్రకృతి సంబంధమైన సామర్ధ్యం

చూసి తమను తాము మిడతల వలె చూసుకున్నారు. వారు తమను గూర్చి 'మిడత వంటి స్వరూపం' కలిగియున్నారు.

## ❖ <u>మన నిర్ణయం</u>:-

ఈ రోజు మన గూర్చి మనము కలిగియున్న మిడత స్వభావాన్ని విడిచిపెట్టి, నూతన సృష్టి స్వరూపాన్ని కలిగి యుండాలి. కాలేబు మరియు యెహోషువా వలే దేవుని గొప్పతనం పై మన విశ్వాసమును ఉంచి, 'ఈ ప్రదేశాన్ని మనం స్వాధీనపరుచుకోగలమని చెప్పడం ప్రారంభించాలి'.
నూతన సృష్టియైన మన కొరకు దేవుడు ఏర్పరచిన చేసిన మరియు కలిగిన కార్యాలు అన్నింటిని మనం కలిగి ఉండటానికి పెద్ద అడ్డుగోడగా నిలిచేది. మన పాత స్వరూపమే.

మనము మన పరిస్థితులైన కొండవైపు చూసి ధైర్యముగా మాట్లాడాలి. '**నీవు పెకిలించబడిన సముద్రములో పడిపో**'.

- **మత్తయి21:21 అందుకు యేసుమీరు విశ్వాసము గలిగి సందేహపడకుండిన యెడల, ఈ అంజూరపు చెట్టునకు జరిగిన దానిని చేయుట మాత్రమే కాదు, ఈ కొండను చూచినీవు ఎత్తబడి సముద్రములో పడవే**

మన యుద్ధోపకరణాలు దేవుని మూలముగా మనం బలమైన దుర్గాలను పడద్రోయడానికి శక్తివంతమైనవి. మన పాత స్వభావం యొక్క దుర్గాలు పడిపోయి కుప్పకూలి పోతాయి. దేవుడు చెప్పిన ప్రకారము మనము తయారు

అవుతాము. నూతన సృష్టిగా మన పాత స్వరూపము గతించి పోయి, నూతనముగా మనం తెలుసుకున్న నవీన స్వభావం కూడా నూతనమవుతుంది.

- **IIకోరింథీయులు5:17 కాగా ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;**

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు:-

1. **ఈ పాఠ్య పుస్తకాన్ని మీరు చదువుట ద్వారా మీరు పడద్రోసిన పాత స్వరూపము యొక్క దుర్గాలు ఏమిటి?**

2. **కొలొస్సయులు 3:9-10 ప్రకారము ప్రాచీన పురుషుని విడిచి నవీన పురుషుని ధరించుకొనే ప్రక్రియను వివరించండి?**

3. **రోమా12:2 లో ప్రస్తావించిన మనసును నూతనపరుచుకొనే ప్రక్రియను వివరించండి?**

***

# పాఠము-6

# యేసుక్రీస్తులో మన స్వారూప్యం

## యేసుక్రీస్తులో మన కుటుంబం:-

❖ **<u>నూతన జన్మ</u>:-**

యేసుక్రీస్తును సొంత రక్షాకునిగా అంగీకరించిన క్షణమందే మనము నూతన కుటుంబంలో 'మరల తిరిగి జన్మించాము'. యేసయ్య నీక్రోదముతో చెప్పారు.

- **యోహాను3:7 మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు.**

యేసయ్య, తాను శరీరంలో తిరిగి జన్మించుట కోసం మాట్లాడటం లేదు గానీ ఆత్మలో తిరిగి జన్మించుటను గూర్చి మాట్లాడుతున్నారని నిక్రోదముకు స్పష్టము చేశారు.

- **యోహాను3:5-6 యేసు ఇట్లనెనుఒకడు నీతి మూలము గాను ఆత్మమూలము గాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింప లేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించి నది ఆత్మయునై యున్నది.**

యేసుక్రీస్తును సొంత రక్షకుని క్రింద అంగీకరించక ముందు మనము మన శరీరంలో (ఎముకు, మాంసము, రక్తం)

మరియు మన ప్రాణములో (జ్ఞానము, భావోద్రేకము మరియు చిత్తము)లో మనం జీవిస్తున్నాము. కానీ ఆత్మీయంగా చనిపోయాము. మన రక్షణ సమయమప్పుడు తిరిగి ఆత్మీయంగా జీవిస్తున్నాం. మన ఆత్మ సజీవ మాయెను. యేసుక్రీస్తులో మనము నూతన సృష్టి అయినాము.

మనము నూతన కుటుంబంలో, దేవుని యొక్క కుటుంబములో జన్మించాము. దేవుని కుటుంబములో జన్మించిన మనము దేవుని పిల్లలమయ్యాము.

## ❖ <u>దేవుని పిల్లలం</u>:-

అపోస్తులుడైన యోహాను వ్రాస్తూ,

- **Iయోహాను3:1 మనము దేవుని పిల్లలమని పిలువ బడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ ననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే.ఈ హేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు.**

మనము సర్వశక్తి గలిగిన, సర్వజ్ఞానము కలిగిన విశ్వ మంతటిలో తెలివైన తండ్రి యొక్క కుమారులం మరియు కుమార్తెలం అని అర్ధమైతే, మన యొక్క జీవితపు స్థితి గతులు హక్కులు, ప్రయోజనాలు మరియు భవిష్యత్ సంపూర్ణంగా మారిపోతాది. మన క్రొత్త కుటుంబంలో దేవుని కుమారులు మరియు కుమార్తెల యొక్క సంబంధం ఏమిటో మనకు అర్ధమైతే మన గూర్చి మనము ఆలోచించే విధానము పూర్తిగా మారిపోతుంది.

పౌలు గారు వ్రాస్తూ,

- **రోమా8:14 దేవుని ఆత్మచేత ఎందరు నడిపింప బడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు.**

యేసుక్రీస్తును మన ప్రభువు గాను మరియు సొంత రక్షకుని క్రింద అంగీకరించిన క్షణమే మనము దేవుని పిల్లలం అవుతాము.

- **యోహాను1:12 తన్ను ఎందరంగీకరించిరో వారికంద రికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.**

అధికారము అంటే ఇక్కడ చట్టసంబంధమైన హక్కు అని అర్ధము. ఒక్కసారి మనము విశ్వసముంచితే, మనము దేవుని కుమారులం, కుమార్తెలం అవ్వడానికి చట్టబద్దమైన హక్కు గలవారము.

## ❖ దేవుని వారసులం:-

దేవుడు మనలను కేవలం మనలను పిల్లలుగా చేసుకోవడం మాత్రమే కాదు, గానీ యేసుక్రీస్తుకి ఇచ్చిన అదే బహుమానానికి మనలకు వారసులనుగా చేశారు. మనము యేసు క్రీస్తుతో కూడా జత వారసులం.

- **రోమా8:17 మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడ మహిమ**

**పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల, క్రీస్తుతోడి వారసులము.**

దేవుని యొక్క ఆస్తి మరియు ఐశ్వర్యము కొలతులులేనటు వంటిది. తండ్రికి చెందిన సమస్తము కుమారునిదే.

దేవుని కుటుంబములో జన్మించుట ద్వారా, యేసుక్రీస్తుతో పాటు జత వారసులమైనామని తెలుసుకోవడం. ఎంతో సంతోషకరం. ఆయన కలిగిన స్వస్థతమంతా ఇప్పుడు మన స్వాస్థ్యము అయ్యింది. పరలోకమందు ఉన్న ధన నిధులన్నీ యేసుక్రీస్తుకు చెందినవి. మనము ఆయనతో పాటు జత వారాసులం. కాబట్టి, ఇప్పుడు పరలోకంలో ఉన్న ధన నిధులన్నింటికీ మనము వారసులం. అవి ఇప్పుడు మనకు చెందినవి.

- **ఎఫెసీయులు1:3మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకను గ్రహించెను.**

## ❖ <u>మన స్వాస్థ్యన్ని స్వాధీనపరుచుకొనుట</u>:-

యేసుక్రీస్తు నందు విశ్వసముంచుట ద్వారా మనము దేవుని కుటుంబములో జన్మించాము. తద్వారా ఆయనకు కుమారులం, కుమార్తెలం అయినాము. ఆయన పిల్లలుగా మనం దేవుని యొక్క స్వాస్థ్యనికి వారసులం అయినాము.

- **ఆదికాండము1:26 దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను.**

- **యెహెజ్కేలు46:16** ప్రభువైన యెహోవా సెలవిచ్చున దేమనగా అధిపతి తన కుమారులలో ఎవనికైనను భూమి ఇచ్చిన యెడల అది యతని కుమారునికి స్వాస్థ్యమైనందున అతని కుమారులదగును. అది వారసత్వమువలన వచ్చిన దానివంటి స్వాస్థ్యము.

నూతన సృష్టిగా, మనం మన స్వాస్థ్యాన్ని స్వాధీన పరచు కోవాలి. న్యాయపూర్వకంగా మనము చెందిన స్వాస్థ్యాన్ని మనము స్వాధీనపరచుకోవాలి.

### ❖ మన ప్రయోజనాలను పొందుకోవడం:-

పరలోక తండ్రి యొక్క పిల్లలమైన మనము మన ప్రయోజనాలను తెలుసుకోవడం చాలా అద్భుతమైన విషయం. మన స్వాస్థ్యాన్ని అనుభవించడానికి, మనం పర లోకం వెళ్ళే వరకు ఎదురుచూడవలసిన అవసరంలేదు, అనే విషయం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది.

అపోస్తులుడైన పౌలు ఈ విధంగా వ్రాసారు.

- **ఫిలిప్పీయులు4:19 కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును.**

నూతన సృష్టి అయిన మనము, దేవుని కుటుంబములో తిరిగి జన్మించుట ద్వారా మన స్వాస్థ్యాన్ని అనుభవించడం ప్రారంభించవచ్చు.

నూతన సృష్టిగా, దేవుని పిల్లలముగా మరియు క్రీస్తుతో కూడా జతవారసులముగా, భూమి మీద మన అవసరతలు తీర్చబడటానికి దేవునిని అడుక్కొని ఏడవనవసరం లేదు. దేవుడు కలిగియున్నదంతయు ఇప్పుడు మనదే విధేయతతో దేవుని ద్వారా ఐశ్వర్యాన్ని ఏ రీతిగా పొందు కోవాలో అని తెలుసుకోవాలి.

## ❖ ధనాన్ని పొందుకోవడానికి కావలసిన శక్తి:-

మోషే ఇశ్రాయేలీయులతో ఈ రీతిగా చెప్పాడు.

- **ద్వితీయోపదేశకాండం8:18 కాగా నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొన వలెను. ఏలయనగా తాను నీ పితరులతో ప్రమాణము చేసినట్లు తన నిబంధనను నేటివలె స్థాపింపవలెనని మీరు భాగ్యము సంపాదించుకొనుటకై మీకు సామర్థ్యము కలుగ జేయు వాడు ఆయనే.**

## ❖ ఇచ్చే స్వభావం:-

తండ్రి యొక్క స్వభావము యిచ్చే స్వభావము.

యోహాను గారు వ్రాస్తూ,

- **యోహాను3:16 దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు**

**ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.**

మనం మన యొక్క తండ్రి బిడ్డలం కాబట్టి, మన యొక్క నూతన స్వభావంతో ఇచ్చే స్వభావం కలిగి ఉండాలి. యేసయ్య మాట్లాడుతూ,

- **లూకా6:38 క్షమించుడి, అప్పుడు మీరు క్షమింప బడుదురు; ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని చెప్పెను.**

## ❖ <u>ఆశీర్వాదపు నిలయం</u>:-

మనము విధేయతతో మరియు విశ్వాసముతో దేవునికి ఇచ్చినప్పుడు, దేవుడు మనలను ఆశీర్వదించడానికి ఆయనకొక కొలబద్దను ఇస్తున్నాం. తద్వారా మన నిత్యత్వపు సంపద నుంచి మన యొక్క ప్రతి అక్కర, అవసరత తీర్చబడుతుంది.

మలాకీ గ్రంథములో ఈలాగు చదువుతాము.

- **మలాకీ3:10నా మందిరములో ఆహారముండు నట్లు పదియవభాగమంతయు మీరు నా మందిరపు నిధి లోనికి తీసికొనిరండి; దీని చేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్ట జాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని**

**సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చు చున్నాడు.**

నూతన సృష్టిగా, దేవుని యొక్క కుమార్తెలు మరియు కుమారులుగా ఆశీర్వాదాలను ఏ రీతిగా పొందుకోవాలో అనే విషయాన్ని తెలుసుకోవడం అద్భుతమైన విషయం.

❖ **<u>యేసుక్రీస్తు యొక్క శరీరంలో</u>:-**

నూతన సృష్టియైన మనము దేవుని కుటుంబంలో సభ్యులం మాత్రమే అవ్వలేదు కానీ, నూతన జన్మ అనే అద్భుతం ద్వారా, మనం యేసుక్రీస్తు శరీరంలో అవయములమైనాము.

అపోస్తులుడైన పౌలు వ్రాస్తూ,

- **Iకోరంథీయులు12:2అటువలె, మీరు క్రీస్తుయొక్క శరీరమైయుండి వేరువేరుగా అవయవములై యున్నారు.**

- విశ్వాసులందరూ కలసిగట్టుగా దేవుని శరీరం అవుతాము.
- మనము వ్యక్తిగతముగా ఆయన శరీరంలో భాగస్థులము.

❖ **<u>మనము ప్రాముఖ్యమైన అవయవములు</u>:-**

దేవుని శరీరంలో ప్రతి విశ్వసికి స్థానం ఉంది. మనం నెరవేర్చడానికి ఖచ్చితమైన పని ఉంది.

- **Iకొరింథీయులు12:18 అయితే దేవుడు అవయవ ములలో ప్రతిదానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను.**

❖ **<u>ఒకరి అవసరత ఒకరికి ఉంది</u>:-**

యేసుక్రీస్తు శరీరమందున్న ప్రతి విశ్వాసికి ఇతర అవయవాలు కూడా అవసరమే.

- **I కొరింథీయులు12:21, 22 & 26 గనుక కన్ను చేతితో నీవునాకక్కరలేదని చెప్పజాలదు; తల, పాదములతో మీరు నాకక్కరలేదని చెప్పజాలదు. అంతేకాదు, శరీరముయొక్క అవయవములలో ఏవి మరి బలహీన ములుగా కనబడునో అవి మరి అవశ్యములే. కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవము లన్నియు దానితోకూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవము లన్నియు దానితోకూడ సంతో షించును.**

దేవుని శరీరంలో ప్రతి అవయవము ప్రాముఖ్యమే! మానవ శరీరం ఏ రీతిగా జాగ్రత్త పడి, సహాయపడి మరియు సృజించే సామర్ధ్యం కలిగి ఉందో, అదే రీతిగా యేసుక్రీస్తు శరీరం కూడా ఉంది.

❖ **<u>యేసుక్రీస్తులో మన స్థానము</u>:-**

మనం రక్షణ పొందే సమయమందు, పరిశుద్ధాత్మ దేవుడు మనకి యేసుక్రీస్తులోనికి బాప్తీస్మము యిచ్చాడు. నూతన జన్మ అనే అద్భుతము ద్వారా మన యేసుక్రీస్తుతో లోతైన

సంబంధ కలిగి ఉంటాము. మనము ఆయనతో ఏకమౌతాము.

- **Iకొరంథీయులు12:13ఏలాగనగా, యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రుల మైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి.మనమందరము ఒక్క ఆత్మను పానము చేసినవారమైతిమి.**

బాప్తీస్మము అంటే – ఒకదానితో పూర్తిగా గుర్తించబడుట.

మన రక్షణ సమయమందు, మనం యేసుక్రీస్తుతో సంపూర్ణంగా గుర్తించబడతాము.

ఒక తెల్లరంగు వస్త్రము ఎర్రటి రంగులో ముంచబడినప్పుడు, ఆ తెల్లటి వస్త్రము ఎర్రటి రంగును పీల్చుకుంటుంది. ఆ వస్త్రము తాను బాప్తీస్మము పొందిన రంగుతో గుర్తించ బడుతుంది. అదే రీతిగా, మన రక్షణ సమయం అందు పరిశుద్ధాత్మ ద్వారా యేసుక్రీస్తులోనికి బాప్తీస్మము పొంది నప్పుడు మన ఆత్మ దేవుని కుమారుని యొక్క స్వభావాన్ని అలవరచుకొంటుంది. మనం పూర్తిగా ఆయనతో గుర్తించబడి-

- ఆయనతో లోతైన సంబంధం కలిగి ఉండి, ఆయన శరీరంలో భాగమై – ఆయనతో ఏకమౌతాము.
- యేసయ్య ఏమై ఉన్నారో మనము అదే!
- యెశయ్యకు కలిగినందంతయు మనదే!
- మనమేమై ఉన్నామో మరియు కలిగినదంతయు ఆయన యందు ఉన్నాము కాబట్టి.

❖ **<u>ఎఫెస్సీ పత్రికలో బోధించినట్లుగా</u>:-**

ఎఫెస్సీ సంఘానికి వ్రాసిన పత్రికలో, మొదట మూడు వచనాలలో పౌలు గారు అనేక మార్లు '**యేసుక్రీస్తు నందు**' మన స్థానాన్ని మరియు స్వాస్థ్యన్ని తెలియజేశారు.

❖ **<u>ఆత్మసంబంధమైన ఆశీర్వాదాలతో ఆశీర్వదించబడ్డాము</u>:-**

యేసుక్రీస్తు నందు ప్రతి ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదముతో మనము ఆశీర్వదింపబడ్డాయి.

- **ఎఫెసీయులు1:3 మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకను గ్రహించెను.**

మన అనుదిన జీవితంలో ధనము, మహిమ మరియు తృప్తిపరచే పరలోక సంబంధమైన, ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదము మనకు అందుబాటులో ఉంది.

❖ **<u>ఆయనలో ఎన్నుకోబడ్డాము</u>:-**

తండ్రియైన దేవుడు యేసుక్రీస్తును ఎన్నుకున్నాడు. ఆయనే ఎన్నుకోబడిన వ్యక్తి. మనము ఆయన యందు ఉన్నాము. కాబట్టి, ఇప్పుడు ఆయన యొక్క ఎన్నికను మనము పంచు కుంటుంది.

- **ఎఫెసీయులు1:4 ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు,**

దేవుడు మన యొక్క అర్హతను బట్టి, సామర్ధ్యమును బట్టి లేదా విలువను బట్టి మనలను ఎన్నుకోలేదు. కానీ నిత్య గతములో ఆయన మనలను యేసుక్రీస్తు నందు చూశాడు. కాబట్టి, ఆయన మనలను ఎన్నుకున్నారు.

## ❖ ఆయనలో ముందుగా నిర్ణయింపబడినాము:-

మనము ఆయనలో ఉన్నాము. కాబట్టి ఆయన గమ్య స్థానాన్ని పంచుకుంటున్నాం.

- **ఎఫెసీయులు1:5 తన చిత్తప్రకారమైన దయా సంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని,**

మనం దేవునిని ఇష్టపడుతున్నాం. కాబట్టి మన నిత్యాతాన్ని ఆయనతో గడపడానికి ముందుగా నిర్ణయించబడలేదు. కానీ, దేవుడు మనలను అధికంగా ప్రేమించి ఇష్టపడు తున్నాడు. కాబట్టి ముందుగా నిర్ణయించబడినది. తండ్రి కాలాల ద్వారా (యుగాల ముందే) మనలను యేసుక్రీస్తు నందు చూశారు. మనము యేసుతో ఏకమై ఉన్నాము. కాబట్టి తండ్రి యేసును ఎన్నుకున్నారు. ఆయన యందు ఉన్న మనలను ఎన్నుకున్నారు. యేసుక్రీస్తులో ఉన్న మన స్థానం బట్టి మన యొక్క స్వాస్థ్యము మరియు గమ్యము ఉంది.

- **ఎఫెసీయులు1:11 మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తి కలుగజేయ వలెనని,**

❖ **<u>ఆయన యందు అంగీకరించబడ్డాము</u>:-**

మనం దేవుని చేత ప్రియమైన వారీగా ఎంచబడ్డాము. మనము యేసు క్రీస్తు నందు ఉన్నాము. కాబట్టి, తండ్రి మనలను అంగీకరించారు.

- **ఎఫెసీయులు1:7 దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.**

❖ **<u>ఆయన యందు ముద్రవేయబడ్డాము</u>:-**

దేవుడు మనల్ని యేసుక్రీస్తుతో లోతుగా జతపరచి, ఆయనతో నిత్యత్వము వరకు ఏకము చేశారు. దీనికై మనలను పరిశుద్ధాత్మతో ముద్రవేశారు.

- **ఎఫెసీయులు1:13 మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి.**

❖ **<u>ఆయనతో పాటు ఆసీనులమైనాము</u>:-**

మనము యేసుక్రీస్తుతో ఏకమైనాము. కాబట్టి, ఆయనతో పాటు పరలోకములో ఆశీసులమై ఉన్నాము.

- **ఎఫెసీయులు2:6 క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారముద్వారా అత్యధికమైన తన కృపా మహా దైశ్వర్యమును రాబోవు యుగములలో కను పరచు నిమిత్తము;**

మనం భౌతికమైన శరీరంతో భూమి పై జీవిస్తున్నప్పటికీ క్రీస్తుతో పాటు పరలోకంలో సింహాసనము పై ఆశీనులమై యున్నాము. యేసయ్య తన విమోచనకార్యాన్ని ముగించిన తరువాత ఆయన తండ్రితో పాటు సింహాసమునకు కుడి పార్శ్వాన్న ఆసీనుడై ఉన్నారు.

- **కీర్తనలు110:1** ప్రభువు నా ప్రభువుతో సెలవిచ్చిన వాక్కు నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా చేయువరకు నా కుడిపార్శ్వమున కూర్చుండుము.

మనము యేసుక్రీస్తుతో పాటు సింహాసనము పై ఆసీనుడై ఉన్నామని పౌలు గారు చెబుతున్నారు. భూమి పై యేసు క్రీస్తు చేసిన సంపూర్ణ కార్యం వల్ల ప్రయోజనాలను మనము ఆనందిస్తూ ఉన్నాం. విశ్వాసముతో ప్రతి విశ్వసి జీవిత సుడి గుండాల మధ్య కూడా ఆయన విశ్రాంతిని అనుభవిస్తున్నాం.

## ❖ ఆయనలో ఉన్న మంచిపనులు:-

మనము యేసుక్రీస్తు నందు మంచి పనులకై సృష్టించ బడ్డాము.

- **ఎఫెసీయులు2:10 మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన**

**సత్ క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియై యున్నాము.**

ఆదాము మరియు అవ్వ ఒక ఉద్దేశ్యముతో సృష్టించబడ్డారు. అలాగే యేసుక్రీస్తు నందు మనము కూడా అదే ఉద్దేశ్యముతో సృష్టింపబడ్డాము. భూమి పైన ఆయన పనులను చేయడానికి సృష్టింపబడ్డాము. క్రీస్తు శరీరయైన మనము ఈ భూమి పైన ఆయన ప్రతినిధులుగా ఆయన స్థానంలో పని చేయడానికి నిర్ణయించబడ్డాము.

యేసుక్రీస్తు సజీవంగా ఉండి, భూమి మీద పరిచర్య చేయు దినములలో ఆయన విశ్వాసులతో ఈ విధంగా చెప్పారు.

- **యోహాను14:12 నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయుక్రియలు నాయందు విశ్వాస ముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్ప వియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాను.**

యేసుక్రీస్తు యొక్క విశ్వాసులుగా, మనము ఆయన శరీరం ఈ భూమి పైన మనమే ఆయన కాళ్ళ పాదాలు, ఆయన చేతులు మరియు హాస్తాలము. యేసుక్రీస్తు శరీరం క్రింద మనము ఆయన పనులను నేడు కొనసాగిస్తున్నాము.

❖ **<u>యేసుక్రీస్తు యొక్క శరీరం</u>:-**

.

- ❖ భూమి పైన యేసుక్రీస్తుకు ప్రతినిధిగా ఉంటుంది.
- ❖ లోకానికి దేవుని ప్రేమనందిస్తుంది.

- ❖ దేవుని యొక్క స్వస్థతను మరియు విడుదలను చేకూరుస్తుంది.
- ❖ ప్రజలను దేవుని యొక్క రక్షణ జ్ఞానంలోనికి తీసుకొని వస్తుంది.

### ❖ <u>ఆయన యందు దగ్గర చేయబడ్డాం</u>:-

మనము ఇంతకు ముందు దేవునికి శత్రువులుగా ఉండి, ఆయనకు దూరంగా ఉన్నాం. కానీ క్రీస్తేసు రక్తము ద్వారా మనమాయనలో ఉన్నాము. కాబట్టి ఆయనకు దగ్గర అయ్యాము. (సమీపస్థులమైనాము)

- ➢ **ఎఫెసీయులు2:13 అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తమువలన సమీపస్థులై యున్నారు.**

ఇప్పుడు మనము నిరంతరం ఆయనతో లోతైన సహ వాసము సంబంధము కలిగియున్నాము.

### ❖ <u>ఏకమైయున్నాం</u>:-

మనమే యేసుక్రీస్తు నందు మరలా జన్మించినప్పుడు, దేవునికి మనకి మధ్య ఉన్న నిత్యత్వపు ఎడబాటు కొట్టివేయ బడినది. ఆ ఇద్దరు ఆకస్మాత్ గా ఏకమైనారు.

- ➢ **ఎఫెసీయులు2:15 ఇట్లు సంధిచేయుచు, ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి,**

యేసుక్రీస్తుతో నూతనముగా జన్మించిన వ్యక్తి నిలిచినంత కాలము వారు యేసుక్రీస్తు నుండి మరియు ఆయన సమాధానం నుండి వేరుకాలేరు.

## ❖ <u>పరిశుద్ధమైన మందిరం</u>:-

ఆయన యందు మనము, దేవుడు నివసించు స్థలముగా, ఒక మందిరముగా కట్టబడుచున్నాం.

- **ఎఫెసీయులు2:20-22 క్రీస్తుయేసే ముఖ్యమైన మూల రాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువు నందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందుచున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మ మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు.**

ఈ భూమి పైన దేవుడు మనయందు నివశించడానికి ఎన్నుకున్నాడు అనేది చాలా గొప్ప విషయము. ఆయన వ్యక్తిగతముగా మనలో జీవించడానికి మరియు సామూహికంగా సంఘముగా జీవించడానికి మనలను ఎన్నుకున్నాడు.

## ❖ <u>ఆయన యందు ధైర్యము మరియు నమ్మకము</u>:-

మనము ఆయన యందు ఉన్నాము. కాబట్టి ఆయనతో ఏకమైఉన్నాము. కాబట్టి, సంపూర్ణంగా ఆయనతో మమేకమై ఉన్నాము. కాబట్టి, నూతన సృష్టిగా ఉన్న మనము ఆయన

ఏమై ఉన్నాడో మరియు ఆయనకు కలిగిన సమస్యన్ని పంచుకుంటున్నాము.

ఆయన నీతి ఇప్పుడు మన నీతి అయ్యింది. ఆయనకు నియమింపబడిన స్థానము ఇప్పుడు మన స్థానమైంది.

- ❖ ఆయన జీవము ఇప్పుడు మన జీవమయింది.
- ❖ నూతన సృష్టిని గూర్చిన ప్రత్యక్షత మనం పొందికొని నప్పుడు మనం ధైర్యంగా ఈ మాటలు చెప్పవచ్చు.
- ❖ యేసుక్రీస్తులో నేనేమై ఉన్నానో నాకు తెలుసు!
- ❖ నేను ఆయనతో ఏకమై ఉన్నాను!
- ❖ నేనిప్పుడు ఆయన నీతిని, ఆయన గమ్యాన్ని, ఆయన స్థానాన్ని, ఆయన సామర్థ్యాన్ని మరియు ఆయన జీవాన్ని పంచుకుంటున్నాను!
- ❖ నేనొక నూతన సృష్టిని!
- ❖ పాతవన్నీ గతించెను, సమస్తము క్రొత్తదాయెను!

- ➢ **ఎఫెసీయులు3:12 ఆయనయందలి విశ్వా సముచేత ధైర్యమును నిర్భయమైన ప్రవేశమును ఆయననుబట్టి మనకు కలిగియున్నవి.**

మనము యేసుక్రీస్తు నందున్నాము. కాబట్టి ఎంతో ధైర్యముగా ఆయన సన్నిధిలోనికి రాగలము. ఇక మీదట మనం నింద- అపరాధ భావము మరియు నేరారోపణ క్రింద లేము. మనము నూతన సృష్టి యేసుక్రీస్తునందు మనము దేవుని యొక్క నీతియై ఉన్నాము.

❖ <u>వెలుగు సంబంధులం</u>:-

యేసయ్య ఈ లోకములో శరీరధారిగా ప్రత్యక్షమయ్యారు. ఈ ప్రపంచంలో ఉన్న ఆత్మీయ చీకటిని తొలగించి, దేవుని యొక్క ప్రేమను మరియు ఆయనను విశ్వసించు వారికి ఆయన శక్తిని కనపరచడానికి, వెలుగును అందించడానికి యేసయ్య పంపబడ్డారు.

- **యోహాను8:12 మరల యేసు నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగుగలిగి యుండునని వారితో చెప్పెను.**

- **Iథెస్సలొనీకయులు5:8 మనము పగటివారమై యున్నాము గనుక మత్తులమై యుండక, విశ్వాస ప్రేమలను కవచము, రక్షణ నిరీక్షణయను శిరస్త్రాణ మును ధరించుకొందము.**

విశ్వాసులు వెలుగు సంబంధాలుగా జీవించాలి, వారు దేవుని యొక్క వాక్యపు ప్రత్యక్షత అందించిన వెలుగు ద్వారా విజయ వంతమైన జీవితాన్ని జీవించాలి. పౌలు ఈ మాటలతో మనలను హెచ్చరించాలి.

- **ఎఫెసీయులు5:8 మీరు పూర్వమందు చీకటియై యుంటిరి, ఇప్పుడైతే ప్రభువునందు వెలుగై యున్నారు.**

## కడుగబడి, పరిశుద్ధపరచబడిన వారై నీతిమంతులుగా తీర్చబడితిరి:-

నూతన సృష్టి అయిన మనము, మన పాపముల నుంచి విడిపించబడ్డాము. మనము కడుగబడి, పరిశుద్ధపరచబడిన వారై నీతిమంతులుగా తీర్చబడ్డాము.

- **Iకోరింథీయులు6:10-11 దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైననుదూషకులైననుదోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధ పరచబడిన వారై నీతి మంతులుగా తీర్చ బడితిరి.**

కడగబడటం అంటే శుద్ధిచేయబడటం. దేవుడు తన సన్నిధిలో శుద్ధిగా లేని దానిని అంగీకరించలేదు. పరి పూర్ణమైన నీతి మరియు పరిపూర్ణమైన న్యాయము పాపముతో ఉండలేదు.

- **Iయోహాను1:7 అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల. మనము అన్యోన్య సహవాసము గల వారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి ;**

'**పరిశుద్ధపరచబడటం**' అంటే క్రీస్తునందు ఉన్న విశ్వాసముతో మానవుడు దేవునితో కలిగియున్న సంబంధము. అంటే చెడు నుంచి వేరుపరచబడి, క్రీస్తు కొరకు ప్రత్యేకపరచబడి

ప్రతిష్టించబడ్డాము. మనము లోకము నుండి వెరై, మనకు ఆపాదించబడిన దేవుని నీతిమూలముగా ఆయనతో సంబంధం కలిగిఉండటం.

మనము కడుగబడి పరిశుద్ధ పరచబడటం మాత్రమే కాదు. గానీ, నీతిమంతులముగా ఎంచబడ్డాము. నీతిమంతులుగా ఎంచబడటం అంటే దేవుని చేత నీతిమంతులుగా ప్రకటించ బడ్డాము. మనము నీతిమంతులము. మన ఆత్మ దేవుని యెదుట పరిపూర్ణముగా ఉంది. యేసుక్రీస్తులో మనం నూతన సృష్టి. మన పాపాలన్నీ యేసయ్య చిందించిన రక్తము ద్వారా కడిగివేయబడ్డాయి.

- **రోమా3:28 కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసమువలననే మనుష్యులు నీతి మంతులుగా తీర్చబడుచున్నారని యెంచు చున్నాము.**
- **రోమా 8:31 &33 ఇట్లుండగా ఏమందుము? దేవుడు మనపక్షముననుండగా మనకు విరోధియెవడు? దేవుని చేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపు వాడెవడు? నీతిమంతులుగా తీర్చు వాడు దేవుడే;**

సాతాను మరియు వాడి అనుచరులు మన గతాన్ని కోసం జ్ఞాపకము చేస్తే మనము వాడితో ఈ విధంగా చెప్పాలి.

- సాతానా దాన్ని మరిచిపో, అది కడుబడి, పరిశుద్ధ పరచబడినవారమై నీతిమంతులుముగా తీర్చ బడ్డాము!

- ❖ నేను నూతన సృష్టిని!
- ❖ పాతవన్నీ గతించెను సమస్తము క్రొత్తదాయెను!

## మన క్రొత్త పౌరసత్వము:-

### ❖ మన క్రొత్త హక్కులు:-

నూతన సృష్టియైన మనము, నూతన పౌరుసత్వం కలిగియున్నాం.

ఒక దేశంలో ఉన్న పౌరుడు, రాజ్యాంగము ద్వారా కొన్ని హక్కులను పొందుకుంటాడు. ఆ దేశానికి ఆ రాజ్యాంగమే ప్రధానమైన చట్టము. ఆ దేశచట్టాలు అన్నీ రాజ్యాంగం యిచ్చిన సామాన్యమైన హక్కులకు కట్టుబడి ఉంటాయి. ఒకవేళ మన హక్కులేంటో మనకు తెలియకపోతే, సంఘ విద్రోపక శక్తులు, మన హక్కులను మనలకు వాటి నుంచి దూరము చేస్తాయి.

నూతన సృష్టిగా మనకు అనేకమైన హక్కులు ఇవ్వబడ్డాయి. వాటిని మన యొద్ద నుండి లాక్కోవడానికి, మన శత్రువైన సాతాను ఎప్పుడు ప్రయత్నిస్తూ ఉంటాడు. మనము అవసరం లేకుండా ఊరికే ఇబ్బందిపడతాము. నూతన సృష్టి అయ్యాము, అంటే ఆత్మీయ ఆశీర్వాదలన్నింటిని అనుభవిస్తామని నిశ్చయత ఏమీలేదు. కానీ వాటిని పొందు కోవడానికి అది మనకు న్యాయసంబంధమైన హక్కును అనుగ్రహిస్తుంది.

❖ <u>మన ఆయుధాలు</u>:-

ఈ లోకంలో సాతాను, నూతన సృష్టియైన మన యొక్క హక్కులను కాలరాశాడు. అయినప్పటికీ వాటిని తిరిగి సంపాదించుకోవడానికి దేవుడు మనకు ఆత్మీయ ఆయుధాలను అనుగ్రహించాడు.

మన ఆయుధాలు లోకసంబంధమైనవి కాదని పౌలు గారు చెప్పారు. అవి దైవసంబంధమై బలమైన దుర్గాలను పడ ద్రోయడానికి సామర్ధ్యం కలిగినవి.

- **IIకోరింథీయులు10:4 మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముకలవై యున్నవి.**

ఒక బలమైన దుర్గము పెద్దకోట వంటిది. అది మన ఆలోచనల ద్వారా, తలంపుల ద్వారా, పరిస్థితుల ద్వారా, ప్రజల ద్వారా మరియు వ్యవస్థ ద్వారా మనం మీద గట్టి పట్టు గలిగి ఉంది. అవి మన ఆరోగ్యము మరియు ఆర్థిక వ్యవస్థ పైన సాతాను నియమించిన బలమైన దుర్గాలు కావచ్చు. ఎటువంటి బలమైన దుర్గమైనప్పటికీ వాటిని పడద్రోయడానికి వాటిని పడద్రోయడానికి ఆత్మీయ ఆయుధములు కలిగి ఉన్నాము!

❖ <u>ప్రభావితముగా ఉండటానికి</u>:-

ఏ ఆయుధము ఉపయోగించే వరకు ప్రభావితముగా ఉండదు.

ఒక శత్రువు ఆయుధములు ధరించిన వ్యక్తి పై యుద్ధం చేయాలి. అంటే, ఆ వ్యక్తి ఆ ఆయుధాన్ని ఉపయోగించనంత సేపు ఆ వ్యక్తి పై దాడిచేయవచ్చు. దాడి చేయబడుతున్న వ్యక్తికి ఆయుధము వాడనంత సేపు తలమొదలుకొని అరి పాదము వరకు గాయపరచబడి, ఓడిపోవచ్చు.

నూతన సృష్టి అయిన మనకు కూడా ఇదే సత్యము వర్తిస్తుంది. మనకి చేతికి ఉన్న ఆయుధాలు అందుబాటులో ఉన్నాయి. మనం ఓడిపోవలసిన అవసరం లేదు. కానీ మనము ఆ ఆయుధములు ఏమిటో వాటిని ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలి.

❖ **వివరించబడినది:-**

పౌలు గారు ఎఫెస్సీలకు వ్రాసిన పత్రికలో సర్వాంగకవచము గూర్చి మరియు ఆయుధములు గూర్చి స్పష్టముగా వివరించారు.

- **ఎఫెసీయులు6:11-17 మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహ ములతోను పోరాడు చున్నాము. అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చినవారై నిలువ బడుటకును శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు**

**సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలా గనగా మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొని నీతియను మైమరువు తొడుగుకొని; పాదములకు సమాధాన సువార్తవలననైన సిద్ధమనస్సను జోడుతొడుగుకొని నిలువ బడుడి. ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్ని బాణము లన్నిటిని ఆర్పుటకు శక్తిమంతుల వుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించు కొనుడి.**

❖ **<u>శత్రువు పై దాడిచేయు ఆయుధం</u>:-**

రెండు రకాల ఆయుధాలు ఉన్నాయి. ఒకటి దాడి చేసేది. రెండవది దాడిచేసేటప్పుడు మనల్ని మనం కాపాడుకొనేది. కొన్ని ఆయుధాలు శత్రువు మనం పై దాడి చేసేటప్పుడు మనల్ని మనం కాపాడుకోవడానికి మరికొన్ని ఆయుధాలు శత్రువు పై మనము దాడి చేయడానికి,

ఆత్మ ఖడ్గము- దేవుని వాక్యము – శత్రువు పై దాడిచేయు ఆయుధము మనము విశ్వాసముతో దేవుని వాక్యాన్ని మాట్లాడినప్పుడు సాతాను పారిపోతారు. ఈ ఆయుధం నుండి కాపాడుకోవడానికి వాడికి మరియిక ఏ ఆయుధము లేదు.

దేవుడు మనకి ఈ ఆయుధాన్ని యిచ్చాడు. గానీ మనము దీనిని వాడటం, నేర్చుకోవాలి. నూతన సృష్టిగా మనము మన ప్రతి పరిస్థితిలో దేవుని వాక్యాన్ని మాట్లాడి బలమైన దుర్గాలను పడద్రోయాలి.

## ❖ ముగింపు:-

క్రీస్తు యేసులో మనము నూతన స్వరూపము కలిగి యున్నాం. నూతనసృష్టి యొక్క అద్భుతము ద్వారా, మనము దేవుని కుటుంబంలో జన్మించి ఉన్నాం. దేవుని పిల్లలుగా మనము యేసుక్రీస్తుతో పాటు జత వారసులమి. ఆయనకు చెందిన సమస్తము ఇప్పుడు మనకు చెందినది.
మనము ఆయన యందు ఉన్నాము. కాబట్టి, ఆ స్థానాన్ని బట్టి, ప్రతి విధమైన ఆత్మ సంబంధమైన ఆశీర్వాదముతో యేసుక్రీస్తు నందు ఎన్నుకోబడి, ముందుగా నిర్ణయించబడి, అంగీకరించబడి,ముద్రించబడి,ఆయనతోపాటు సింహాసనము పైన ఆసీనులమైనాము.

యేసుక్రీస్తు నందు మనము ఈ భూమి పైన మంచి పనులు చేయడానికి సృజించబడ్డాము. ఒకప్పుడు మనం దేవునికి శత్రువులము. కానీ, ఇప్పుడు ఆయనతో దగ్గర సంబంధాన్ని కలిగి ఉండటానికి అనుమతించబడ్డాము. మనము ఆయన యొక్క పరిశుద్ధ మందిరము. యేసుక్రీస్తు మీద మనకున్న విశ్వాసము ద్వారా మనము ఒక నూతనమైన ధైర్యాన్ని మరియు నిరీక్షణను కలిగియున్నాం.

ఒకప్పుడు చీకటిలో ఉన్న మనము ఇప్పుడు వెలుగు సంబంధాలుగా ఉన్నాము. మనం కడుగబడి, పరిశుద్ధ పరచబడిన నీతిమంతులుగా తీర్చబడ్డాము. నూతన సృష్టిగా మనము పౌరసత్వపు హక్కులను కలిగియున్నాము. యేసు క్రీస్తు నందు నూతన సృష్టియైన మనము సర్వాంగ

కవచము ధరించి, మన యొక్క స్వాస్థ్యాన్ని, హక్కులను మరియు ప్రయోజనములన్నిటిని స్వాధీనపరచుకోవాలి.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు:-

1. **నూతన జన్మ అంటే ఏమిటో వివరించండి?**

2. **"యేసు క్రీస్తు నందు" అంటే మీరు ఏమనుకుంటున్నారో వివరించండి?**

3. **వెలుగు సంబంధాలుగా ఉండటం అంటే మీరేమీ అనుకుంటున్నారో వివరించండి?**

***

# పాఠము-7

# నూతన సృష్టి యొక్క హక్కులు

❖ <u>అబ్రహాము పిల్లలందరూ</u>:-

విశ్వాసము మూలంగా మనమందరం దేవుని పిల్లలమని పౌలు గారు చెప్పారు. అబ్రహాము పిల్లలకి అనేకమైన హక్కులు మరియు ఆశీర్వదాలు కలిగి యున్నాయి. కాబట్టి ఇది మనకి ఎంతో ప్రాముఖ్యమైనది.

❖ <u>అబ్రహాము యొక్క నీతి</u>:-

అబ్రహాము యొక్క విలువను బట్టి, మాదిరికరమైన జీవితమును బట్టి, లేదా మంచి కార్యములను బట్టి దేవుడు అతనిని నీతిమంతునిగా చూడలేదు. కానీ అబ్రహాము విశ్వాసము కలిగియున్నాడు. కాబట్టి నీతిమంతునిగా ఎంచ బడ్డాడు.

అబ్రహామేమి సంపూర్ణుడు కాడు గానీ, అతడు విశ్వాసం కలిగి యున్నాడు. కాబట్టి నీతిమంతునిగా ఎంచబడ్డాడు.

దేవునియొక్కనీతికలిగిఉండటానికి మనము సంపూర్ణులుగా చూడవలసిన అవసరం లేదు. అయినప్పటికి మనము అబ్రహాము వలె, దేవుని యందు నమ్మిక వుంచి విశ్వాసము ద్వారా ఆయన నీతిని పొందుకోవాలి.

భౌతికమండలములో మనము మన భూసంబంధమైన తండ్రి ద్వారా, ఆయన పేరు కలిగిన ఆయన ఇంటిలో జన్మిస్తాము.

విశ్వసమూలంగా మనము మరలా జన్మించినప్పుడు, మనము విశ్వాసమనే కుటుంబములో జన్మిస్తాము. కాబట్టి, ఇంటిపేరును, అబ్రహాము యొక్క కుటుంబాన్ని ఉపయోగించడానికి అధికారము కలిగియున్నాము.

❖ **అబ్రహాముకు దేవుడు**:-

దేవుడు హారాను నుండి అబ్రహామును పిలిచినప్పుడు అతనికి అనేకమైన వాగ్ధానాలు యిచ్చారు. అబ్రహాము యొక్క కుటుంబంలో ఇప్పుడు మనం ఉన్నాం. కాబట్టి ఆ వాగ్ధానంలో మనం కూడా పాలిభాగస్థూలం.

- **ఆదికాండము12:1-3 యెహోవానీవు లేచి నీ దేశము నుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము. నిన్ను గొప్ప జనముగా చేసి నిన్నుఆశీర్వదించి నీనామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించు వారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమియొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడునని అబ్రాముతో అనగా;**

అబ్రహాము యొక్క ఆశీర్వాదానికి మనము వారసులం! మన మట్టుకు మనం ఈ వాగ్ధానాలను ఆడవచ్చు.

❖ <u>ఆయన వారుసులం</u>:-

దేవుడు అబ్రహాముకు గొప్ప సంతాన వాగ్దానం చేశాడు. ఆయన భౌతిక సంతానం కోసం చెబుతూ- అది భూమి మీద ఇసుక రేణువుల వలె ఉంటుంది అని చెప్పారు.

- **ఆదికాండము13:16 మరియు నీసంతానమును భూమి మీదనుండు రేణువులవలె విస్తరింప చేసెదను; ఎట్లనగా ఒకడు భూమిమీదనుండు రేణువులను లెక్కింపగలిగినయెడల నీ సంతానమునుకూడ లెక్కింపవచ్చును.**

విశ్వాసము ద్వారా ఆయన ఆత్మీయ సంతానం గూర్చి చెబుతూ అది ఆకాశంలో నక్షత్రములు వలె ఉంటుందని అబ్రహాముకు చెప్పారు.

- **ఆదికాండము15:15 నీవు క్షేమముగా నీ పితరుల యొద్దకు పోయెదవు; మంచి వృద్ధాప్యమందు పాతి పెట్టబడుదువు.**

❖ <u>నిత్యమైన నిబంధన</u>:-

దేవుడు అబ్రహాముతో మరియు అతని సంతానానికి నిత్యమైన నిబంధనను చేశారు. విశ్వాసము ద్వారా, ఆయన పిల్లలమైన మనకి కూడా నిత్యమైన నిబంధనలో పాలి భాగముంది.

- **ఆదికాండము17:7 నేను నీకును నీ తరువాత నీ సంతానమునకును దేవుడనై యుండునట్లు, నాకును నీకును, నీ తరువాత వారి తరములలో నీ సంతతికిని**

**మధ్య నా నిబంధనను నిత్యనిబంధనగా స్థిర పరచెదను.**

❖ **<u>యేసుక్రీస్తు- అబ్రహాము విత్తను</u>:-**

మనం యేసుక్రీస్తు నందు ఉంటే, మనము దేవుడు అబ్రహాముతో చేసిన ఆశీర్వాదపు వాగ్ధానాలకి వారసులం. మనము అబ్రహాము యొక్క నిబంధనకు వారసులము.

- **గలతీయులు3:16&29 అబ్రాహామునకును అతని సంతానము నకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టునీ సంతాన ములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టేనీ సంతానమునకును అనెను; ఆ మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాముయొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులై యున్నారు.**

❖ **<u>అబ్రహాములో మన ఆశీర్వదాలు</u>:-**

అబ్రహాము పిల్లలమైన మనము-ఆయన ఆత్మీయ వారసులం – విశ్వాసముతో మన ఆశీర్వదాలను మనం పొందుకోవచ్చు. మనము విశ్వాసంతో ఈ ఆత్మీయ ఆశీర్వాదాలు పొందుకోవాలంటే అసలు అవి ఏమిటో ముందుగా తెలుసుకోవాలి.

❖ **<u>ఆశీర్వాదాల పట్టిక</u>:-**

- **ద్వితీయోపదేశకాండము28:1-14 నీవు నీదేవుడైన యెహోవా మాటశ్రద్ధగా వినినేడు నేనునీకు ఆజ్ఞాపించు**

చున్న ఆయన ఆజ్ఞలనన్నిటిని అనుసరించి నడుచు కొనిన యెడల నీ దేవుడైన యెహోవా భూమి మీద నున్న సమస్త జనముల కంటె నిన్ను హెచ్చించును. నీవు నీ దేవుడైన యెహోవా మాట వినిన యెడల ఈ దీవెనలన్నియు నీమీదికి వచ్చి నీకు ప్రాప్తించును. నీవు పట్టణములో దీవింపబడుదువు; పొలములో దీవింపబడుదువు; నీ గర్భఫలము నీ భూఫలము నీ పశువుల మందలు నీ దుక్కి టెద్దులు నీ గొఱ్ఱ మేకల మందలు దీవింపబడును; నీ గంపయు పిండి పిసుకు నీ తొట్టియు దీవింపబడును. నీవు లోపలికివచ్చునప్పుడుదీవింపబడుదువు; వెలుపలికి వెళ్లునప్పుడుదీవింప బడుదువు. నీమీదపడు నీ శత్రువులను యెహోవా నీ యెదుట హత మగునట్లు చేయును; వారొక త్రోవను నీమీదికి బయలుదేరి వచ్చి యేడు త్రోవల నీ యెదుటనుండి పారిపోవుదురు. నీ కొట్లలోను నీవు చేయు ప్రయత్నములన్నిటిలోను నీకు దీవెన కలుగునట్లు యెహోవా ఆజ్ఞాపించును. నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశములో ఆయన నిన్ను ఆశీర్వదించును. నీవు నీ దేవుడైన యెహోవా ఆజ్ఞల ననుసరించి ఆయన మార్గములలో నడుచు కొనిన యెడల యెహోవా నీకు ప్రమాణము చేసి యున్నట్లు ఆయన తనకు ప్రతిష్ఠితజనముగా నిన్ను స్థాపించును. భూప్రజలందరు యెహోవా నామమున నీవు పిలువబడు చుండుట చూచి నీకు భయ పడుదురు. మరియు యెహోవా నీకిచ్చెదనని నీ పితరులతో ప్రమాణముచేసిన దేశమున యెహోవా నీ

**గర్భఫల విషయములోను నీ పశువుల విషయము లోను నీ నేలపంట విషయములోను నీకు సమృద్ధిగా మేలు కలుగజేయును. యెహోవా నీ దేశముమీద వర్షము దాని కాలమందు కురిపించుటకును నీవు చేయు కార్యమంతటిని ఆశీర్వదించుటకును, ఆకాశ మను తన మంచి ధననిధిని తెరచును. నీవు అనేక జనములకు అప్పిచ్చెదవు కానిఅప్పు చేయవు. నేడు నేను మీకా జ్ఞాపించుమాటలన్నిటిలో దేని విషయ ములోను కుడికి గాని యెడమకుగాని తొలగి; అన్యుల దేవతలను అనుసరింపకయు వాటిని పూజింపకయు నున్నయెడల, నీవు అనుసరించి నడుచుకొనవలెనని నేడు నేను నీకాజ్ఞా పించుచున్న నీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను విని వాటిని అనుసరించి గైకొనిన యెడల, యెహోవా నిన్ను తలగా నియమించునుగాని తోకగా నియమింపడు. నీవు పైవాడ వుగా ఉందువు గాని క్రింది వాడవుగా ఉండవు.**

❖ **<u>మనకు అనుగ్రహించినబడినది</u>:-**

ముందుగా ఈ వాగ్ధానాలు అబ్రహాముకు, ఆ తరువాత అతని భౌతిక సంబధమైన పిల్లలకు ఆ తరువాత విశ్వాసం ద్వారా ఆత్మీయ సంతానమైన మనకు అనుగ్రహించబడినది.

- **గలతీయులు3:6,7&14 అబ్రాహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా యెంచ బడెను. కాబట్టి విశ్వాస సంబంధులే అబ్రాహాము కుమారులని మీరు తెలిసి**

కొనుడి. ఇందును గూర్చిమ్రాను మీద వ్రేలాడిన ప్రతి వాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది.

❖ **<u>నేటి కొరకు</u>:-**

❖ గమనించండి, అబ్రహాముకు ఇవ్వబడిన వాగ్దానాలు నేటి కొరకే. కానీ మనము పరలోకము వెళ్ళినప్పటికీ కాదు.

❖ మనం కొంచెం సమయాన్ని తీసుకొని నూతన సృష్టి యొక్క ఆశీర్వదాల కొరకు ఆయనకి కృతజ్ఞతా స్తుతులు చెల్లిద్దాం.

❖ తండ్రి, నేను పట్టణంలో దీవించబడినందుకు వందనాలు;

❖ నేను దేశములో దీవింపబడినందుకు వందనము.

❖ నేనున్నా స్థలమును దీవింపబడినందుకు వందనములు.

❖ నా గర్భఫల ఆశీర్వాదమును బట్టి వందనములు.

❖ నా పిల్లలు దీవింపబడినందుకు వందనములు.

❖ నా పశువుల దీవింపబడినందుకు వందనములు.

❖ నా తోట్టెను నింపి, నాకు అనుదినము ఆహారమిచ్చి నందు వందనములు.

❖ నేను లోపలికి వచ్చినప్పుడు, వెలుపలికి వెళ్ళి నప్పుడు దీవించబడినందుకు వందనములు.

❖ నాకు విరోధముగా ఒక శత్రువు రావడానికి ప్రయత్నం చేస్తే, వాడు ముందుగా ఓడిపోయాడని,

❖ నాకు తెలుసు అందుబట్టి నీకు వందనములు.

- ఒక దారిలో వచ్చిన వాడు ఏడు దారుల్లో పారి పోతాయి.
- ప్రభువా నేను చేయు ప్రతి కార్యమును సఫలీకృతం చేసినందుకు మీకు వందనములు.
- నేను నేడు, రేపు మరియు నా జీవితాంతము, నీ మార్గములో నడవబోవుచున్నాను.
- ప్రజలు నా జీవితాన్ని చూసినప్పుడు, వారు నా జీవితంలో నీవెంత గొప్ప వాడివో చూస్తారు. కాబట్టి నీకు వందనములు.
- మీరు నాకు అధికమైన సంవృద్ధిని ఇస్తున్నారు. కాబట్టి మీకు వందనములు.
- మీ యొక్క పరలోక ధ్వనిని తెరచి భూమి పై ఉన్న వారు సమృద్ధి నిస్తున్నందుకు వందనములు.
- నన్ను తలగా ఉంచావు గానీ తోకగా ఉంచలేదు.
- నన్ను పై వానిగా ఉంచావు గానీ క్రింద వానిగా ఉంచ లేదు, అందుకు నీకు వందనాలు.
- ప్రియమైన తండ్రి నీ ఆశీర్వదాలన్నిటికై నీకు వందనాలు!
- నిన్ను వెంబడించకుండా నేను ఇటు అటు తిరుగును.
- నేను యితర దేవతలను సేవించును.
- నీ ఆజ్ఞలు మరియు కట్టడాలన్నిటిని అనుసరిస్తాను. యేసు నామమున అడిగి వేడుకుంటున్నాను తండ్రి ఆమెన్!

# పాపము మరియుమరణంయొక్కనియమమునుండివిడిపించబడ్డాయి:-

❖ **కృప ద్వారా రక్షించబడ్డాము:-**

యేసుక్రీస్తును సొంత రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించిన వారి మీద పాపము ఎటువంటి న్యాయ సంబంధమైన అధికారాన్ని లేదా పరిపాలన కలిగియుండదని పౌలు గారు చెప్పారు. మనమిక ధర్మశాస్త్రము క్రింద జీవించము కానీ, మనము ధర్మశాస్త్రము మూలంగా రక్షించ బడలేదు, విమోచింపబడలేదు. కానీ కృప ద్వారా రక్షించబడి విమోచించబడ్డాయి.

- **రోమా6:14 మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైన వారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు.**
- **ఎఫెసీయులు2:8 మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే.**

కృప  అంటే అర్హత లేని దానికి అర్హతనివ్వటం.
దేవుడు అర్హత లేని మన పైన కృప చూపించడానికి మనము పాత్రులము కాదు గానీ మనము దానికి వ్యతిరేకమైన దానిని పొందుకోవడానికి పాత్రులమి. మానవులము అయిన మనము ధర్మశాస్త్రాన్ని నెరవేర్చలేము. కాబట్టి అది మనకి రక్షణను చేకూర్చదు. గానీ మరణాన్ని సంక్రమింపజేస్తుంది.

రక్షించడు అంటే ఏదో ఒకదాని నుంచి విడిపించబడటము (లేదా) రక్షించబడటము. ఇంతకి దేని నుంచి విడిపింప బడ్డాము?

## ❖ <u>శాపము నుండి విడిపింపబడ్డాము</u>:-

మన మిక మీదట పాపము మరియు మరణము యొక్క నియమము క్రిందలేము కానీ అలాగే మన మిక మీదట శాప నియమము క్రింద కూడా లేము. అయినాను, నూతన సృష్టి అయిన మనము మన హక్కులను తెలుసుకోకపోతే సాతాను మన పై శాపం మోపడానికి వచ్చినప్పుడు మనము ఓడిపోతాము. అయినప్పటికీ నూతన సృష్టి అయిన మనము మనకున్న హక్కులను మరియు భాగ్యము ఏమిటో తెలుసుకుంటే, ప్రతి యుద్ధంలో సులువుగా విజయం సాధించవచ్చు.

ఇవి మన పైకి దాడిచేయడానికి వచ్చినప్పుడు, (శాపములో పాలిభాగమైన ఇవి) నూతన సృష్టియైన మనము ధైర్యముగా ఈ మాటను పలకవచ్చు. **“నేను శాప నియమము నుంచి విడిపించబడ్డాను”.**

## ❖ <u>యేసయ్య మన కొరకు శాపమాయెను</u>:-

శాపము క్రింద ఏమి వర్తిస్తుందో అని తెలుసుకోవడం చాలా ప్రాముఖ్యం. మన కొరకు ఆయన ఏమి భరించాడో? అసలు శాపనియమము అంటే ఏమిటి? ఈ యొక్క పాఠాన్ని చదువుతుండగా, మనము సాతాను నుండి అంగీకరిస్తున్న వాటిని, అంగీకరించవలసిన అవసరం లేదని మనము తెలుసుకుంటాము.

దైవజనుడైన మోషే,

- **ద్వితీయోపదేశకాండం28:15&68 నేను నేడు నీ కాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను కట్టడలను నీవు అనుసరించి నడుచుకొనవలెనని నీ దేవుడైన యెహోవా సెలవిచ్చినమాట వినని యెడల ఈ శాపము లన్నియు నీకు సంభవించును. మరియు నీవు మరి ఎప్పుడును దీనిని చూడకూడదని నేను నీతో చెప్పిన మార్గమున యెహోవా ఐగుప్తునకు ఓడలమీద నిన్ను మరల రప్పించును. అక్కడ మీరు దాసులగాను దాసీలగాను నీ శత్రువులకు మిమ్మును అమ్మజూపు కొనువారుందురుగాని మిమ్మును కొనువాడొకడైన నుండడు.**

శాపములో భాగమైన వాటిన్నంటిని తెలియజేశారు. (ఆ వాక్యాన్ని అంతటిని చదివితే చాలా మంచిది). అవిధేయత వలన వచ్చే శాపాలను కూడా మోషే గారు వ్రాసారు. దీని గూర్చి క్లుప్త వివరణను మనం చూద్దాం.

- **ద్వితీయోపదేశకాండం28:15&20 నేను నేడు నీ కాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను కట్టడలను నీవు అనుసరించి నడుచు కొనవలెనని నీ దేవుడైన యెహోవా సెలవిచ్చినమాట వినని యెడల ఈ శాపము లన్నియు నీకు సంభవించును. నీవు నన్ను విడిచి చేసిన నీ దుష్కార్యములచేత నీవు హతము చేయబడి వేగముగా నశించువరకు, నీవు చేయ బూనుకొను కార్యములన్నిటి విషయములోను యెహోవా**

శాపమును కలవరమును గద్దింపును నీ మీదికి తెప్పించును.

## శాపనియమం అంటే ఏమిటి? ధర్మశాస్త్రమును అనుసరించకపోవటం ద్వారా కలిగే శిక్షలు ఏమిటి?

- తెగులు మరియు రోగాలు
- జ్వరము మరియు బాధలు
- భరించలేని వేడి మరియు కరువు
- చీడ మరియు బుజు
- ఇత్తడి ఆకాశము, ఇనుపభూమి
- దుమ్ము మరియు బుగ్గి వంటి వర్షము
- ఓటమి
- సమస్తమైన జంతువులకు మరియు పక్షులకు గానీ శరీరము ఆహారమగును.
- పుంటి చేతను, మూలవ్యాధి చేతను, కుష్టు చేతను గజ్జి చేతను
- వెర్రితనము, గ్రుడ్డితనము, హృదయ విస్మయం
- అన్నింటిలోను అపజయము, హింస మరియు దోచు కొనబడుదువు.
- ప్రియమైన వారినీ, ఇంటినీ కష్టార్జితాన్ని పిల్లలను మరియు ఆస్తిపస్తులను సమస్తాన్ని కోల్పోదువు.

ఇది పట్టిక యొక్క ప్రారంభమే.

❖ **<u>వాస్తవంగా అన్వయించుకోవడం</u>:-**

ద్వితీయోపదేశకాండంలో ఉన్న శాపాలను మరల చదవ డానికి సమయం తీసుకొనండి. గానీ యేసయ్య నిన్ను

సమస్తమైన శాపము నుండి మరియు చట్టము నుండి విడిపించాడని గుర్తు చేసుకొని వీటిని చదివే ముందు **"యేసయ్య నన్ను దేని నుండి విడిపించారు"**. ఉదాహరణకు, యేసయ్య నన్ను తెగులు మరియు రోగాల నుండి విడిపించారు. యేసయ్య నన్ను జ్వరము మరియు బాధల నుండి విడిపించారు మరియు యేసయ్య నన్ను భరించలేని పేడి మరియు కరువు నుండి విడిపించాడు.

యేసు ప్రభువు కల్వరి శిలువలో మేకులు దిగ్గొట్టబడి నప్పుడు, మనం నీతిమంతులమవడానికి ఆయన మన కొరకు శాపమాయెను. ఆయన నిత్యజీవమనే బహు మనాన్ని మాత్రమే ఇవ్వలేదు. కానీ విజయవంతమైన జీవితానికి కావలసిన సమస్తాన్ని అనుగ్రహించెను.

సాతాను మన పైకి శాపాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేసినప్పుడు మనము ఈ విధంగా చెప్పాలి.

సాతానా! నీవి పని చేయలేవు! ఎందుకంటే యేసయ్య నన్ను శాపము నుండి విడిపించాడు.

## ❖ <u>గతం నుండి విడుదల</u>:-

అనేకమార్లు మనం పాపం చేశామని, కాబట్టి శాపాన్ని పొందు కోవాలని లేదా ఈ శాపము పలనా పాపము బట్టి సంభవించినది అని సాతాను మనలను ఒప్పింపజేస్తాడు. వాడు మన మీద మోపిన దానికి మనం పాత్రులమని అనుకుంటాము.

శాపమనేది పాపానికి ఫలితంగా వస్తుందని సాతాను చెప్పడం సరియైనదే కానీ యేసయ్య మన ప్రాయశ్చిత్తానికి వెలను చెల్లించిచాడని, కాబట్టి పాపం బట్టి వచ్చిన శాపాన్ని మనం భరించాల్సిన అవసరం లేదని వాడు జ్ఞాపకము చేయడు.

- **II కోరంథీయులు5:17 కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;**

❖ **<u>విజయవంతముగా జీవించడం</u>:-**

నూతన సృష్టియైన మనము పాపము మరియు మరణ నియమము నుండి విడుదల పొందాము. మనము ప్రతి విధమైన పాపము నుండి, పాప శిక్ష నుండి మరియు శాపము నుండి విడుదల పొందాము.

- **రోమా8:2 క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను విడిపించెను. ఎట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దానిని దేవుడు చేసెను.**

ఒకవేళ మనం పాపం చేస్తే దేవుని దగ్గర దానిని ఒప్పుకుంటే, దాని కొరకు క్షమాపణ కోరుకోవాలి.

- **Iయోహాను1:9 మన పాపములను మనము ఒప్పు కొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.**

మనం మన పాపాన్ని ఒప్పుకోనిప్పుడు, ఆ పాపం యొక్క ఏలుబడి నుండి విడుదల పొందుతాము. మనము సమస్తమైన దుర్నీతి నుండి విడిపింపబడతాము. సాతాను ఇంకా అపరాధ భావము మరియు నింద ద్వారా మన మీద నేరారోపణ చేసి మనలను ఓడించలేదు.

పాపము, ధుని శాపము, పాప నియమము మరియు మరణ నియమముకు మనలను ఓడించడానికి ఎట్టి విధమైన న్యాయపూర్వపు హక్కు లేదు. మన జీవితంలో నూతన సృష్టి యొక్క ఆశీర్వాదాలతో మనం జీవించవచ్చు.

❖ **<u>జయించే శక్తి</u>:-**

అబ్రహాము కలిగిన విశ్వాసము అతనికి నీతిగా ఎంచబడినది. విశ్వాసము ద్వారా మనము అబ్రహాము యొక్క ఆశీర్వాదాలను పొందుకోగలము.

యేసుక్రీస్తు వచ్చి ధర్మశాస్త్రము వలన కలిగిన శాపాన్ని తీసివేసేను. విశ్వాసము వలన, మనము మన రాక్ష్నను పొందుకుంటాము. విశ్వాసము ద్వారా, మనము ఈ లోక విషయాలను జయించగలము. విశ్వాసము మనకు జయించే శక్తిని ఇస్తుంది!

- **Iయోహాను5:4 దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు; లోకమును జయించిన విజయము మన విశ్వాసమే!**

నూతన సృష్టిగా, మనలో దేవుని విజయవంతమైన శక్తిని కలిగియున్నాం. ఆ శక్తి మన ద్వారా పనిచేయాలో వద్దో అనే నిర్ణయం. మన చేతిలో ఉంది. మనచుట్టుఉన్న పరిస్థితులను

బట్టి మనం దేవుని వాక్యాన్ని నమ్మవచ్చు లేదా నమ్మక పోవచ్చు.

మనం దేవుని వాక్యాన్ని విశ్వసించి ధైర్యంగా మాట్లాడుట ద్వారా ఆయన విజయవంతమైన శక్తిని మన ద్వారా విడుదల చేయవచ్చు. ఆయన వాక్యము మూలముగా మన విశ్వాసాన్ని బట్టి విజయం లభిస్తుంది.

మనము తప్పు చేశాము. అర్హత లేని పాపులం శాపంలో భాగమైన నిరాశ, నిస్పృహ, బాధ, వేదన, దరిద్రం వంటి వాటిని మనం జయించలేమని సాతాను చెబుతాడు.

- నూతన సృష్టి అయిన మనము సమస్తమైన నింద, అపరాధ భావము, ధర్మశాస్త్రము వలన కలిగిన శాపం నుండి విడుదల పొందామని దేవుని వాక్యం చెబుతుంది.
- అబ్రహాము యొక్క ఆశీర్వాదములన్నిటికీ మనము వారసులమని దేవుడు చెబుతున్నాడు.
- జయించే వారిగా మనము ఆయన యొక్క అద్భుతమైన ఆశీర్వాదాలలో నడవచ్చు అని దేవుడు చెబుతున్నాడు.
- యేసుక్రీస్తు నందు విశ్వాసలమైన మనము ఉండాలి అనుకున్నట్లుగా, ఆయన అనుగ్రహించిన అన్నింటిని పొందుకోవచ్చు.
- మనము సాతాను యొక్క అబద్ధాలకు బదులుగా దేవుని వాక్యాన్ని నమ్మటానికి నిర్ణయం తీసుకోవాలి.
- దేవుడు మనలకు ఏ రీతిగా చూస్తున్నాడో మనం అదే రీతిగా ఉండుటకు నిర్ణయం తీసుకోవాలి.

- మన గూర్చి దేవుడు చెప్పిన దానిని ప్రకటించడం ప్రారంభించాలి.
- యేసుక్రీస్తు నందు ఉన్న నూతనమైన సృష్టిగా ఉన్న మనము, మనఅద్భుతమైనహక్కులను ఆస్వాధించ వచ్చు.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు:-

1. **మనం అబ్రహాము కుటుంబానికి చెందిన వారమని అర్థం చేసుకోవడం ఎందుకని ప్రాముఖ్యం?**

2. **దేవుడు అబ్రహాముతో చేసిన నిబంధన వాగ్ధానంలో మీకు ప్రాముఖ్యమైన వాటిని వ్రాయండి?**

3. **ద్వితీయోపదేశకాండము28:15&68 వరకు ఉన్న వాక్యాల ఆధారంగా శాపనియమము నుండి మీరు విడుదల పొందారని కొన్ని ఒప్పుకోలును వ్రాయండి?**

***

# పాఠము-8

# నూతన సృష్టి యొక్క లాభాలు

## పరిచయం:-

యేసుక్రీస్తునందున్న విశ్వాసులకు నూతన సృష్టిగా మన యొక్క నీతిని గూర్చిన ప్రత్యక్షత అనేకమైన లాభాలను చేకూరుస్తుంది.

- **కీర్తనలు68:19** ప్రభువు స్తుతినొందును గాక అను దినము ఆయన మా భారము భరించుచున్నాడు దేవుడే మాకు రక్షణకర్తయై యున్నాడు.

## ❖ దేవునితో సహవాసం:-

దేవుని యొక్క మహిమ గల సన్నిధి వెలుగులో నూతన సృష్టియైన మనము సిగ్గు పడకుండా, ధైర్యంగా నడవటం చాలా గొప్ప లాభము. మనం దేవునితో మాట్లాడవచ్చు. ఆయనతో బహులోతైన దగ్గర సంబంధం కలిగి ఉండవచ్చు.

- **Iయోహాను1:3-7** మాతోకూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచినదానిని వినినదానిని మీకును తెలియజేయుచున్నాము.మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడనుఉన్నది. మన సంతోషము పరిపూర్ణ మవుటకై మేమీ సంగతులను వ్రాయు చున్నాము. మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమాన మేమనగా

**దేవుడు వెలుగైయున్నాడు; ఆయన యందు చీకటి ఎంత మాత్రమును లేదు. ఆయనతో కూడ సహ వాసము గల వారమని చెప్పుకొని చీకటిలో నడిచిన యెడల మన మబద్ధమాడుచు సత్యమును జరిగింప కుందుము. అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల. మనము అన్యోన్య సహవాసము గల వారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి ;**

మనము యేసుక్రీస్తును రక్షకుని క్రింద అంగీకరించినప్పడు, దేవునితో వ్యక్తిగతమైన సంబంధం కలిగి ఉండవచ్చు. ఇదే క్రైస్తవ్యానికి మిగిలిన మతాలకు మధ్య ఉన్న వ్యత్యాసము. మనము దేవుని యొక్క అనంతమైన కుటుంబంలో సభ్యుల మోతాము.

దేవునితో మనం కోల్పోయిన సంబంధము మరియు సహ వాసము మరల తిరిగి అనుగ్రహించుటయే దేవుని విమోచన కార్యము యొక్క ఉద్దేశ్యము.

వెబ్ స్టార్ అనే బ్రిడ్జిడ్ నిఘంటువు ప్రకారము సహవాసం అనే మాటకు కొన్ని నిర్వచనాలు ఉన్నాయి.

కలసి ఉండే స్థితి

- ❖ సమానమైన మరియు స్నేహభావంతో ఇద్దరు వ్యక్తులు అలవడం.
- ❖ సహవాసము
- ❖ సాన్నిహిత్యము

- ❖ లోతుగా తెలుసుకున్న స్థితి
- ❖ లాభనష్టాలు అశించకుండగా పంచుకోవడం

మనం దేవునితో సహవాసం చేయడాన్ని పిలువబడ్డాం.

- ➢ **Iకోరంథీయులు1:9 మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగిన వాడు.**

ఎంత అద్భుతమైన ఆలోచన. ఇవి దేవుడు మనలను, ఆయనతో సహవాసము కలిగి ఉండటానికి పిలిచాడు. దేవుడు మనతో సహవాసం కలిగి ఉండాలని ఆశిస్తున్నాను!

దేవునితో మనం కలిగి ఉండే లోతైన సంబంధము, ఆయన కుటుంబంలో ఉన్న తోటి సహోదర, సహోదరీతో కూడా అదే స్థాయిలో కొనసాగాలి. అపోస్తులుడైన యోహాను వ్రాస్తూ,

- ➢ **I యోహాను 3:4 పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము.**

## ❖ <u>సంతోషాన్ని చేకూర్చుట</u>:-

యేసుక్రీస్తుతోను మరియు యేసు క్రీస్తు నందు విశ్వాసులతో లోతైన, అంతరాయం లేని సహవాసము, సంతోషాన్ని చేకూరుస్తుంది.

- ➢ **కీర్తనలు16:11 జీవమార్గమును నీవు నాకు తెలియ జేసెదవు నీ సన్నిధిని సంపూర్ణసంతోషము కలదునీ కుడిచేతిలో నిత్యము సుఖములుకలవు.**

దేవునితో లోతైన సంబంధము కలిగియుండటం కన్నా మరియు ఆయన వాక్యాన్ని లోతుగా ధ్యానించడం కన్నా మించిన సంతోషం లేదు.

- **యిర్మీయా15:16 నీ మాటలు నాకు దొరకగా నేను వాటిని భుజించితిని; సైన్యముల కధిపతివగు యెహోవా, దేవా, నీ పేరు నాకు పెట్టబడెను గనుక నీ మాటలు నాకు సంతోషమును నా హృదయమునకు ఆనందమును కలుగజేయుచున్నవి.**

యేసుక్రీస్తులో నూతన సృష్టి యగుట గూర్చి ప్రత్యక్షత జ్ఞానాన్ని పొందిన విశ్వాసి సంతోషాన్ని కనుగొంటారు.

ఒకప్పుడు నిందా అపరాధ భావము మరియు దూషణ వంటి భావాలతో బోధించబడిన వారు నీటిని గూర్చిన ప్రత్యక్షత జ్ఞానాన్ని గూర్చి తెలుసుకొని బానిసత్వం నుండి పట్టారని సంతోషము మరియు ఆనందాన్ని మనం అనుభవిస్తాము.

నూతన సృష్టి యొక్క ప్రత్యక్షత జ్ఞానాన్ని అనుభవించిన వారై ఎటువంటి నేరారోపణ మరియు భయము లేకుండా చెప్పరాని సంతోషముతో దేవునితో లోతైన సంతోషం కలిగి ఉంటారు.

దావీదు ఈ సంతోషం గురించి వ్రాస్తూ,

- **కీర్తనలు32:1-2 తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు. యెహోవాచేత నిర్దోషి అని యెంచబడినవాడు ఆత్మలో కపటములేనివాడు ధన్యుడు.**

❖ <u>**తెగిపోయిన సంబంధం**</u>**:-**

పాపము చేస్తే, దేవునితో మనకున్న సంబంధం తెగిపోదు. మనమింక దేవుని పిల్లలం.

పాపము ద్వారా దేవునితో మనకున్న సహవాసం తెగి పోతుంది. మరొకసారి దేవునికి మనకి మధ్య పాపము అడ్డు గోడగా ఉంటుంది. అయినప్పటికీ దేవుని మహా కృప ద్వారా మనము దేవునితో కలిగియున్న సంబంధము వెంటనే పునరావృతం అవ్వడానికి ఆయన మార్గాన్ని సరళము చేశారు.

యోహాను గారు వ్రాస్తూ,

- **Iయోహాను1:8-10 మనము పాపము లేని వారమని చెప్పు కొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చు కొందుము; మరియు మనలో సత్య ముండదు.మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల, ఆయనను అబద్ధికునిగా చేయువార మగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు.**

ఒప్పుకోవడం అంటే పేరు పెట్టడం. మనం మన పాపాన్ని పేరు పెట్టి ఒప్పుకొని, మనము చేసిన పాపాన్ని కప్పిపుచ్చి, మనలకు మనం మోసం చేసుకోలేము. దానికి బదులుగా

మన పాపాన్ని దేవుని యెదుట మరియు మనకి మనం ఒప్పుకొని దేవుని కండ్ల యెదుట మరియు మన సొంత కండ్ల యెదుట వెంటనే ఒప్పుకోవాలి.

పాపము అంటే గురిని లేదా స్థాయిని తప్పడం. మనం పాపం చేసిన ప్రతీసారి మన ఆలోచనల ద్వారా మరియు మరియు తలంపుల ద్వారా దేవుని యొక్క పరిపూర్ణమైన నీతి యొక్క స్థాయిని తప్పుతున్నాం.

మనం ఆ స్థాయిని తప్పామని గుర్తించిన క్షణమందే మనము మన పాపాన్ని వెంటనే ఒప్పుకోవాలి. మరియు మన దుర్నీతి నుంచి శుద్దీకరించబడి దేవుడు ఇచ్చే క్షమాపణను పొందు కోవాలి.

## ❖ <u>దేవుని కృపాను నిందించడం</u>:-

నీతిని గూర్చి ప్రత్యక్షత జ్ఞానము లేని అనేక మంది దేవుని కృపను గూర్చి నిందించారు. వారు తమ చిత్తానుసారంగా పాపం చేసి దానిని ఒప్పుకోగానే దేవుని క్షమాపనను పొందు కుంటాం అని తప్పుగా భావించారు. యోహాను గారు దీనిని తరువాత వచనములో స్పష్టంగా వివరించారు. మనము మన జీవితంలో మన చిత్తానుసారంగా (తెలిసి) కూడా పాపాన్ని అనుమతించకూడదు.

- **Iయోహాను2:1 నాచిన్నపిల్లలారా, మీరు పాపము చేయ కుండుటకై యీ సంగతులను మీకు వ్రాయు చున్నాను. ఎవడైనను పాపము చేసినయెడల నీతి మంతుడైన**

**యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మన కున్నాడు.**

దేవుడు మనలను పాపానికి దూరంగా ఉండటానికి పిలిచాడు.

❖ **<u>అభివృద్ధి</u>:-**

తిరిగి జన్మించిన విశ్వాసి- నూతన సృష్టి వల్ల మనము నిజమైన అభివృద్ధిని పొందుకుంటాం. రెండు రకాల అభివృద్ధులు ఉన్నాయి. మొదటిది ప్రాణానికి సంబంధించినది. రెండవది ఆర్థిక వ్యవస్థకు సంబంధించినది. మనము మంచి ఆరోగ్యముతో మన ఆత్మ వర్ధిల్లిచున్న ప్రకారము మనము వర్ధిల్లాలని అపోస్తులుడైన యోహాను ద్వారా దేవుడు తెలియ జేశాడు.

- **IIIయోహాను1:2 ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను.**

దేవుడు అన్నింటి కన్నా ఏది ఆశిస్తున్నాడు? మనము మంచి ఆరోగ్యముతో మనము ఆత్మ విషయములో వర్ధిల్లుచున్న ప్రకారము అన్ని విషయములలో వర్ధిల్లాలని కోరుతున్నాడు.

## నీ ప్రాణము వర్ధిల్లడం అంటే ఏమిటి?

❖ **<u>ప్రాణము వర్ధిల్లడం</u>:-**

మన ప్రాణమే మన యొక్క తెలివి, భావోద్రేకం, ప్రాణం వర్ధిల్లటం అంటే మన మనసుని దేవుని వాక్యముతో నూతనపరచుకొని

మనదేహాన్ని సజీవబలియంగా సమర్పించి జ్ఞానములో (తెలివిలో) వర్ధిల్లి మరియు భావోద్రేకంగా వర్ధిల్లడమే. భౌతికమైన ఆరోగ్యానికి మరియు సమృద్ధికి ప్రాణం వర్ధిల్లడం అన్నది తెలిమెట్టు.

- **రోమా12:1-2 కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొను చున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్త మేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.**

దేవుడు తన ప్రజలను, తన నూతన సృష్టిని, ప్రాణంలో మరియు శరీరంలో వర్ధిల్లాలని కోరుకుంటున్నారు. నూతన సృష్టియైన మనుష్యులు ఇక మీదట లోక పద్దతిలో ఉండ కూడదు. కానీ, దేవుని వాక్యానుసారంగా ఉండాలి.

- **<u>ప్రక్రియ</u>:-**

నూతనంగా జన్మించిన మనుషులు రూపాంతరం చెందే ప్రక్రియలో ఉన్నారు. మరియు ఈ రూపాంతరం నిరంతరము దేవునివాక్యాన్ని చదువుట ద్వారా, వినుటద్వారా, ధ్యానించుట ద్వారా, విశ్వసించడం ద్వారా మరియు దేవుని వాక్య ప్రకారము పనిచేసి దీవించుట ద్వారా కలుగుతుంది.

సంపూర్ణమైన ఆరోగ్యానికి మరియు అభివృద్ధికి నూతన సృష్టి గూర్చిన ప్రత్యక్షత తెలుసుకోవడమే ప్రాముఖ్యమైన మొదటి మెట్టు. ఈ ప్రత్యక్షత విశ్వాసిని నేరారోపణ. నింద మరియు అపరాధ భావం నుండి విడిపిస్తాది, దీని ద్వారా విశ్వసి నూతన సృష్టి యొక్క ఆశీర్వాదాలన్నిటినీ (ప్రయోజనాలు) పొందు కుని, సంపూర్ణమైన ఆరోగ్యంలో మరియు అభివృద్ధిలో నడవడం ప్రారంభిస్తాడు.

❖ **<u>వివరించబడినది</u>:-**

నిజంగా దేవుని చేత అభివృద్ధి నొందిన దేవుని కుమారుని గూర్చి, 1వ కీర్తనలో వ్రాయబడినది.

- **కీర్తనలు1:1-3 దుష్టుల ఆలోచనచొప్పున నడువక పాపులమార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక; యెహోవా ధర్మ శాస్త్రము నందు ఆనందించుచుదివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును అతడు చేయు నదంతయు సఫలమగును.**

❖ **<u>నిజంగా అభివృద్ధి పొందిన వ్యక్తి ఎవరంటే:-</u>**

- ❖ దేవుని వాక్కు ప్రత్యక్షత ద్వారా విశ్వాసంతో మరియు విధేయతతో నడిచేవాడు.

- దేవునితో మరియు తోటి విశ్వాసులతో లోతైన సంబంధాన్ని మరియు ప్రేమను అనుభవిస్తూ నడిచే వాడు.
- చేయు పనులన్నిటిలో దేవుని సమాధానాన్ని మరియు సంతృప్తిని అనుభవించేవాడు.
- ఇతరుల యొక్క అవసరాలకి మరియు దేవునికి నిరంతరం పరిచర్య చేసేవాడు.
- అతని ఆర్ధిక వ్యవస్ధ మెరుగ్గా ఉండుట ద్వారా నిత్యము "మంచి కార్యం చేయడానికి ఎల్లప్పుడూ సంశిద్ధుడై ఉంటాడు".
- ఇతరుల యొక్క అవసరతలకు మరియు దేవునికి ధారాళంగా యిచ్చేవాడు.

## ❖ <u>ఆర్ధిక వ్యవస్థలో సమృద్ధి</u>:-

మనము ఇప్పుడు దాకా నేర్చుకునే దానికి వ్యతిరేకం ఏమిటంటే, ధనము చెడ్డది కాదు. ధనాపేక్ష సమస్తమైన కీడుకు మూలకారణము.

దేవుని యొక్క గొప్ప ఆజ్ఞను నెరవేర్చడానికి ధనం అనేది చాలా ప్రాముఖ్యమైనది. దేవుని యొక్క ఆర్ధిక సమృద్ధిని ఏ విధంగా పొందుకోవాలో మనము నేర్చుకోవాలి. తద్వారా మనము యేసుక్రీస్తు యొక్క సువార్తతో ప్రపంచాన్ని చేరి, నశించిపోయిన ఆత్మలను రక్షించవచ్చు.

మనము ఈ లోక విషయాల పై మన హృదయాన్ని నిలప కూడదని యోహాను గారు మనలను ముందుగానే హెచ్చరించారు. మనము మోస పూర్తి సంపదల మీద, జీవపు టంబపు ఆశలతో ఈ లోక వస్తువుల్ని మరియు మానవుల ఘనతను కోరుకోకూడదు.

మొదట దేవుని నీతిని మరియు ఆయన రాజ్యాన్ని వెతకమని దేవుడు చెప్పాడు. అప్పుడు ఆయన మనలను వస్తువులతో ఆశీర్వదిస్తాడు.

నూతన సృష్టియైన మనిషి, దేవుని నీతి గూర్చి ప్రత్యక్షత పొందిన తరువాత తన సొంత అవసరం కన్నా ఎక్కువగా దేవుని రాజ్యాన్ని మరియు ఆయన నీతిని వ్యాపించాలని కోరుకుంటాడు. అతడు దేవుని నీతిని మరియు దేవుణ్ణి వెతుకుతాడు. దేవుడు అతనికి(సమస్తమును) అను గ్రహిస్తాడు.

### ❖ <u>దేవునికి ఇవ్వడు</u>:-

దేవుడు తన ఆర్థికపరమైన ఆశీర్వాదాలను కుమ్మరించడానికి ఒక నిల్వచేయు ప్రదేశాన్ని వెతుకుటలేదు. కానీ ఆయన నదుల కోసం చూస్తున్నాడు. ఎవరైతే దేవుని రాజ్యానికి ఇస్తారో అలాంటి వారి కొరకు చూస్తున్నాడు.

యేసయ్య ఇలా చెప్పారు.

- **లూకా6:38 క్షమించుడి, అప్పుడు మీరు క్షమింప బడుదురు; ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను**

**మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని చెప్పెను.**

మనము దేవునికి విశ్వాసముతో మరియు విధేయతతో దేవునికి ఇస్తే ఆయన దానిని ఆశీర్వదించి విస్తరింపజేసి మనకి ఇస్తారు. తద్వారా మనము ఆయనకు మరలా ఇవ్వవచ్చు.

అభివృద్ధి అనేది నూతన సృష్టికి వాగ్దానం చేయబడిన ఆశీర్వాదం. దేవునికి లోబడే ప్రజలకు ఆయన ఆర్థికంగా ఆశీర్వస్తాడని నిబంధన చేశాడు.

## ❖ **ఆరోగ్యము మరియు స్వస్థత:-**

నూతన సృష్టి యొక్క మరొక ఆశీర్వాదమేమిటంటే వారి యొక దేహాలకు దేవుడు అనుగ్రహించు ఆరోగ్యము.

నూతన సృష్టిలో నీతిని గూర్చిన ప్రత్యక్షత మనలను బంధించిన నింద, నేరారోపణ మరియు అభద్రత భావం నుండి విడిపించి, తద్వారా మనం దేవుడి నుండి ధైర్యంగా స్వస్థత పొందుకోగలం.

మన పక్షాన యేసు ప్రభువు చేసిన విమోచన కార్యము బట్టి, మననిశ్చత్వం కొరకు రక్షణను మరియు మన శరీరానికి ఆరోగ్యాన్ని అనుగ్రహించాడు.

## ❖ ఆయన దెబ్బల ద్వారా స్వస్థత:-

రాబోయే మెస్సయ్య గూర్చి యెషయా ప్రవచించిన గొప్ప ప్రవచనములు, ఆయన మన స్వస్థత కొరకు స్పష్టంగా చెప్పారు.

- **యెషయా53:5 మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములనుబట్టి నలుగ గొట్ట బడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది.**

పేతురు గారు యేసుక్రీస్తు యొక్క విమోచన కార్యాన్ని వివరిస్తూ, యెషయా ప్రవక్త వాడిన అదే మాటలను ఉపయోగించి, ఆ ప్రవచనాన్ని రూఢిపరిచారు.

- **Iపేతురు2:24 మనము పాపముల విషయమై చని పోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసి కొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి.**

## ❖ యెహోవా రాఫా:-

ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు నుండి వచ్చిన తరువాత, దేవుడు వారికి యెహోవా రాఫాగా, స్వస్థపరచు దేవునిగా తన్ను తాను బయలుపరచుకున్నాడు.

- **నిర్గయకాండం15:26 మీదేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులైఆయనకట్టడలన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలు;**

దేవుడు ఎన్నటికీ మారడు స్వస్థత నేటి కొరకు కూడా!

## ❖ <u>దేవుని వాక్యం ఆరోగ్యాన్ని చేకూరుస్తుంది</u>:-

మానవ శరీరానికి అవసరమైన జీవము మరియు ఆరోగ్యము దేవుని వాక్యము ద్వారా వస్తుందని సొలొమోను రాజు చెప్పాడు.

- **సామెతలు4:20-22 నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము నా వాక్యములకు నీ చెవి యొగ్గుము. నీ కన్నుల యెదుటనుండి వాటిని తొలగిపోనియ్య కుము నీ హృదయమందు వాటిని భద్రము చేసి కొనుము. దొరికినవారికి అవి జీవమును వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.**

మనం దేవుని వాక్యానికి శ్రద్ధ చూపించి, ఆరోగ్యంగా జీవించడానికి వాక్యం ఏం చెప్తుందో అనే దానిని ధ్యానిస్తే, అది మన జీవితంలో వాస్తవం అవుతుంది. మన మనసు నూతన పరచబడే కొద్ది, మన శరీరాలు కూడా నూతనపరచబడతాయి. ఈ యొక్క ప్రత్యక్షత మన ఆత్మ నుండి మెదడుకు వెళ్తే, మనం ధైర్యంగా, విశ్వాసంతో దేవుని వాక్యాన్ని పలుకుతాము, అప్పుడు స్వస్థత మరియు ఆరోగ్యము వాస్తవమవుతుంది.

## ❖ గమనిక:-

స్వస్థత కొరకు లోతుగా ధ్యానించడానికి ఏ.ఎల్.గిల్ రచించిన "స్వస్థత కొరకు దేవుని స్వాస్థ్యము" అనే పుస్తకాన్ని చదవండి.

## ❖ దేవుని యొక్క శక్తి:-

మనలో ఉన్న పరిశుద్ధాత్మ శక్తిని విడుదల చేసే సామర్థ్యం అనేది నూతన సృష్టి యొక్క మరొక ఆశీర్వాదం.

## ❖ వ్యతిరేకపు ఆటంకాలు:-

అనేకమంది ఆత్మచేత నింపబడిన విశ్వాసులు తమ యొక్క వ్యతిరేక ఆలోచనల ద్వారా మరియు స్వీయ చిత్రము బట్టి తమలో ఉన్న దేవుని శక్తిని విడుదల చేయలేకపోయారు.

నూతనసృష్టిలో ఉన్న దేవుని నీతిని గూర్చిన ప్రత్యక్షత జ్ఞానము తెలియక అనేక మంది పాపాన్ని వారి జీవితంలో ఉండేటట్లుగా అనుమతించారు. వారు పాపము గూర్చిన గ్రహింపును కలిగియున్నారు. గానీ నీతిని గూర్చిన గ్రహింపు కల్గిలేరు. వారు తమ మట్టుకు తాము పాపులుగా చూసు కుంటూ వారి జీవితంలో ఎన్నడూ విజయం పొందలేకుండా ఉన్నారు. వారు తమ జీవితంలో పరిశుద్ధాత్మ దేవుని దుఃఖ పరుస్తూ ఆర్పివేస్తున్నారు.

- **ఎఫెసీయులు4:30-31 దేవుని పరిశుద్ధాత్మను దుఃఖ పరచకుడి; విమోచనదినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు. సమస్తమైన ద్వేషము,**

**కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి.**

పాపపు గ్రహింపు కలిగిన మనిషి పాపంలో కొనసాగు తుంటాడు. పరిశుద్ధాత్మ దేవుని దుఃఖపరచి శక్తి లేకుండా ఓటమితో జీవిస్తుంటాడు.

## ❖ <u>నీతిని గూర్చిన ప్రత్యక్షత</u>:-

నీతిని గూర్చిన ప్రత్యక్షత కలిగిన మనిషి తన్ను తాను నీతి మంతునిగా చూసుకుంటాడు. దేవుడు వారిని ఏ రీతిగా ఉండుటకు సృజించాడో వారు తమ్మును తాము అదే రీతిగా చూసుకుంటారు. వారు తమ మట్టుకు తాము, యేసుక్రీస్తు చేసిన పనులను చేస్తున్నట్లుగా చూస్తూ, నీతిమంతులుగా, దేవునితో సహవాసము కలిగి, ఆయన ద్వారా ఇతరులకు పరిచర్య చేయడానికి వాడబడుతుంటారు.

వారు తమ మట్టుకు తాము దేవుని యొక్క అభిషేకాన్ని వారి జీవితం ద్వారా బయలుపరుస్తూ, యేసయ్య చెప్పినట్లుగా, వారి జీవితంలో మరియు పరిచర్య ద్వారా జీవజలనదులు ప్రవహిస్తాయి. యేసయ్య ఈ విధంగా చెప్పారు.

- **యోహాను7:38నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవ జల నదులు పారునని బిగ్గరగా చెప్పెను.**

## సాక్ష్యము చెప్పుటకు శక్తి:-

మనము పరిశుద్ధాత్మ దేవునిలో బాప్తిస్మము పొందినప్పుడు, యేసుక్రీస్తు కొరకు ప్రభావితమైన సాక్షిగా ఉండవచ్చును. అందు నిమిత్తము శక్తిని పొందుకోవాలని యేసయ్య చెప్పారు.

- **అపోస్తులు1:8 అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును;**

### ❖ <u>అద్భుతాలు మరియు సూచక క్రియలు</u>:-

నశించిపోయిన వారిని చేరుటకు అద్భుత సువార్త అనేది దేవుని యొక్క ప్రణాళిక దేవుని సువార్తను ప్రకటించినప్పుడు దానిని అద్భుత అద్భుతాలు, సూచక క్రియలు మరియు మహత్కార్యాలు దానిని రుజువు పరుస్తాయి.

యేసయ్య ఈ భూమిని విడిచే ముందు తన శిష్యులతో ఈ మాటలను తెలియజేశారు.

- **మార్కు16:15-20 మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును. నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్య ములను వెళ్లగొట్టుదురు; క్రొత్తభాషలు మాట లాడుదురు, పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకర**

మైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను. ఈలాగు ప్రభువైన యేసు వారితో మాటలాడిన తరువాత పరలోకమునకు చేర్చుకొనబడి, దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడయ్యెను. వారు బయలుదేరి వాక్య మంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి, వెనువెంట జరుగుచువచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమేన్.

నూతన సృష్టి యొక్క ప్రత్యక్షత ద్వారా, విశ్వాసులు యేసు క్రీస్తును, పరిశుద్ధాత్మ దేవుని శక్తితో ధైర్యముగా ప్రకటిస్తారు.

## ❖ భయము నుండి విడుదల:-

మనుష్యుల యొక్క భయము ద్వారా ఎటువంటి ఆటంకము ఉండదు. మనం ధైర్యంగా ఈ మాటలను ప్రకటిస్తాము.

- **II తిమోతి1:7-8 దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనము గల ఆత్మ నియ్యలేదు. కాబట్టి నీవు మన ప్రభువు విషయమైన సాక్ష్యమును గూర్చియైనను, ఆయన ఖైదీనైన నన్నుగూర్చియైనను సిగ్గుపడక, దేవుని శక్తిని బట్టి సువార్తనిమిత్తమైన శ్రమానుభవములో పాలివాడవై యుండుము.**

నూతన సృష్టి యొక్క ప్రత్యక్షత కలిగిన విశ్వాసులు సిగ్గు పడకుండా మరియు భయపడకుండా యేసుక్రీస్తును గురించి సాక్ష్యమిస్తారు.

వారు ధైర్యముగా ఈ మాటలను పలుకుతారు.

- **ఫిలిప్పీయులు4:13 నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను.**

❖ **<u>ఆటంకపరచని శక్తి</u>:-**

నూతన సృష్టి యొక్క ప్రత్యక్షతను కలిగిన విశ్వాసులు దేవుని యొక్క ఆటంకపరచలేని శక్తి, అద్భుతాలు, సూచక క్రియలు మరియు స్వస్థత ద్వారా వెల్లడి చేస్తారు.

ఇక మీదట వారి శరీరాలలో నుండి దేవుని శక్తి వెల్లడి చేసి రోగుల మీద చేతులుంచి, వారిని స్వస్థపరుస్తారు. దురాత్మలను ధైర్యముగా వెళ్లగొడతారు. ఎటువంటి నేరారోపణ, నిందా స్వభావం వారిని ఎంత మాత్రము ఆటంకపరచదు.

నూతన సృష్టి యొక్క ప్రత్యక్షత కలిగిన మనిషి దేవునితో సహవాసము చేయుట వలన కలిగే ఆశీర్వాదాలను, సంతోషము, ఆరోగ్యము, స్వస్థత, అభివృద్ధి మరియు ఆటంక పరచని దేవుని శక్తిని అనుభవిస్తూ ఉంటారు.

ఈ ఆశీర్వాదాలన్నీ విశ్వాసులు మాత్రమే అనుభవిస్తారు. వారు మృతతుల్యమైన పాపపు లోకంలో దీనిని విడుదల చేయాలి.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు:-

1. నిందా, నేరారోపణ మరియు అభద్రత భావము వంటి ఆలోచనలు విశ్వాసిని దేవుని సహవాసం నుండి ఏ విధంగా దూరపరుస్తాయి?

2. దేవుడనుగ్రహించే స్వస్థత ఒక వ్యక్తి యొక్క శరీరంలో బయలుపరచబడడానికి నూతన సృష్టి మరియు నీతిని గూర్చిన ప్రత్యక్షత ఏ విధంగా తోడ్పడుతుంది?

3. ఒక విశ్వాసి యేసుక్రీస్తు కొరకు ధైర్యముగా మరియు ప్రభావితంగా సాక్ష్యా మివ్వడానికి నూతన సృష్టి మరియు నీతిని గూర్చిన ప్రత్యక్షత జ్ఞానము ఏ విధంగా తోడ్పడుతుంది?

***

# పాఠము-9

# దైవిక స్వరూపంలో పాలి భాగస్థులం

## దేవుని యొక్క స్వభావం:-

యేసుక్రీస్తును మనం సొంత రక్షకుడి కింద అంగీకరించిన క్షణమందే, మనము నూతన సృష్టి అవుతాము. మన కొత్త స్వభావాన్ని పొందుకుంటాము. అది సాక్ష్యాత్తు దేవుని యొక్క స్వభావమే. దేవుని యొక్క స్వభావంలో పాలు పంపులు పొందుకోవడం ఎంత గొప్ప విషయమో!

- **II పేతురు1:4 ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్య ములును అత్యధికము లునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోక మందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావము నందు పాలివారగు నట్లు వాటిని అనుగ్రహించెను**

❖ **<u>అసలు దేవుని యొక్క స్వభావం అంటే ఏమిటి?:-</u>**

దైవిక స్వభావంలో, దేవుని యొక్క లక్షణాల్లో భాగాలు ఉంటాయి. అవి దేవునికి మాత్రమే సొంతము. అవేమిటంటే?

- నిత్యుడు – ఆది అంతము లేనివాడు
- మారనివాడు – ఎన్నడూ మారడు
- సర్వాంతర్యామి – అన్ని చోట్ల ఉన్నవాడు
- సర్వశక్తి సంపన్నులు – సర్వశక్తి గలవాడు

అయినప్పటికీ, దేవుని యొక్క స్వభావంలో కొన్ని భాగాలను మన రక్షణ సమయమప్పుడు ఆయన మనకు ఆపాదించాడు. అవి మన నూతన సృష్టిలో అంతరంగ భాగాలు అవుతాయి. మనకు ఇవి ఇవ్వబడ్డాయి.

నీతి, పరిశుద్ధత, ప్రేమ, మంచితనము, కృప మరియు కనికరము.

మన రక్షణ పొందిన క్షణమప్పుడు దేవుని స్వభావంలో ఈ భాగాలు నూతనసృష్టి అయిన మనకి ఆపాదించ బడతాయి.

❖ **<u>వాగ్ధానం ద్వారా బయలుపరచబడతాయి</u>:-**

దేవుని యొక్క శక్తి ద్వారా మనకి సమస్తమును జీవమునకును మరియు భక్తికి ఇవ్వబడ్డాయి. దేవుని యొక్క వాక్యప్రత్యక్షత ద్వారా మనము దైవిక స్వభావంలో పాలి భాగస్థూలమవుతాము. ఇవన్నీ మనకి గొప్ప మరియు ప్రశస్థమైన వాగ్ధానాల ద్వారా యివ్వ బడతాయి.

- **IIపేతురు1:2-4 తన మహిమను బట్టియు, గుణాతిశ యమును బట్టియు, మనలను పిలిచిన వాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవ**

**శక్తి, జీవమునకును భక్తికిని కావలసిన వాటి నన్నిటిని మనకు దయచేయు చున్నందున, దేవుని గూర్చి నట్టియు మన ప్రభువైన యేసును గూర్చి నట్టియునైన అనుభవజ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక. ఆమహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగు నట్లు వాటిని అనుగ్రహించెను.**

❖ **<u>పాలిభాగస్థులమయ్యాము</u>:-**

మన అనుభవంలో, దైవిక స్వభావంలో పాలి భాగస్థుల కాకుండా మన ఆత్మలో దైవిక స్వభావం కలిగియుండుట సాధ్యమే అపోస్తులైన పౌలు రాస్తూ,

➢ **ఫిలిప్పీయులు2:12-13** కాగా **నాప్రియులారా, మీరెల్లప్పుడును విధేయులైయున్న ప్రకారము, నా యెదుట ఉన్నప్పుడు మాత్రమే గాక మరి యెక్కువగా నేను మీతో లేని యీ కాలమందును, భయముతోను వణకుతోను మీ సొంతరక్షణను కొన సాగించుకొనుడి. ఎందుకనగా మీరు ఇచ్ఛ యించుట కును కార్యసిద్ధి కలుగజేసి కొనుటకును, తన దయా**

**సంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగ జేయువాడు దేవుడే.**

మన రక్షణ సమయమందు, మన ఆత్మలో దేవుని లక్షణాలను కలిగియుంటాం, గానీ కాలం గడిచే కొద్దీ అభ్యాసము ద్వారా అవి మన మనసులో మరియు శరీరంలో భాగమవుతాయి. విశ్వాసులందరూ తమ ఆత్మలో దైవిక స్వభావంలో పాళీ భాగస్థులు. అయినప్పటికీ నూతన సృష్టి యొక్క ప్రత్యక్షత జ్ఞానంతోని మన శరీరాలలో మరియు ప్రాణంలో దైవిక స్వభావంలో పాలిభాగస్థూల మవుతాం.

దైవిక స్వభావాన్ని ముందుగానే పొందుకున్నామనే ప్రత్యక్షత జ్ఞానం యొక్క సత్యముతో మనము దానిలో పాలి భాగస్థూలమై ఆశ్వీదించవచ్చు.

మనం దేవుని వాక్యాన్ని ధ్యానించి విశ్వాసముతో దేవుని వాక్యపు వాగ్ధానాలను ఒప్పుకుంటే, అప్పుడు మాత్రమే మన ప్రాణంలో మరియు శరీరంలో దైవిక స్వభావంలో పాలిభాగస్థూలమవుతాము.

మనం నూతనంగా జన్మించబడిన ఆత్మ దైవిక స్వభావంతో ఆపాదించబడినప్పుడు, మన శరీరంలో మరియు ప్రాణంలో కూడా దైవిక స్వభావంలో కూడా ఏ విధంగా పాలుపంపులు పొందుకోవచ్చు. ఈ పాఠములో మనము చూస్తాము.

## ❖ ఆయన వల్లే మారుట:-

క్రీస్తులో ముందుగా నిర్ణయించబడిన మనము ఆయన స్వరూపంలోనికి మార్చబడాలి.

- **రోమా8:29 ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను.**

నూతన సృష్టి యొక్క ఆత్మ దేవుని స్వరూపంలో సృజించ బడినది. క్రైస్తవులు తమ ప్రాణాలను మరియు శరీరాలను యేసుక్రీస్తు స్వరూపములోనికి రూపాంతరం చెందే ప్రక్రియలో ఉన్నారు.

## ❖ రూపాంతరం చెందే ప్రక్రియ:-

అపోస్తులడైనపౌలు రోమీయులకు రాస్తూ,

- **రోమా12:1-2బట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను. ఇట్టిసేవమీకుయుక్త మైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని**

**చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారినూతనమగుటవలనరూపాంతరముపొందుడి.**

నూతన సృష్టిగా, మనమిక మీదట లోకానికి చెందిన వారము కాదు. మనము దైవకుమారుని యొక్క స్వరూపం లోనికి మార్చబడటానికి నిరంతరము రూపాంతరం చెందాలి.

## ❖ <u>ప్రస్తుత శరీరాలు</u>:-

మన దేహాలను సంపూర్ణంగా దేవునికి సమర్పించడం ద్వారా రూపాంతర ప్రక్రియ మొదలవుతుంది. మన దేహము పరిశుద్ధాత్మ దేవుని ఆలయము వాటిని **"సజీవ బలియాగంగా"** సమర్పించాలి.

యేసుక్రీస్తులో ఉన్న దైవిక స్వభావంలో మనము పాలి భాగస్థులవుటకు, మనము అనుదినము మన జీవితాన్ని యేసుక్రీస్తు యొక్క ప్రభుత్వానికి అప్పజెప్పు కోవాలి.

## ❖ <u>మనసును నూతనపరచుకొనుట</u>:-

మన శరీరం రూపాంతరం చెందుతుండగా, మన ప్రాణము కూడా మనసు నూతనపరచుకొనే ప్రక్రియ ద్వారా నూతన పరచుకోవాలి.

మనము నిత్యము దేవుని వాక్యాన్ని చదువుతూ, వింటూ, ధ్యానిస్తూ, విశ్వసిస్తూ మరియు దాని ప్రకారము పనిచేసి నప్పుడు రూపాంతర ప్రక్రియ సంపూర్తిగా పూర్తి అవుతుంది.

ఇది పరిశుద్ధాత్మ దేవుని యొక్క అసాధారణమైన కారణము.

ఈ అసాధారణమైన ప్రక్రియ ద్వారా, మన ప్రాణము మరియు శరీరము దేవుని యొక్క దైవ స్వభావంలో పాలి భాగస్థులవుతాయి.

❖ <u>దేవుడు మనలో పనిచేస్తున్నారు</u>:-

గలతీ సంఘంలో ఉన్న విశ్వాసుల్లో, క్రీస్తు ఏర్పడాలని పౌలు ప్రసవించు స్త్రీ వలె ప్రార్థన చేశాడు.

- **ఫిలిప్పీయులు2:13 ఎందుకనగా మీరు ఇచ్ఛ యించుటకును కార్యసిద్ధి కలుగజేసి కొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే.**

యేసుక్రీస్తు యొక్క స్వరూపము ఏర్పడేంతవరకూ, దేవుడు నూతన సృష్టిలో తన పనిని కొనసాగిస్తూ ఉంటాడు. మనం దేవుణ్ణి, మనలో పనిచేయడానికి ఎంత ఎక్కువ అనుమతి ఇస్తే, అంత ఎక్కువగా మనము క్రీస్తు స్వరూప్యములోనికి మార్చబడతాము.

❖ <u>గమనిక</u>:-

మనం ఇప్పటికీ దేవుని యొక్క నీతిని గూర్చి మరియు అది మనకు ఏ విధంగా ఆపాదించబడుతుందో అనే విషయాన్ని చదివాము. నీతి అనేవి దేవుని యొక్క లక్షణం. ఈ యొక్క పథంలో మీకు దేవుని యొక్క నీతిని గూర్చి మరియు నీ రక్షణ సమయమందు ఆ నీతి మీకు ఏ

విధంగా ఆపాదించబడుతుందో అనే విషయము మీకు తెలుసు అనుకుని దేవుని యొక్క మిగిలిన లక్షణాలను ధ్యానించబోతున్నాం.

## ఆయన పరిశుద్ధతలో పాలిభాగస్థూలం:-

### ❖ దేవుడు పరిశుద్ధుడు:-

దేవుని యొక్క పరిశుద్ధత వివరించడానికి వీలులేనంత సంపూర్ణమైనది, గొప్పది మరియు పరిపూర్ణ స్వచ్ఛత కలిగినది. అది మనలను పాపము నుంచి మరియు సమస్తమైన రీతి నుండి వేరుచేస్తుంది.

దేవుడు ఆయన ఉనికిలో మరియు మార్గమన్నిటిలో పరిశుద్ధుడు. దేవదూతలు ఆయన పరిశుద్ధుదని ప్రకటిస్తున్నాయి.

- **యెషయా6:3 వారుసైన్యముల కధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు; సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయు చుండిరి.**

### ❖ పరిశుద్ధంగా ఉండాలని ఆజ్ఞాపించబడ్డాము:-

మన నూతన సృష్టి యొక్క ఆత్మ దేవుడు ఎంత పరిశుద్ధుడో, అది కూడా అంత పరిశుద్ధమైనది.
అపోస్తులుడైన పౌలు రాస్తూ,

- **ఎఫెసీయులు1:4 ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమకుకీర్తి కలుగునట్లు,**

యేసుక్రీస్తు యొక్క స్వారూప్యములోనికి మన ప్రాణాలు మరియు శరీరాలు రూపాంతరం చెందే ప్రక్రియలో ఉన్నాయి. మన అనుదిన జీవితంలో మనము పరిశుద్ధంగా ఉండడానికి మనము తీర్మానం తీసుకోవాలి. ఇది అనుభవించే (ఆవరించే) పరిశుద్ధత

- **లేవీయకాండము19:2 మీరు పరిశుద్ధులై యుండ వలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను.**

మన నడక యందు పరిశుద్ధంగా ఉండడానికి తీర్మానం తీసుకోవాలి. మన జీవితాలను పరిశుద్ధమైన పాత్రలుగా దేవునికి సమర్పించాలి. మన మట్టుకు మనము పాపానికి వచ్చిన వారిగా భావించుకుని యేసుక్రీస్తు కొరకు జీవించాలి. ఇది ఆచరించే ప్రక్షాళన లోకసంబంధమైన ఆచారాలు నుంచి వేరుపరచబడి యేసుక్రీస్తు కొరకు ప్రతిష్టించబడడం మన అనుదిన జీవితంలో మరియు ప్రవక్తనలో యేసుక్రీస్తు వలె మారడం.

- **I పేతురు1:15-16కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీ కుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచిన వాడు**

**పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి.**

మనము పరిశుద్ధంగా జీవించాలని ఆజ్ఞాపించబడ్డాము. ఇది దేవుని పరిశుద్ధత యందు పాలిభాగస్థూలం అవుట ద్వారా మాత్రమే సాధ్యము.

## ఆయన ప్రేమలో పాలిభాగస్థూలం:-

- ❖ **<u>దేవుడు ప్రేమైయున్నాడు</u>:-**

దేవుడు స్వభావికంగా ప్రేమైయున్నాడు. సమస్తమైన ప్రేమకు ఆయనే మూలము.

- ➢ **Iయోహాను4:16 మనయెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగినవారమై దాని నమ్మికొని యున్నాము;దేవుడుప్రేమాస్వరూపియైయున్నాడు, ప్రేమయందు నిలిచి యుండువాడు దేవునియందు నిలిచియున్నాడు, దేవుడు వానియందు నిలిచి యున్నాడు.**

దేవుడు తన ప్రశస్తమైన కుమారుని మానవులకి బహుమానంగా యిచ్చుట ద్వారా తన యొక్క గొప్ప ప్రేమను తెలియజేశారు.

- ➢ **రోమా5:8 అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చని పోయెను.**

- **యోహాను3:16 దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.**

## ❖ <u>నాలుగు రకాలైన ప్రేమలు</u>:-

ఈ నవీన ప్రపంచంలో, "ప్రేమ", అనేది తప్పుగా అర్ధ మవుతుంది. కాబట్టి గ్రీకు భాషలో ప్రేమకు ఉపయోగించ బడిన నాలుగు పదాలను తెలుసుకోవడం మంచిది.

ఏరోస్ (eros) ఇది లైంగిక ప్రేమ. ఈ పదము కొత్త నిబంధనలో వాడబడలేని ఇది భార్య, భర్తల మధ్య దేవుని చేత నియమించబడిన ప్రేమ పరమగీతాలలో ఇది వివరించ బడినది. ఈ లోతైన ప్రేమ వ్యక్తపరచడాన్ని దేవుడు వివాహ వ్యవస్థ బయట దీనిని నిరాకరించారు.

## ❖ <u>స్టార్గ్ (storge)</u>:-

ఇది లైంగికమైన ప్రేమ కాదు. ఇది కుటుంబంలో ఉండే ప్రేమానురాగాలు ఈ పదము ఫిల్లో స్టార్గ్ (phillostorges) అనే విశేషణ పదానికి మూల పదంగా వాడబడినది. మృదువైన ఆప్యాయత అని దీని అర్ధం.

- **రోమా12:10 సహోదర ప్రేమ విషయములో ఒకని యందొకడు అనురాగముగల వారై, ఘనత విషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి.**

స్టార్గ్ అనేది భౌతికమైన కుటుంబంలో మరియు ఆత్మీయమైన కుటుంబంలో ఒకరి మధ్య ఒకరు చూపించుకునే ప్రేమ.

## ❖ ఫిలియా (Philio):-

ఇది లాజర్ కు మరియు యేసుక్రీస్తుకు మధ్య ఉన్న ప్రేమను వర్ణించడానికి ఉపయోగించబడినది.

- **యోహాను11:3 అతని అక్క చెల్లెండ్రుప్రభువా, యిదిగో నీవు ప్రేమించువాడు రోగియై యున్నాడని ఆయనయొద్దకు వర్తమానము పంపిరి.**

ఫిల్లోస్ (philos) అనే మరొక పదము మనకి చాలా ఇష్టమైన, అభిమానించే వ్యక్తి పై చూపించే ప్రేమకు వాడబడినది.

- **యోహాను15:13 తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు.**

ఈ రకమైన ప్రేమ భార్యాభర్తల మధ్య ఒకరి కొరకు మరొకరికి ఉండేది. (Philantrous) ఫిలాన్ ట్రోస్ యేసయ్య లాజర్ పై కలిగియున్న లోతైన అప్యాయ సంబంధంతో పాటు, ఈ సంబంధాన్ని దావీదు మరియు యోనాతాను మధ్య చూస్తాము. ఈ ప్రత్యేకమైన ప్రేమ చాలా దగ్గర సంబంధం ఉన్న కొంతమంది ప్రజల మధ్య, ఇద్దరి మధ్య కనబడుతుంది.

అగాపే (Agape) ఇది లైంగిక సంబంధం కానీ, విశ్వాసి యొక్క జీవితంలో ఆత్మ ఫలము ద్వారా బయలు పరచబడే దేవుని ప్రేమ.

- **గలతీయులు5:22-23 అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశా నిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియులేదు.**

అగాపే ప్రేమ అసాధారణమైన ప్రేమ. దేవుని ప్రేమ మన హృదయంలో పరిశుద్ధాత్మ ద్వారా కుమ్మరించబడి, మన క్రియల్లో మరియు జీవితం ద్వారా బయలుపరచ బడుతుంది.

ఇది దేవుడి నుంచి వచ్చిన ప్రేమ కాబట్టి నూతన సృష్టి ద్వారా మాత్రమే ఈ ప్రేమ అనుభవించబడుతుంది. ఇది మన స్నేహితులకి మరియు చుట్టూ ఉన్న ప్రజల పైన చూపించే ప్రేమ. ఇది మన శత్రువులకి మరియు ప్రపంచానికి వింతగా కనబడుతుంది.

- **Iయోహాను3:16 ఆయన మన నిమిత్తము తన ప్రాణముపెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనముకూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమై యున్నాము.**

# సంక్షేపం

- ఈరోస్ అనే ప్రేమ దేవుని చట్టం ద్వారా మన జీవిత భాగస్వామికి మాత్రమే పరిమితం.
- స్టార్గ్ అనేది మన భౌతికమైన మరియు ఆత్మీయ కుటుంబాలకి మాత్రమే పరిమితం.
- ఫిలియా అనేది మన జీవిత భాగస్వామికి లేదా దగ్గర స్నేహితుడికి మాత్రమే పరిమితం.
- అయినప్పటికీ నూతన సృష్టి ద్వారా దేవుని అగాపే ప్రేమ అందరికీ మరియు మన శత్రువులకి కూడా చూపించ బడుతుంది.

## క్రియారూపకంలో ఉన్న అగాపే ప్రేమ:-

### ❖ ఒకరినొకరు ప్రేమించుకొనుడి:-

దేవుని యొక్క అసాధారణమైన దివ్య ప్రేమ, ఆత్మ ఫలముగా మనకు ఆపాదించబడినందున, నూతన సృష్టి అనుభవం ఉన్నవారు, ఒకరినొకరు ప్రేమించుకుంటారు.

- **రోమా13:8 ఒకని నొకడు ప్రేమించుట విషయములో తప్పమరేమియు ఎవనికిని అచ్చియుండవద్దు. పొరుగువానిని ప్రేమించువాడే ధర్మశాస్త్రము నెర వేర్చినవాడు.**

యేసయ్య ఇలా చెప్పారు.

- **యోహాను13:34-35 మీరు ఒకరి నొకరు ప్రేమింప వలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించి నట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగల వారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను.**

లోకంలో అందరి కన్నా యేసుక్రీస్తు శిష్యులను వ్యత్యాసపరి చేదేమిటంటే,వారు ఒకరి కొరకు ఒకరు కల్గిన ప్రేమ.

## ❖ <u>ప్రేమతో నిండిన శిష్యుడు</u>:-

యేసుక్రీస్తు యొక్క క్రయము కిందకి వచ్చిన వాడే శిష్యుడు. అతడు ఒక సామాన్యమైన క్రైస్తవుడి కంటే చాలా ఎక్కువ. అతడు విశ్వాసముతో మరియు విధేయతతో యేసు క్రీస్తు యొక్క స్వరూపాన్ని మరియు ప్రేమతత్వం కలిగిన వాడై యుంటాడు. అతడు అపోస్తులుడైన యోహానుతో పాటు ఈ మాట చెప్పగలడు.

- **Iయోహాను 4:7** ప్రియులారా, మనము ఒకనినొకడు ప్రేమింతము; ఏలయనగా ప్రేమ దేవునిమూలముగా కలుగుచున్నది; ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టినవాడై దేవుని ఎరుగును.

నూతన సృష్టి, దేవుని యొక్క దైవిక స్వభావంలో పాలిభాగస్థులైన వ్యక్తి అగాపే ప్రేమలో నడుస్తారు.

- **రోమా5:5** ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గు పరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది.

❖ **ధర్మశాస్త్రము ద్వారా ఆజ్ఞాపించబడిన ప్రేమ:-**

ఒకరినొకరు ప్రేమించుకోవాలని మోషే ధర్మశాస్త్రము ఆజ్ఞాపించింది.

- **లేవీయకాండము19:18** కీడుకు ప్రతికీడు చేయ కూడదు, నీ ప్రజలమీద కోపముంచు కొనక నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను; నేను యెహోవాను.

తిరిగి జన్మించలేని మనిషి ధర్మశాస్త్రాన్ని నేరవేర్చలేడు. అతడు తన్ను ప్రేమించుకున్నట్లుగా ఇతరులను ప్రేమించ లేడు.

యేసయ్య తన నూతన సృష్టికి ప్రేమించమని ఒక కొత్త ఆజ్ఞను యిచ్చాడు.

- **రోమా13:9** ఏలాగనగా వ్యభిచరింపవద్దు, నరహత్య చేయవద్దు, దొంగిలవద్దు, ఆశింపవద్దు, అను నవియు, మరి ఏ ఆజ్ఞయైన ఉన్న యెడల అదియు నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను వాక్యములో సంక్షేపముగా ఇమిడి యున్నవి.

## ❖ ప్రేమ ద్వారా నెరవేర్చబడిన ధర్మశాస్త్రము:-

ధర్మశాస్త్రము ప్రేమ ద్వారా నెరవేర్చబడినది.

- **రోమా13:10** ప్రేమ పొరుగువానికి కీడు చేయదు గనుక ప్రేమకలిగి యుండుట ధర్మశాస్త్రమును నెర వేర్చుటయే.

పౌలు గలతీ సంఘానికి రాస్తూ,

- **గలతీయులు5:14**ధర్మశాస్త్ర మంతయునిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది.

## ❖ మన శత్రువులను ప్రేమించడం:-

దేవుడు, తన యొక్క గొప్ప ప్రేమ స్వభావంతో మనమికను దేవునికి శత్రువులుగా ఉండగా ఆయన మనలను ప్రేమించాడు. నూతన సృష్టిగా, మనము కూడా దేవుని ప్రేమ స్వభావం కలిగియుండి, లోకంలో నశించిపోయిన వారిని ప్రేమించి వారికి దేవుని యొక్క ప్రేమ మరియు కనికరాన్ని పొంచాలి.

మనము నూతన సృష్టి కాబట్టి, పరిశుద్ధాత్మ ద్వారా దేవుని యొక్క నూతన స్వభావం. ఆయన ప్రేమలో పాలి భాగస్థులం, కాబట్టి మనము ఖచ్చితంగా మన శత్రువులను ప్రేమించాలి.

- **మత్తయి5:44** నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండు

**నట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్థన చేయుడి.**

యేసయ్య మనకు అసాధ్యమైన వాటిని మనం చేయాలని ఎప్పుడు ఆజ్ఞాపించాడు. మనము దేవుని అగాపే ప్రేమ బట్టి మన శత్రువులను ప్రేమించగలము మరియు ప్రేమించాలి.

## ❖ అగాపే ప్రేమను వ్యక్తపరచడం:-

దేవుడు తన శిష్యులకు అగాపే ప్రేమను ఏ విధంగా వ్యక్త పరచాలి అని తెలియజేశారు. (అందరికి మరియు శత్రువులకి కూడా)

- **లూకా6:27-30 వినుచున్న మీతో నేను చెప్పున దేమనగామీ శత్రు వులను ప్రేమించుడి, మిమ్మును ద్వేషించువారికి మేలు చేయుడి, మిమ్మును శపించు వారిని దీవించుడి, మిమ్మును బాధించువారికొరకు ప్రార్థనచేయుడి. నిన్ను ఒక చెంప మీద కొట్టువాని వైపునకు రెండవ చెంపకూడ త్రిప్పుము. నీ పైబట్ట ఎత్తికొని పోవువానిని, నీ అంగీని కూడ ఎత్తి కొనిపోకుండ అడ్డగింపకుము. నిన్నడుగు ప్రతి వాని కిని ఇమ్ము; నీ సొత్తు ఎత్తికొని పోవు వానియొద్ద దాని మరల అడుగవద్దు.**

- **రోమా12:20కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము; ఆలాగు చేయుటవలన అతని తల మీద నిప్పులు కుప్పగా పోయుదువు.**

❖ <u>అగాపే ప్రేమకు ఉదాహరణ</u>:-

స్టెఫెన్ తన శత్రువుల ద్వారా రాళ్ళతో కొట్టబడినప్పుడు, అసాధారణమైన అగాపే ప్రేమను క్రియల్లో చూపించారు.

- **అపోస్తులు11:7 అప్పుడు పేతురూ, నీవు లేచి చంపుకొని తినుమని యొక శబ్దము నాతో చెప్పుట వింటిని.**

- **అపోస్తులు7:59-60 ప్రభువును గూర్చి మొర పెట్టుచు యేసు ప్రభువా, నా ఆత్మను చేర్చుకొనుమని స్తెఫను పలుకుచుండగా వారుఅతనిని రాళ్లతో కొట్టిరి. అతడు మోకాళ్లూని ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్దముతో పలికెను; ఈ మాట పలికి నిద్రించెను. సౌలు అతని చావునకు సమ్మతించెను.**

మనము, ఆ దైవిక స్వభావంలో పాలిభాగస్థూలం, పరిశుద్ధాత్మ దేవుని ద్వారా ఈ అసాధారణమైన దేవుని ప్రేమను మనము ఇతరులకి మరియు మన శత్రువులకి కూడా చూపించవచ్చు.

ఏ వ్యక్తి అయితే తన సొంత భావోద్రేకాలతో జీవిస్తాడో, ఆ వ్యక్తి దేవుని ప్రేమను ఎన్నటికీ అనుభవించలేదు. ఇది దేవుని ప్రేమను గూర్చిన ప్రత్యక్షత తమలో బయలుపరచబడిన వారికి మాత్రమే అనుభవించగలరు.

## ❖ ప్రేమించాలని నిర్ణయించుకోవడం:-

మన శత్రువులను ప్రేమించడం అనేది మన వాస్తవ స్వభావానికి మరియు భావోద్రేకాలకు వ్యతిరేకం కాబట్టి దేవుని యొక్క ప్రేమ, స్వభావం గూర్చి ప్రత్యక్షత కలిగిన మనము దేవుడు ప్రేమించినట్లుగా ప్రేమించాలని నిర్ణయం తీసుకోవాలి.

- **Iపేతురు 1:22మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారై యుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటము గాను ప్రేమించుడి.**

## ❖ దేవుణ్ణి ప్రేమించేవారు:-

నూతన సృష్టి ఒక్క ప్రత్యక్షత జ్ఞానము కలిగి, వారు యేసుక్రీస్తు నందు ఉన్నారని, మరియు దైవిక స్వభావంలో పాలుపంపులు పొందారని తెలుసుకున్నవారు అందరి కన్నా ఎక్కువగా దేవుని ప్రేమిస్తారు.

దేవుని వాక్యానికి విధేయత చూపిస్తూ, ఆయన కిష్టమైన కార్యాలన్నీ చేస్తూ, దేవుని ఆరాధికులుగా ఉంటారు.

దేవుడనుగ్రహించిన ప్రతి అద్భుతమైన ఆశీర్వాదానికి నూతన సృష్టి నిరంతరము దేవుణ్ణి స్తుతిస్తూ, ఆయన ఏమై ఉన్నాడో అందుబట్టి ఆయన్ని ఆరాధిస్తూ ఉంటారు. వారి పెదవుల పైన నిరంతరము దేవుని స్తుతి ఉంటుంది.

నూతన సృష్టి దేవునితో లోతైన మరియు దగ్గర ప్రేమ సంబంధం కలిగి ఉంటుంది.

- **కీర్తనలు42:1-2 దుప్పి నీటివాగులకొరకు ఆశ పడునట్లు దేవా, నీకొరకు నా ప్రాణము ఆశపడు చున్నది. నా ప్రాణము దేవునికొరకు తృష్ణగొను చున్నది జీవము గల దేవునికొరకు తృష్ణగొను చున్నది దేవుని సన్నిధికి నేనేప్పుడు వచ్చెదను? ఆయన సన్నిధిని నేనెప్పుడు కనబడెదను?**

నూతన సృష్టి తన తోటి విశ్వాసులతో, శత్రువులతో మరియు స్వయంగా దేవునితో అగాపే ప్రేమ కలిగి నడుస్తాడు.

# దేవుని యొక్క మంచితనంలో మరియు కనికరంలో పాలిభాగస్థూలం:-

- <u>దేవుడు మంచివాడు</u>:-

దేవుడు స్వభావ రీత్యా మంచివాడు.

- **కీర్తనలు52:1 శూరుడా, చేసిన కీడునుబట్టి నీ వెందుకు అతిశయ పడుచున్నావు? దేవుని కృప నిత్యముండును.**

దేవుడు మంచితనం అనేది సంపూర్ణముగా పరిపూర్ణత కలిగినది. ఆయన మంచితనము, ఆయన కృపా కనికరము ద్వారా ఈ విశ్వానికి వ్యక్తపరచబడుతుంది.

## ❖ దేవుని కృపా మరియు కనికరం:-

మన స్థానంలో తన కుమారుడు చనిపోవడానికి అనుమతించడం ద్వారా దేవుడు పాపంలో ఉన్న మానవ జాతి పైన తన కనికరాన్ని వ్యక్తపరిచాడు. కనికరము గూర్చి ఒక నిర్వచనం ఏమిటంటే?

- ధర్మశాస్త్రాన్ని మీరిన వారిని బహు బాధకరమైన, ఘోరమైన శిక్ష నుంచి క్షమించి తప్పించడం.
- మన అవసరము పక్షాన దేవుడు మంచితనం, దేవుని కృపగా వ్యక్తపరచబడుతుంది. దేవుడు కనికర సంపన్నుడు.

➢ **ఎఫెసీయులు2:4 అయినను దేవుడు కరుణా సంపన్నుడై యుండి, మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మన యెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతోకూడ బ్రదికించెను.**

కనికరము చూపు తండ్రిగా దేవుడు పిలువబడుతున్నాడు.

➢ **IIకోరంథీయులు1:3 కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్ర హించు దేవుడు, మన ప్రభుపైన యేసుక్రీస్తుతండ్రియునైన దేవుడు స్తుతింపబడునుగాక.**

## ❖ కృప ద్వారా రక్షించబడ్డాము:-

కృప యొక్క నిర్వచనం అర్హత లేని మానవ జాతి పైన దేవుని కనికరము. ఇది దేవుని మహా గొప్ప ప్రేమను మరొక రీతిగా వ్యక్తపరచడం.

- **ఎఫెసీయులు2:5&8 కృపచేత మీరు రక్షింపబడి యున్నారు. మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే.**

❖ **<u>కృపా సింహాసనం</u>:-**

నూతన సృష్టి అయిన మనము దేవుని కృపా సింహాసనాన్ని ధైర్యముగా చేరవచ్చు.

- **హెబ్రీ4:16 గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము.**

## ఆయన క్షమాపణలో పాలిభాగస్థులం:-

❖ **<u>దేవుని క్షమాపణ</u>:-**

దేవుని యొక్క కృపా మరియు కనికరము, అత్యధికమైన రీతిలో ఆయన క్షమాపణ ద్వారా వెల్లడయ్యింది. యేసు క్రీస్తును తమ సొంత రక్షకుని కింద అంగికరించినప్పుడు, ఆయన క్షమాపణ ప్రతి పాపికి కూడా విస్తరించబడుతుంది.

- **ఎఫెసీయులు1:7 దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగామన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.**

విశ్వాసి తన పాపాలను ఒప్పుకున్నప్పుడు ఆయన క్షమాపణ లభిస్తుంది.

- **Iయోహాను1:9 మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.**

క్రొత్త నిబంధనలో క్షమాపణ అంటే,

- ఒకదాని నుంచి దూరముగా పంపివేయుట
- అప్పులు లేదా పాపాలు క్షమించి పత్రాన్ని కొట్టి వేయుట
- అతిక్రయాలను మరియు పాపాల నుండి విడుదల చేసి, షరతులు లేని దయను చూపించడం.
- దేవుడు క్షమిస్తాడు మరియు మరిచిపోతాడు!

దేవుని యొక్క క్షమాపణ యేసుక్రీస్తు యొక్క విమోచన కార్యము పై ఆధారపడియుంది. ఆయన మన పాపమునకు వెల చెల్లించడం మాత్రమే కాదు గానీ, అవి ఎన్నడూ జ్ఞాపకము చేయబడకుండా ఉండడానికి వాటిని భూమి యొక్క అగాధ స్థలములలోనికి తీసుకొనివెళ్ళేను.

- **హెబ్రీ 8:12 నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు.**

❖ **<u>మనము క్షమించాలి</u>:-**

నూతన సృష్టిగా, దైవికమైన స్వభావంలో పాలిభాగస్థులుగా, దేవుని యొక్క దయ మరియు కనికరంతో ఒకరి యెడల ఒకరు ప్రవర్తించాలి. దేవుడు క్షమించినట్లుగా మనము క్షమించాలి.

- **ఎఫెసీయులు4:32 ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.**

❖ **<u>క్షమించడం కొనసాగించు</u>:-**

ఒక వ్యక్తి మన పట్ల పాపము చేస్తున్నప్పటికీ మనము వారిని క్షమించాలి.

- **మత్తయి18:21-22 ఆ సమయమున పేతురు ఆయన యొద్దకు వచ్చి ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసిన యెడల నేనెన్ని మారులు అతని క్షమింపవలెను? ఏడు మారుల మట్టుకా? అని అడిగెను. అందుకు యేసు అతనితో ఇట్లనెనుఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని నీతో చెప్పుచున్నాను.**

నూతన సృష్టిగా మనము దేవుని యొక్క దైవిక స్వభావంలో పాలిభాగస్థులం కాబట్టి మనము క్షమించ గలము. యేసయ్య మనలను క్షమించాడు. కాబట్టి మనము కూడా ఖచ్చితంగా క్షమించాలి.

### ❖ క్షమించడానికి నిర్ణయించుకోవాలి:-

క్షమించడం అనేది ఒక నిర్ణయం. ఇది దేవుని వాక్యానికి విధేయత చూపించడం. మనకు అనిపించేంతవరకు క్షమించకుండా ఎదురు చూడకూడదు. దేవుడు మనలను క్షమించాడు. కాబట్టి మనము విధేయత చూపించి ఇతరులను క్షమించడానికి నిర్ణయము తీసుకోవాలి.

యేసయ్య తన శత్రువుల యెదుట శిలువ పైన వేలాడాడు. వారు ఆయనను బంధించి, కొట్టి, ముఖం మీద ఉమ్మి వేసి, గేలి చేసి, ముళ్ళ కిరీటం పెట్టి మరియు మేకులు కొట్టి, శిలువ వేశారు. అయినప్పటికి యేసయ్య శిలువ మీద వేలాడుతూ కూడా వారిని క్షమించారు.

- **లూకా23:34 యేసు తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లు వేసిరి.**

యేసయ్య మనకి మారురి ఆయన క్షమించారు. కాబట్టి, ఆయన మనలో ఉన్నారు. కాబట్టి మనం కూడా క్షమించగలం.

### ❖ క్షమిస్తేనే క్షమించబడతాం:-

యేసయ్య కూడా ఇదే చెప్పాడు.

- **మార్కు11:25 మీకు ఒకనిమీద విరోధ మేమైనను కలిగియున్న యెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి.**

యేసుక్రీస్తులో నూతన సృష్టి అయిన మనము, దేవుని యొక్క దైవికమైన ప్రేమ, జాలి మరియు కృపను కల్గియున్నాం. కాబట్టి, మనకు లేదా మనం ప్రేమించిన వారికి విరోధంగా పాపం చేసిన వారిని మనము క్షమించ వచ్చు. మనము క్షమించబడాలి. అంటే క్షమించాలని ఆజ్ఞాపించబడ్డాము.

## ❖ <u>ముగింపు</u>:-

నూతన సృష్టిగా మనము మన ఆత్మలో ప్రాణంలో మరియు స్వభావము కలిగియున్నాం. ఆయన దైవిక స్వభావంలో పాలిభాగస్థూలమై కుమారుని పోలికలోనికి మార్చబడ్డాం.

మన శరీరాన్ని సజీవ బలియాగంగా సమర్పించి దేవుని వాక్యాన్ని ధ్యానించుట ద్వారా, వాక్యపు ప్రత్యక్షతను బట్టి మన ప్రాణము రూపాంతరం చెందుతుంది.

మనము దేవుని యొక్క నీతి, పరిశుద్ధత, ప్రేమ మరియు మంచితనంలో పాలిభాగస్థూలం మనము ఆయన కృప మరియు కనికరంలో పాలుపంపులు పొంది, ఆయన వలె యితరులను క్షమించాలి.

నూతన సృష్టిగా మన ఆత్మలు దేవుని యొక్క దైవిక స్వభావమును మరియు మన ప్రాణ, శరీరం దేవుని యొక్క

వాక్యంలో ఉన్న శక్తి ద్వారా ఆయన దైవిక స్వభావంలో పాలి భాగస్థులమవుతాము.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు:-

1. **దేవుని యొక్క దైవిక స్వభావములో పాలుపంపులు పొందుకునే ప్రక్రియను వివరించండి?**

2. **దేవుని యొక్క దైవిక స్వభావంలో పాలిభాగస్థులు అయినప్పుడు, ఇతరుల పట్ల మీకున్న పైఖరి, సంబంధము మరియు క్రియలలో ఎలాంటి మార్పును ఆశించవచ్చు?**

3. **మనకి విరోధముగా పాపము చేసిన వారందరినీ క్షమించడం ఎందుకు అని అంత ప్రాముఖ్యమైనది?**

***

# పాఠము-10

# దేవుని వాక్యము మరియు నూతన సృష్టి

## దేవుని వాక్యము:-

---

### పరిచయము:-

నూతనసృష్టి గూర్చిన ప్రత్యక్ష్యత దేవుని వాక్యంలో ఉంది. ఆయన వాక్కు యేసుక్రీస్తును గురించి మరియు ఆయన యందు మన స్థానాన్ని తెలియజేస్తుంది. దేవునివాక్యంలో ఉన్న శక్తి ద్వారా మన మనస్సు నూతనపరచబడితే, అప్పుడు మాత్రమే మన శారీరము మరియు ప్రాణము రూపాంతరము చెందుతుంది.

దేవుని వాక్యాన్ని ధ్యానిస్తూ, ఆయన మనలను చూసినట్లుగా మనల్ని మనం చూసుకుంటుండగా రూపాంతర ప్రక్రియ జరుగు తుంది. మనము మరల మరల దేవుడి వాక్యాన్ని ప్రకటిస్తూ ఉంటే, మన తలంపులు దేవుని వంటి తలంపులుగా మారుతాయి. మన విశ్వాసం విడుదలయ్యి మనము యేసు క్రీస్తులో ఉన్న నూతన సృష్టిగా దేవుడు మనలను గురించి ఉద్దేశించినట్లుగా, చేస్తున్నట్లుగా మరియు కలిగినట్లుగా మనల్ని మనం చూస్తాము.

### ❖ యేసయ్య సజీవమైన దేవుని వాక్యం:-

యేసయ్య మరియు వాక్యము రెండూ ఒక్కటే. వాక్యాన్ని తెలుసుకున్నామంటే ఆయన్ని తెలుసుకున్నట్లే!

- **యోహాను1:1&14 ఆదియందువాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి;**

యేసయ్య దేవుని వాక్యము మరియు వాక్యము యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షత బైబిలు గ్రంథములోని ప్రతీ పుస్తకములో యేసయ్య బయలుపరచబడ్డారు. వాక్యాన్ని ధ్యానించడమంటే యేసయ్యను కలుసుకోవడము.

యేసయ్య మనకు బయలుపరచబడితే, మనము ఆయన వలె ఉంటాము!

- **Iయోహాను 3:2** ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమై నప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము.

దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా, జీవితాన్ని మార్చే, నూతన సృష్టి యొక్క ప్రత్యక్షతలను మనము పొందు కుంటాము.

## ❖ ప్రేరణ ద్వారా ఇవ్వబడినది:-

బైబిలు గ్రంథం దేవుని ద్వారా వ్రాయబడినది. వివిధ కాలాలలో వివిధమైన మనుష్యులు వ్రాసిన పుస్తకాల యొక్క సమకూర్పు

కాదు. గానీ ఇది దేవుని ద్వారా ప్రేరేపించబడినది లేదా దేవుని ఊపిరి కలిగియున్నది.

- **IIతిమోతి3:16-17 దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్య మునకు పూర్ణముగాసిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించు టకును, తప్పుదిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది.**

మూలభాషలో 'దేవుని ప్రేరణ' అనే పదమునకు 'దేవుని ఊపిరి' అని అర్థము.

దేవుడు ఆదాములోనికి తన ఊపిరిని ఊదినప్పుడు దేవుని యొక్క జీవాన్ని కలిగియున్నాడు. అదే రీతిగా దేవుడు తన ఊపిరిని ఆయన వాక్యంలోనికి ఊదారు. వాక్యము లోపము లేనిది మరియు సంపూర్ణమైనది. ఎందుకంటే అది పరిశుద్ధాత్మ దేవుని ద్వారా ప్రేరేపించబడింది.

- **IIపేతురు1:20-21 ఒకడు తన ఊహనుబట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించు కొనవలెను. ఏలయనగాప్రవచనముఎప్పుడునుమనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగ పలికిరి.**

## ❖ సజీవమైనది మరియు శక్తివంతమైనది:-

దేవుని వాక్యము దేవుని యొక్క జీవము కలిగి ఉంది. కాబట్టి అది సజీవమైనది. పరిశుద్ధాత్మ దేవుని శక్తి ద్వారా మన జీవితలను మార్చే శక్తి వాక్యమునకు ఉన్నది.

- **హెబ్రీ4:12 ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.**

❖ **దేవుని యొక్క జీవాన్ని కలిగి ఉంది:-**

దేవుని యొక్క జీవము ఎప్పైతే వాక్యములోనికి, ఊదబడినదో వ్రాయబడిన దినమందు దేవుని ప్రసన్నతతో ఇంత సజీవంగా మరియు శక్తివంతంగా నేటికి కూడా ఉంది. దేవుని వాక్యంలో ఉన్న దేవుని యొక్క ప్రాణం, దానితో సమయం గడిపిన వారిలో ప్రవహిస్తుంది.

- **సామెతలు4:20&22 నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము నావాక్యములకు నీచెవి యొగ్గుము. దొరికిన వారికి అవి జీవమును వారి సర్వశరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.**

❖ **వాక్యం ద్వారా జీవించడము:-**

నూతన సృష్టి దేవుని వాక్యం ద్వారా జీవిస్తుంది.

- **మత్తయి4:4 అందుకాయన మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాట వలనను జీవించును అని వ్రాయబడి యున్నదనెను.**

నూతన సృష్టి దేవుని వాక్యం ద్వారా జీవిస్తూ దివారాత్రులు దానితో అంటుకట్టబడియుండాలి.

- **యెహోషువ1:8** ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడినవాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు.

❖ **<u>జయించే వాక్యము</u>:-**

మనము సజీవమైన దేవుని వాక్యాన్ని చదువుతూ, ధ్యానిస్తూ, విశ్వసిస్తూ, ఒప్పుకుంటూ మరియు దాని ప్రకారం పనిచేస్తే, అది ఎఫెసీ పట్టణములో జయించినట్లుగా జయిస్తుంది. పౌలు గారు రెండు సంవత్సరాలు తురన్ను పాఠశాలలో వాక్యము అను దినము బోధించెను.

- **అపోస్తులు19:10&12** రెండేండ్లవరకు ఈలాగున జరిగెను గనుక యూదులేమి గ్రీసుదేశస్థులేమి ఆసియలో కాపుర మున్న వారందరును ప్రభువు వాక్యము వినిరి. అతని శరీరమునకు తగిలిన చేతి గుడ్డలైనను నడికట్ల యినను రోగుల యొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను, దయ్యములు కూడ వదలిపోయెను.

పౌలు ఎఫెసీ పట్టణములో దేవుని వాక్యాన్ని ప్రకటిస్తూ బోధించు చుండగా, శక్తివంతమైన కార్యాలు జరిగినాయి.

- **అపోస్తులు19:17&20** ఈ సంగతి ఎఫెసులో కాపురమున్న సమస్తమైన యూదు లకును గ్రీసు దేశస్థులకును తెలియ వచ్చినప్పుడు వారికందరికి భయము కలిగెను గనుక

**ప్రభువైన యేసు నామము ఘనపరచబడెను. ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను.**

మనము దేవుని వాక్యమందు నిలిచి, దివారాత్రులు దానిని చదివి, ధ్యానించి,విశ్వసించి, ఒప్పుకున్నప్పుడు,దేవుని వాక్యపు ప్రత్యక్షత మనలో బహుబలముగా కార్యము చేసి, ఎఫెసీ పట్టణములో మరియు చిన్న ఆసియాలో కార్యము చేసినట్లుగా మన జీవితములో మరియు పట్టణములో కార్యము చేస్తుంది.

## మన జీవితములో దేవుని వాక్యము యొక్క ప్రత్యక్షత:-

❖ **మన ఆత్మలను పోషిస్తుంది:-**

దేవుని యొక్క వాక్యము మన ఆత్మలో విశ్వాసాన్ని విడుదల చేసి, దేవుని పట్ల, మరియు ఇతరుల పట్ల ప్రేమను పెంపోందింప జేస్తుంది. దేవుని వాక్యము నూతన సృష్టి యొక్క ఆత్మను పోషిస్తుంది. శరీరానికి అవసరమైన ప్రకృతి సంబంధమైన ఆహారాన్ని తినడం కంటే ఇది చాలా ప్రాముఖ్యమైనది.

- **యోబు23:12 ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడిచి తిరుగ లేదుఆయన నోటిమాటలను నా స్వాభిప్రాయము కంటె ఎక్కువగా ఎంచితిని.**

- **యిర్మీయా15:16 నీ మాటలు నాకు దొరకగా నేను వాటిని భుజించితిని; సైన్యముల కధిపతివగు యెహోవా, దేవా, నీ పేరు నాకు పెట్టబడెను గనుక నీమాటలు నాకు సంతోషమును నా హృదయమునకు ఆనందమును కలుగ జేయుచున్నవి.**

- **మత్తయి4:4 అందుకాయన మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలనను జీవించును అని వ్రాయబడియున్నదనెను.**

❖ **<u>అంగీకారాన్ని తీసుకుని వస్తుంది</u>:-**

పౌలు తిమోతిని హెచ్చరించినట్లుగా, మనము కూడా వాక్యాన్ని చదివి తెలుసుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు.

- **IIతిమోతి2:15 దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేనిపనివాని గాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్త పడుము.**

❖ **<u>మన విశ్వాసాన్ని కడుతుంది</u>:-**

దేవుని వాక్యాన్ని మనము చదవడము ద్వారా మరియు వినడం ద్వారా విశ్వాసము కలుగుతుంది.

- **రోమా10:17 కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.**

వినుట వల్ల విశ్వాసము కలిగితే, అవిశ్వాసము దేవుని వాక్యము సత్యమని మాట్లాడుతుంది.ఒప్పుకుంటుంది మరియు ప్రకటిస్తుంది.

❖ **<u>దేవుని వాక్యాన్ని ధ్యానించడము</u>:-**

దేవుని వాక్యాన్ని ధ్యానించడముచాలా ప్రాముఖ్యము. మన వెనుకటి నేపధ్యము, బలహీనతలు, సామర్ధ్యం లేకపోవడము, పరిస్థితులు మరియు సమస్యలు అంత ప్రాముఖ్యమైనది కాదు.

మనము ఇటువంటి వ్యతిరేక ఆలోచనలు పైన మన విశ్వాసాన్ని ఉంచితే, మన మనస్సు ఎన్నటికీ నూతనపరచబడదు.

- **ఫిలిప్పీయులు4:8&9 మెట్టుకు సహోదరులారా,యే యోగ్యత యైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్య మైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యాన ముంచు కొనుడి. మరియు మీరు నావలన ఏవి నేర్చుకొని అంగీకరించి తిరో, నాయందున్నట్టుగా ఏవి వింటిరో ఏవి చూచితిరో, అట్టి వాటిని చేయుడి; అప్పుడు సమాధానకర్తయగు దేవుడు మీకు తోడైయుండును.**

మనస్సు నూతన పరచబడడము ద్వారా రూపాంతరము చెంద డానికి, దేవుని వాక్యాన్ని ధ్యనించడమే తాళపు చెవి.

- **కీర్తనలు1:1&3 దుష్టుల ఆలోచనచొప్పున నడువకపాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక; అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును అతడు చేయునదంతయు సఫలమగును.**

నూతనసృష్టి అయిన మనిషి దేవుని వాక్యాన్ని దివారాత్రులు ధ్యానించడము ద్వారా అతని జీవితంలో రూపాంతరము చోటు చేసు కుంటుంది.

ఒక వ్యక్తి దేవుని వాక్యాన్ని ధ్యానిస్తున్నప్పుడు, అతని జీవితంలో కలిగే ఫలితము మూడు మరియు నాలుగు వచనములలో చూస్తాము.

❖ **స్థిరత్వము:-**

వేరుకి నిరంతరము జీవజలాలు లభిస్తుంది.

❖ **ఫలభరితం:-**

వారు తగిన కాలమందు ఫలిస్తారు.

❖ **ఆధారపడడం:-**

అతని ఆకు వాడిపోదు.

❖ **అభివృద్ధి:-**

వారు చేయునదంతయు అభివృద్ధి చెందుతుంది.

❖ **మన మనస్సు నూతనపరచబడడానికి:-**

మనము దేవుని వాక్యాన్ని ధ్యానిస్తుండగా, మన మనస్సు నూతన పరచబడి, మనము రూపాంతరము చెందుతాము.

- **రోమా12:2 మీరు ఈలోకమర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.**

దేవుని వాక్యాన్ని చదువుట ద్వారా మనలో రూపాంతరము జరుగుతుంది. మనప్రాణము (తెలివి,భావోద్రేకం మరియు చిత్తము) రక్షించబడినప్పుడు, మన ఆత్మ రూపాంతరం చెందినట్లుగా రుపాంతరమవుతుంది.

రాజైన సొలొమోను వ్రాస్తూ,

- **సామెతలు23:7 అట్టివాడు తన ఆంతర్యములో లెక్కలు చూచుకొను వాడు తినుము త్రాగుము అని అతడు నీతో చెప్పునే గాని అది హృదయములోనుండి వచ్చుమాట కాదు.**

మనము దేవుని వాక్యాన్ని ధ్యానిస్తుండగా, ఒక రూపాంతరం జరుగుతుంది. మన పురాతన మనస్సు కలిగిన గొంగళిపురుగు, యేసుక్రీస్తు స్వరూపము కల్గిన సీతాకోకచిలుకగా రూపాంతరము చెందుతుంది.

## ధ్యానించడం అంటే?

### ❖ దృష్టి నిలపడం:-

మనం దేవుని వాక్యాన్ని ధ్యానిస్తున్నప్పుడు, మన దృష్టి అంత ఆయన పలికిన మాట మీద ఉంచుదాము. ఆ మాటలను మరలా మరలా మనము పలుకుదాము.

- **Iతిమోతి4:15 నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరించుము, వీటియందే సాధకము చేసికొనుము.**

### ❖ మానసికంగా చిత్రించడము:-

మనము దేవుని వాక్యాన్ని నిరంతరము ధ్యానిస్తుండగా, దానిని మానసికంగా చిత్రీకరిస్తాము. దేవుడు మనల్ని చూసే విధానంలో మనల్ని మనము చూసుకుంటాము.

- ❖ ఆయన ఏమి చెప్పుతున్నాడో ఆ ప్రకారమే ఉంటాము.
- ❖ ఆయన ఏమి చెప్పుతున్నాడో దానినే చేస్తాము.

❖ ఆయన మనము ఏమి చేయగలము అని చెప్తున్నాడో దానిసే కలిగియుంటాము.

అపోస్తులుడైన పౌలు తిమోతికి చెప్తూ, అతడు దేవుని వాక్యాన్ని ధ్యానిస్తుండగా అతని యొక్క అభివృద్ధి అందరికీ తేటగా కనబడుతుందని చెప్పారు.

➢ **1తిమోతి4:15 నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరించుము, వీటియందే సాధకము చేసికొనుము.**

మనము దివారాత్రము దేవుని వాక్యాన్ని ధ్యాణించాలని మరియు దాని ప్రకారము మనము చేస్తే మన మార్గములన్నీ సరళమయ్యి, విజయమొస్తుందని యెహోషువ చెప్పాడు.

➢ **యెహోషువ1:8 ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు.**

యేసయ్యకు ఉన్న రీతిగా మనము మన మనసులు చిత్రీకరిస్తే ఆయనను నూతన సృష్టి అని మనము అర్ధము చేసుకుంటాము. ఆయన ఏ రీతిగా ఉన్నాడో మనల్ని మనము ఆ రీతిగా చూసు కుంటాము. మనమాయన వలె ఉంటామని యోహాను చెప్పాడు. ఎంత అద్భుతమైన వాగ్దానం ఇది.

- **Iయోహాను3:2 అతడు రాత్రియందు ఆయనయొద్దకు వచ్చి బోధకుడా, నీవు దేవునియొద్దనుండి వచ్చిన బోధకుడవని మే మెరుగుదుము; దేవుడతనికి తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచకక్రి**

మనము వాక్యాన్ని ధ్యానించి, మన జీవితములో దేవుని వాక్యము వాస్తవమయ్యేంత వరకు, దానిని మరల మరల మాట్లాడుదాము.

## మనస్సులో మరల మరల ధ్యానించుట:-

ధ్యానించడమనే హిబ్రూ పదానికి మనస్సులో మరల మరల ధ్యానించుట అని అర్థము. మనము దేవుని వాక్యాన్ని మరల మరల ధ్యాణించిన లేదా ప్రకటించిన అది మన జీవితంలో క్రియ చేయడం ప్రారంభిస్తుంది.

- **యెషయా59:21 నేను వారితో చేయు నిబంధన యిది నీ మీదనున్న నా ఆత్మయు నేను నీ నోటనుంచిన మాటలును నీ నోటనుండియు నీ పిల్లల నోటనుండియు నీ పిల్లల పిల్లల నోటనుండియు ఈ కాలము మొదలుకొని యెల్లప్పుడును తొలగిపోవు అని యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

మన మట్టుకు మనము దేవుని వాక్యాన్ని అనుదినము ధ్యానించి లేదా ప్రకటిస్తూ అది మన మెదడులో పేరు చేయలేనంతగా జ్ఞాపక ముంటుంది.

❖ <u>ఊహించడము</u>:-

దేవుని వాక్యంలో ఉన్న నూతన సృష్టి గూర్చిన సత్యాలను మనము ధ్యానిస్తూండగా, అది దేవుని వంటి రూపము ఏర్పడేటట్లుగా మన ఊహలను (ఆలోచనలను) విడుదల చేస్తుంది. మనము దేవుని ఆలోచనలతో ఆలోచిస్తూ, ఆయన కళ్ళ ద్వారా మనల్ని మనము నూతన సృష్టిగా చూసుకుంటాము.

➢ **యెషయా55:8-9 నా తలంపులు మీ తలంపులవంటివి కావు మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు ఇదే యెహోవా వాక్కు; ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.**

❖ <u>తెలిసికొనుట</u>:-

మనము దేవుని యొక్క బుద్ధిని లేదా ప్రత్యక్షతను తెలుసుకోవడం ప్రారంభిస్తాము.

➢ **ఎఫెసీయులు1:17&18 మరియు మీ మనోనేత్రములు వెలిగింప బడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపు వల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగ పరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మన యందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్య మెట్టిదో, మీరు తెలిసికొనవలెనని,**

❖ <u>దేవుని వాక్యము</u>:-

క్రొత్తనిబంధన గ్రీకులో,దేవునివాక్యాన్ని సూచిస్తూరెండు ముఖ్యమైన పదాలు వ్రాయబడ్డాయి. మొదటిది "లోగోస్" అంటే వ్రాయబడిన "దేవుని వాక్యము", రెండవది "రేమా" అంటే "పలుకబడిన దేవుని వాక్యము".

❖ **లోగోస్:-**

మొత్తము బైబిల్ ని సూచించే పదము "లోగోస్" ఇది ప్రజలందరికీ ఇవ్వబడిన దేవుని వాక్యము (సామాన్యమైన దేవుని వాక్యము).

❖ **రేమా:-**

- నాతో దేవుడు వ్యక్తిగతంగా మాట్లాడిన దేవుని వాక్యము.
- మనము లోగోస్ ని ధ్యానిస్తుండగా, పరిశుద్ధాత్మ దేవుని సహాయముతో అసాధారణమైన ప్రత్యక్షత వ్యక్తిగతంగా వస్తుంది. అదే రేమా.

'రేమా' వచ్చినప్పుడు, అది వెలుగు వలె మనఆత్మలోనికి వెళ్ళి ఒక ఆలోచన కలుగజేస్తుంది.దేవుడుమనతోవ్యక్తిగతంగా మాట్లాడడానికి మనకి తెలుసు లోగో వాక్యము పరిశుద్ధాత్మ దేవుని ద్వారా మనకు బయలుపరచబడి, విశ్వాసాన్ని విడుదల చేసేదే "**రేమా వాక్యము**".

## దేవుని వాక్యాన్ని ప్రకటించడము ద్వారా విడుదల అయ్యే దేవుని శక్తి:-

దేవుని వాక్యము వినడం వలన విశ్వాసం కలుగుతుందని అపోస్తులుడైన పౌలు చెప్పాడు. మన మట్టుకు మనము దేవుని వాక్యాన్ని చదువుట వల్ల లేదా మంచి బోధ వల్ల దేవుని వాక్యాన్ని వింటాము.

మన జీవితములో ఒక నిర్దిష్టమైన అవసరం ఉంటే, ఆ అవసరతకు సంబంధించిన దేవుని వాక్యాన్ని మరల మరల చదవాలి. రేమా వాక్యాన్ని వినుట ద్వారా విశ్వాసము కలుగుతుంది. మనం దేవుని వాక్యాన్ని మరల మరల చెబుతూ ఉంటే ఆ వాక్యము మనమున్న పరిస్థితి కంటే వాస్తవమవుతుంది. అప్పుడు విశ్వాసమొస్తుంది.

పరిశుద్ధాత్మ ద్వారా మన ఆత్మకి లోగో వాక్యము మాట్లాడబడి మనకి వ్యక్తిగతంగా దేవుని చేత ఇవ్వబడిన రేమా వాక్యము రేమా వాక్యము అవుతుంది. ఈ ప్రత్యక్షత పొందుకోగానే మన ఆత్మలో విశ్వాసము గంతులేస్తుంది.

- **రోమా10:17** కాగా **వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.**

రేమా వాక్యంలో మన ఆలోచన వెలిగించబడినప్పుడు యేసయ్య ఎవరో అనే జ్ఞానము మనకి కలుగుతుంది. మనము నూతన సృష్టిగా రూపాంతరము చెందుతాము.

## ❖ దేవుని వాక్యాన్ని ప్రకటించుట:-

రేమా వాక్యాన్ని ప్రకటించే ప్రక్రియను ఒప్పుకోవడము (వాక్యపు ఒప్పుకోలు) అంటారు. ఒప్పుకోవడమనే పదము గ్రీకులో **(Homologeo) హోమోలోజి** యోగా తర్జుమా చేయబడినది.

**ఒప్పుకోవడం అంటే**

- అదే విషయాన్ని మాట్లాడటము
- అంగికరించడము
- సమ్మతించడము

సువార్త యొక్క రేమా ప్రత్యక్షతను మనము పొందుకోవడము ద్వారాఇవ్వన్నీ జరుగుతాయి.మనము యేసయ్య దైవ కుమారుడని ఆయన మన స్థానంలో చనిపోయాడని మరియు మరణము నుండి తిరిగి లేచాడని మనము విశ్వసించి ఒప్పుకుంటాము.

- **రోమా9:9&10 వాగ్దానరూపమైన వాక్యమిదేమీదటికి ఈ సమయమునకు వచ్చెదను; అప్పుడు శారాకు కుమారుడు కలుగును. అంతేకాదు; రిబ్కా మన తండ్రియైన ఇస్సాకు అను ఒకనివలన గర్భవతియైనప్పుడు,**

## ❖ <u>నేను విశ్వసిస్తాను, నేను మాట్లాడతాను</u>:-

మనము విశ్వసించిన క్షణమందే మనకు బయలుపరచబడిన దానిని మాట్లాడి ఒప్పుకోవాలి. అప్పుడు విశ్వాసపు ఆత్మ, నేను విశ్వసిస్తున్నాను.

- **IIకోరంథీయులు4:13 కృప యెక్కువమంది ద్వారా ప్రబలి దేవుని మహిమ నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు విస్తరింప జేయులాగున, సమస్త మైనవి మీకొరకై యున్నవి.**

## ❖ <u>ఒప్పుకోలు తప్పుగా అర్ధమవుతుంది</u>:-

అనేకమంది ఈ సత్యాన్ని తప్పుగా అర్ధము చేసుకుని, వారు ఆశించే దానిని మరల మరల ఒప్పుకుంటారు. వారి యొక్క ఆశను దేవుడు తీర్చడానికి ఆయనను బలవంతపెడుతూ దానికి సరిపడ దేవుని వాక్యాన్ని వెతికి మరలా మరలా ఒప్పుకుంటూ ఉంటారు.

మనకి న్యాయపూర్వకంగా చెందిన దానిని మనం పొందుకోవడానికి, దేవుడు మనకి వ్యక్తిగతంగా బయలుపరచిన రేమా వాక్కు బట్టి

మనకి విశ్వాసమువిడుదలై మనకు చెందిన వాటిని ధైర్యంగా ఒప్పుకొని వాటిని సంపాదించుకుంటాము. నూతన సృష్టి అయిన మనము ఈ రేమా వాక్యాన్ని ధైర్యంగా ప్రకటించాలి. దేవుడు యిచ్చిన వాటిని మనము పలికినప్పుడు శక్తివంతమైన కార్యాలు చోటు చేసుకుంటాయి.

❖ **దేవుడు మాట్లాడుట ద్వారా సృజించారు:-**

మనము దేవుని స్వరూపములో సృజించబడ్డాము. సృష్టికర్తయైన దేవుడు నోటి మాట ద్వారా సమస్తాన్ని సృజించాడు.

- **హెబ్రీ11:3 ప్రపంచములుదేవునివాక్యమువలన నిర్మాణమైన వనియు,అందునుబట్టిదృశ్యమైనదికనబడెడు పదార్థములచే నిర్మింపబడ లేదనియు విశ్వాసముచేత గ్రహించుకొను చున్నాము.**

ఆదికాండము మొదటి అధ్యాయములో **అనేకమార్లు "దేవుడు పలికెను"** అని వ్రాయబడినది. అలా పలుకబడినప్పుడల్లా దేవుని సృజనాత్మక శక్తి క్రియచేసింది.

❖ **మనము పలుకుట ద్వారా సృజిస్తాము:-**

నూతన సృష్టియైన మనము కూడా మనము పలికే మాటల ద్వారా సృజిస్తాము.

- **సామెతలు18:20 ఒకని నోటి ఫలముచేత వాని కడుపు నిండును తన పెదవుల ఆదాయముచేత వాడు తృప్తి పొందును.**

❖ <u>నాలుకకు ఉన్న శక్తి</u>:-

మన మాటలే మన మీదకి శాపాన్ని తీసుకునిరాగలవు. లేదా జీవాన్ని తీసుకురాగలదు.

- **సామెతలు18:21 జీవమరణములు నాలుక వశము దాని యందు ప్రీతిపడువారు దాని ఫలము తిందురు;**

నూతన సృష్టిగా దేవుని స్వరూపంలో చేయబడిన వారీగా మనము నోటి మాటల ద్వారా సృజించబడ్డాము. నాలుకకు ఉన్న శక్తిని బట్టి మనము జీవాన్ని లేక మరణాన్ని విడుదల చేయవచ్చు.

నూతన సృష్టిగా మన నోటిని జాగ్రత్తపరచుకొని మాట్లాడే విషయంలో బాగా జాగ్రత్తగా ఉండాలి. మనము మాట్లాడే తీరును మనము మార్చుకోవాలి. మన నోటి నుండి మరణమును గురించి లేదా దురాత్మనుగురించిన,వ్యతిరేకమాటలనుమనముమాట్లాడకూడదు.

❖ <u>వాక్యాన్ని ప్రకటించడము</u>:-

మనము దేవుని వాక్యాన్ని ధ్యానిస్తుండగా, మన ఆత్మలో విశ్వాసము గంతులేస్తుంది. మరియు దేవుడు తన వాక్కును బయలుపరుస్తాడు. అప్పుడు దేవుడు తన వాక్కు ద్వారా మాట్లాడిన దానిని మనము ధైర్యంగా ప్రకటిస్తాము.

- **Iపేతురు4:11 ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను; ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడు అను గ్రహించు సామర్థ్యమునొంది చేయ వలెను. ఇందువలనదేవుడుఅన్నిటిలోనుయేసుక్రీస్తు ద్వారా**

**మహిమపరచబడును.యుగయుగములుమహిమయు ప్రభావమును ఆయనకుండును గాక. ఆమేన్.**

❖ **పర్వతముతో మాట్లాడు:-**

దేవుని వాక్యాన్ని ప్రకటించే విశ్వాసము యొక్క ప్రాముఖ్యతను యేసుక్రీస్తు చెప్పారు.

- **మార్కు11:22&24 అందుకు యేసు వారితో ఇట్లనెనుమీరు దేవునియందు విశ్వాసముంచుడి. అందుచేత ప్రార్థన చేయు నప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొంది యున్నా మని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.**

❖ **విశ్వసిస్తే పొందుకుంటాము:-**

మన నూతన సృష్టియైన ఆత్మలో దేవుని రేమా వాక్యపు ప్రత్యక్షత పొందుకున్నప్పుడు, దేవుడు మనతో మాట్లాడినా దానిని విశ్వసిస్తే పొందుకుంటాము. మన జీవితములో ఉన్న పరిస్థితులనే పర్వతముతో మనము మాట్లాడుతాము. నూతన సృష్టియైన మనిషి తాను మాట్లాడిన దానిని ఖచ్చితంగా పొందుకుంటాడు.

❖ **నూతన సృష్టి యొక్క ప్రకటనలు:-**

నూతన సృష్టి యొక్క ప్రత్యక్షతను పొందుకున్న వారు, నూతన సృష్టియొక్క హక్కులను మరియుఅధికారములను ప్రకటించడము ప్రారంభిస్తారు.

❖ **<u>ధైర్యంగా ప్రకటిస్తారు</u>:-**

- యేసుక్రీస్తులో నేనేమైయున్నానో నాకు తెలుసు!
- నేను నూతనసృష్టిని!
- పాతవన్నీ గతించిపోయెను!
- సమస్తమును క్రొత్తవాయెను!
- యేసుక్రీస్తులో నేను దేవుని యొక్క నీతిని!
- నేను యేసుక్రీస్తులో ఉన్నాను కాబట్టి!
- నాకు ఏ శిక్షా విధిలేదు!
- నేను అబ్రహాము యొక్క వాగ్ధాన కుమారుడిని!
- అబ్రహాముకు చెందిన వాగ్ధానములన్నీ ఇప్పుడు నాకు చెందినవి. దేవుడు నాకు పిరికితనము అనే ఆత్మను ఇవ్వ లేదు. గానీ శక్తి, ప్రేమ మరియు మంచిబుద్ధిని ఇచ్చారు!
- నన్ను బలపరచు యేసుక్రీస్తులో నేను సమస్తము చేయ గలను. యేసుక్రీస్తు చేసిన కార్యాలన్నింటినీ నేను చేయ గలను!
- ప్రభువు యొక్క సంతోషము నా బలము!
- బలహీనులు బలవంతులని దేవుని వాక్యము చెప్తుంది. కాబట్టి నేను బలవంతుడిని!
- యేసయ్య నా రోగాన్ని, వ్యాధిని మరియు బాధలను నిశ్చయముగా భరించాడు. కాబట్టి నేను వాటిని ఇక మీదట భరించనవసరములేదు!
- యేసయ్య పొందిన దెబ్బల ద్వారా నేను స్వస్థపరచబడ్డాను!
- ఏ తెగులు నా దరికి చేరదు!
- నేను ఆరోగ్యములోనూ మరియు అన్ని విషయాలలో వర్ధిల్లాలని దేవుని యొక్క చిత్తమై ఉంది!

- దేవుడు తన మహిమైశ్వర్యము చొప్పున మన ప్రతీ అవసరమును తీర్చును!
- దేవుడు నాకు ధనాన్ని సంపాదించే శక్తిని యిచ్చాడు!
- నేను దేవుడికి యిచ్చాను. కాబట్టి ఆయన నా ధనాన్ని విస్తరింపజేసి పొంగిపొర్లే పారే కొలతతో నాకు మరల వెనక్కి యిస్తారు!
- నేను వింటాను కాబట్టి ఖచ్చితంగా పంటను కోస్తాను!
- నేను లోనికి వచ్చినప్పుడు దీవించబడుదును!
- బయటికి వెళ్లినప్పుడు దీవించబడుదును!
- నా చేతి పని సమస్తము దేవుని చేత దీవించబడుతుంది!
- నేను ఓడిపోను!
- యేసుక్రీస్తు నందు నేను నూతన సృష్టిని!

## ❖ సారాంశము:-

మనం దేవుని వాక్యాన్ని చదువుట ద్వారా, వినుట ద్వారా మరియు ధ్యానించుటద్వారా,విశ్వాసముమనహృదయంలో పెంపొందుతుంది. నూతనసృష్టిగా, మనము దేవుని వాక్యములో ఉన్న దేవుని సృజనాత్మక శక్తిని విడుదల చేయడము ప్రారంభిస్తాము. మనము మాట్లాడుతుండగా దేవుని వాక్యాన్ని విడుదల చేస్తాము.

దేవుని వాక్యము సజీవమైనది మరియు శక్తివంతమైనది, అందులో దేవుని జీవము ఉంది. నూతన సృష్టి యొక్క ప్రత్యక్షతను మనం ప్రకటించినప్పుడు మనము దేవుని యొక్క దైవిక స్వభావములో పాలి భాగస్థూలమవుదాము.

- ❖ మనము దేవుని వాక్యపు ప్రత్యక్షతను ప్రకటిస్తూ, ఉండగా మన మట్టుకు మనము నూతన సృష్టిగా చూసుకుంటాము.
- ❖ దేవుడు చెప్పినట్లుగా ఉండడము.
- ❖ దేవుడు చేయగలము అని చెప్పినదంతా చేయడం. మనము కలిగియుండవచ్చు అని దేవుడు చెప్పిందల్లా కలిగి యుండటం.
- ❖ నూతనసృష్టి యొక్క ప్రత్యక్షత మన జీవితంలో వాస్తవ మవుతుంది.

## మీ పునఃరాలోచనాకై కొన్ని ప్రశ్నలు:

1. మనము దేవుని వాక్యాన్ని ఎలా ధ్యానించాలి?

2. లోగో వాక్కుకి మరియు రేమా వాక్కుకి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేయండి?

3. దేవుడు వాక్యాన్ని నోటితో ఒప్పుకుని విశ్వసించి ప్రకటించడము అనేది ఎందుకని ప్రాముఖ్యమైనది?

***